ఆంధ్రసచిత్రవారపత్రిక




అతి గాఢంగా పనిచేసే అమృతాంజన్
డెర్మల్ ఆయింట్‌మెంట్ తామర, గజ్జి, దురదలు,
దద్దురులు ఇంకా ఇతర సాధారణ చర్మరోగాలను
అమోఘంగా నివారిస్తుంది
ఈ రోజే ఒకటి కొనండి!
Amrutanjan Ltd's
dermal Ointment
for
RINGWORM · ECZEMA ETC
అమృతాంజన్
డెర్మల్ ఆయింట్‌మెంట్
అమృతాంజన్ లిమిటెడ్
14/15 ఒజ్ చర్చ్ రోడ్డు
మద్రాసు 600 004
మీ చర్మాన్ని
రక్షించుకోండి


వెదజల్లబడుతోన్న మాధుర్యం
65 సంవత్సరాలకు పైగా ఆనందం
Parry's
మీ కోసమే ప్రత్యేకమయిన
రకాలలో ఎక్లెయర్‌లు:
కోకోనట్, ఫిగ్,
చాక్‌లెట్.
Parry's
మిఠాయిలు మరియు టాఫీలు
ప్యారీస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్

PRS/2767/TEL

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938–1972]

శుక్రవారం : 30–9–'77
పింగళనామ సం॥ భాద్రపద బ॥ తదియ
సంపుటము 71 సంచిక 2

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

★

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాలచందా రు 20–80
విడిప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520 003

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ
''చాణక్య చంద్రగుప్త''లో
అక్కినేని నాగేశ్వరరావు

లోకం పోకడ



ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

పి. ఆర్ ఆర్ — శ్రీనగర్

మానవుడు నిమిత్త మాత్రుడని అందరికి తెలిసిన విషయమే. అయినా తనది అంటూ లక్షలకు లక్షలు ఎందుకు ప్రోగుచేసుకుంటాడు

అదే చిత్రం రావుగారూ ! క్షణ భంగురం అయిన శరీరంకోసం తాపత్రయ పడ్డట్టే కన్ను మూసిన మరుక్షణం ఏమీ కాని తన సంతతి కోసం, మనవలు మునిమనుమలు సుఖపడ్డం కోసం తాపత్రయపడి పోతాడు. చావడానికి సిద్ధంగా వున్న వాడు మామిడిచెట్టు ఎందుకు నాటుతాడు ? ఆపళ్లు తను తినగలడని కాదే ! ! అలా అని ఎవరూ నాటకుండా వుంటే ?!

యు. వి — ఆదోని

నవలలు కథలు ఎక్కువగా ఆడవాళ్లే రాస్తుంటారు దీనికి కారణం ఏమిటి ?

గ్యాసూ, కుక్కర్లూ, వచ్చాక, వంటపని త్వరగా తెమిలిపోవడం, కుటుంబ నియంత్రణ వచ్చాక, భారం తగ్గడం, ఆడవాళ్ళు రచన వ్యాసంగం ఎక్కువగా చేపట్టడానికి కారణం అని మగవాళ్ళు చాలా మంది భావిస్తున్నారు.!

ఆర్. ఎస్. సి. — కోస్గి

ఒక వ్యక్తి మనస్తత్వం, ఒకనవిత ఊహాగానం ఒక విధవ హృదయ దవుర్బల్యం ఈ మూడింటికి గల సంబంధం

తెలుగు సినిమా ఇతివృత్తం ! ఊహాగానం రొమాన్సుగా, మనస్తత్వం హీరోయిజంగా దవుర్బల్యం మానసికారాటంగా కథ రుబ్బి కాస్త కామెడి కాస్త ట్రాజెడీ, యిష్టమైతే కాస్త పెర్వర్షన్ ఘాటుగా పోపువేసి న్యూవేవ్‌గా చెలామణి చేయడానికి వీలుగా చక్కని ఆధునిక పాత్రల్లో (పోస్టర్లన్నమాట !) సద్ది వడ్డించడమే కద యిప్పుడు జరుగుతున్న సంబంధ కథ ! ప్రపంచంలో అన్ని సమస్యల కంటే వేధవముండల సెక్సు కన్నె పిల్లల కన్నెరికం, వెగవాడి గోడమీది పిల్లివాటం తప్పించి కథలు లేవు కనుక మీరు సూచించి నది చాలా వైవిధ్య మున్న సమస్య అంటాను.

కె. సిహెచ్ — కొత్తపల్లి

చదువు డబ్బు వున్న ఆడదానికి గర్వంతో పాటు మగవాళ్లను హీనంగా చూసే బుద్ధి ఎందుకుంటుంది.

ఈరెండూ వున్న మగవాళ్లు స్త్రీలని హీనంగా చూసిన సందర్భాలలో మీరీ ప్రశ్న వేసేవారా ? చదువుకి డబ్బుకి గర్వానికి, మగ వారిని చిన్నచూపు చూడడానికి సంబంధం చాలా తక్కువ. చదువు సంస్కారం వున్న ఆడదాని వెనక లోకువగా, హేళనగా మాట్లాడే మగవాళ్లని చిన్నచూపు చూస్తే వచ్చిన చిక్కేమిటి ? అంతమాత్రంచేత ఆ ఆడదాని దృష్టిలో పురుషులంతా హీనం అని ఎలా అంటారు ?!

జి. యు. ఎస్. ఆర్ — బరంపురం

నవ్వు నాలుగు విధాల చేటన్నారు ఒక యువతి నన్ను ఎక్కడ చూసిన నవ్వడం మొదలు పెడుతుంది. దీని భావ మేమిటి ?

ఒకటి ఆపిల్ల వెకిలిదేనా అయివుండాలి., రెండు తలకి దట్టంగా నూనె ముఖానికి దట్టంగా పట్టించిన పౌడరు మీ అవతారం చూసేనా అయివుండాలి ! ఏమిటో యీ మధ్య ఆంధ్రలో అబ్బాయిలు ఎక్కువ నవుడర రాస్తున్నారు ! చాలా మంది ఒకటే అరా గోళకి రంగు వేసుకున్నే వాళ్ళు కూడా కన్పిస్తున్నారు !

యు. సిహెచ్ — చిత్రకొండ (ఒరిస్సా)

ఉద్యోగం పురుషుల లక్షణం అనన్నారు. మరి స్త్రీల క్షణం అంట్లుతోమడమేనా ?

ఏం అంట్లు తోమడం అమెరికాలో ఉద్యోగంగా వెలిగిస్తున్న మగవాళ్లంతా ఏమిటో ? ఆత్మగౌరవాన్ని కించపరచని ఏ పనైనా అది పాకీ పని కానివ్వండి ప్రధాన మంత్రి పని కానివ్వండి గౌరవనీయమే. ఈ మాత్రం తెలియని మీరు ఉద్యోగం పురుషుల లక్షణం అంటూ చిలుక పలుకులు పల్కడం చిత్రంగా వుంది చిత్రకొండ క్రిష్టిగారూ ! !

సీరియల్

శాంతి తీరం



చక్రాలం. విజయలక్ష్మి

(గత సంచిక తరువాయి)

ఇప్పుడు మాధవి ప్రతి సాయంకాలమూ వసంత దగ్గరి కొస్తోంది. కడుపు గట్టిగా పట్టుకొంటోందని వసంత కంప్లైంట్ చేయగా ప్రతిరోజూ కాస్త దూరం నడచి రమ్మని శ్రీనాథ్ సలహా యిచ్చాడు. అతనికి తీరిక వుండకపోవడం నించి స్నేహితురాళ్లిద్దరూ కలిసి ఒక ఫర్లాంగు దూరం నడుస్తూ అలా అలా వెళ్లివస్తారు, మాట్లాడుకుంటూ.

మాటల మధ్యలో వసంత చెప్పింది. కుమార్ తల్లిదండ్రులకు ఒక్కడే కొడుకు. వ్యవసాయం, మామిడితోట, వున్నవూళ్లోనే రైస్‌మిల్, ఇవి చూసుకుంటాడు. వుద్యోగావసరంగానీ, చేయాలనే వుద్దేశంగానీలేవు. రచయిత కాబట్టి సహజంగా మంచి భావాలూ, ఆదర్శాలూ వున్నాయి. ప్రతి విషయాన్నీ, వస్తువునూ రచయితలాగే ఆ దృష్టి కోణంలోంచే చూస్తాడు. ప్రస్తుతం వైద్యమూ, వైద్యులూ ఎక్కువ ప్రాతినిధ్యం వహించే నవల వ్రాస్తూ దానికి కావలసిన వివరాలు తెలుసుకునేందుకూ; ప్రాక్టికల్‌గా కూడా ఒక డాక్టరు వెంట వుండి, చూసి అర్థం చేసుకునేందుకూ ఇక్కడికి వచ్చాడు. ఈవూరి పరిసరాలూ, ప్రశాంతతా కూడా కుమార్‌కు ఎంతో ఇష్టమట. మరో తమాషా అయిన విషయం చెప్పి మాధవిని నవ్వించింది వసంత.

కుమార్‌కి త్వరగా పెళ్లిచేసి కోడల్ని తెచ్చుకోవాలనే తల్లిదండ్రుల కోరిక తీరదు మేలేదు. ఎందుకంటే అతనికి పెళ్లంటే బోల్డు భయం. అతను రచయిత అయితే కావచ్చు అతని వూహలో భార్య స్థానంలో నో అందాల సుందరి వూపిరిపోసుకునివుంటే పోసుకుని వుండవచ్చు. అంత మాత్రాన అలాంటి అమ్మాయే కావాలికాబట్టీ, ఎటూ అలాంటి అమ్మాయి దొరకదుకాబట్టీ పెళ్లే చేసుకోనంటాడా మొండి అబ్బాయి?! అలాంటప్పుడు అంత దొరకని సుందరినే ఎందుకు మలచుకోవాలి మనసులో? ఈ విషయం తల్లిదండ్రులకు బాధగానేవున్నా ఇతరులకు అతని వూహాసుందరీ, కేవలం వూహా సుందరిని పొందలేనందువు పెళ్లంటేనే భయమూ — బోల్డు నవ్వు పుట్టిస్తాయి.

''ఔను వసూ. రచయితల వూహలే వేరు. అందరిలా అన్నీ సరిపెట్టుకోలేరు. ముఖ్యంగా జీవిత భాగస్వామి విషయంలో. వాళ్ల కలలు, వూహలు ఎంతో మధురంగా వుంటాయి. మామూలు మనుషులకు వాళ్ల వేదన అర్థంకాదు. వాళ్లంటే ప్రజలకు ఎడ్మిరేషన్ వుంటుందిగానీ ఒక్కోసారి వాళ్లూ సానుభూతి చూపవలసిన పరిస్థితిలో ఇరుక్కుంటారు. అదే పిటీ! మీ కుమార్ బాధ నాకర్థమైంది. అతని కలంలోంచి ఎంతో అందమైన, వ్యక్తిత్వంగల సద్గుణవతి వూపిరి పోసుకుని అతణ్ణే ఆశ్చర్యపరచేంతటి వున్నంతగా అతని మనోనేత్రం ముందు నిలిచి వుంటుంది. తన భార్యగా వచ్చే యువతిలో అందులో ఏ మాత్రం కొరవడినా అతను తట్టుకోలేడు. అసంతృప్తితో కృంగిపోతాడు.''

ఆశ్చర్యంగా అంది వసంత ''ఎంత కరెక్ట్‌గా, విన్నట్టుగా చెప్పావు! సరిగ్గా కుమార్ ఇల్లాగే అంటాడు! అని, తన నర్థం చేసుకొమ్మంటాడు. మనమైతే సగానికి సగమైనా అర్థం చేసుకుంటామేమో. మరి తల్లిదండ్రులు? వాళ్ళూ అర్థం చేసుకోకపోయినా అతనేమీ భయపడడనుకో. అయినా 'అయ్యో నా గురించి బాధ పడుతున్నారే' అంటూ దిగులుపడిపోతాడు. అయినా నాకు తెలీకడుగుతానూ, ఈ ప్రపంచంలో ఒక వస్తువుగానీ, మనిషిగానీ లేదని నిర్ధారణగా తెలిశాకకూడా దానికై అర్రులు చాచటం ఎంత వరకు తెలివైన పనంటావ్?''

''లేదని తెలిసినా దానిమీద గల ప్రలోభం మనల్నిలా వెర్రి వాళ్ళను చేస్తుంది. కుమార్‌కు... అతని వూహా సుందరిపై అతనికి ఎంతో మక్కువ వుండి వుండాలి. పాపం అలాంటి యువతి దొరికితే బావుణ్ను'' సానుభూతిగా అంది మాధవి.

ఆమె కళ్లముందుకు తెల్లగా, పొడుగ్గా, అందమైన బెంగాలీ యువకుడిలా వున్న కుమార్ వచ్చాడు. వసంత చెబుతోంటే నవ్విందిగానీ అతను వూహలో హో సుందరిని మలచుకోవడం, ఆమె దొరకదని తెలిసికూడా ఆమెకోసం గమ్యంలేని పథికుడిలా నిరీక్షించడం, ఇతరులను ఇష్టపడకపోవడం ఎంతో నచ్చింది.

మాధవి మాటలకు వసంత కనుబొమ్మలు చిట్లించి నవ్వుతూ ''ఏమిటో అంతా గందరగోళం'' అంది.

12

ఒకరోజు సాయంకాలం మాధవి, శ్రీనాథ్

జరిగినకథ 6: గమ్యం తెలియకుండా ప్రయాణిస్తూ రైల్లో తారసిల్లిన మాధవిని తనతోపాటు తీసుకొస్తాడు శ్రీనాథ్. మాధవి, శ్రీనాథ్ భార్య వసంత స్నేహితులు. పెళ్ళి కాకుండానే గర్భవతయిన మాధవి వసంత ఇంట్లోనే వుండిపోతుంది. బిడ్డనుకన్న మాధవి కాలక్షేపంకోసం అంటూ పట్టుపట్టి వుద్యోగంలో చేరుతుంది. వేరే ఇల్లు తీసుకుని వెళ్లిపోతుంది మాధవి. వసంత పట్టుదలమీద తన జీవితంలో చీకటిని వదలిపోయిన సంఘటనలను గురించి చెప్పటం ప్రారంభిస్తుంది మాధవి. బి. యి. చదువుతున్న నరేంద్రతో పరిచయమౌతుంది మాధవికి. నరేంద్రకు ప్రేమభిక్ష పెడుతుంది మాధవి. మాధవి నరేంద్రలు రిజిష్టర్ మ్యారేజ్ చేసుకుంటారు. స్నేహితుడి పెళ్లికంటూవెళ్లిన నరేంద్ర జీప్ ప్రమాదంలో మరణిస్తాడు. శ్రీనాథ్ మేనత్తకొడుకు కుమార్ వస్తాడు.

ఇంటికి వచ్చి వసంత, శ్రీనాథ్ లేకపోవడంతో తిరిగి పోబోతోంది. వాళ్ళ బాబును కూడా తీసుకువెళ్లినట్లున్నారు. ఇప్పుడు మాధవి దాదాపు ప్రతి సాయంత్రం వస్తుంది. అందువల్ల లక్ష్మి బాబును మాధవి ఇంటికి తీసికెళ్లదు. మాధవే చీకటి పడ్డాక ఇంటికి వెళ్తూ తీసికెళ్తుంది. వసంత ఇక్కడే పడుకొమ్మని బలవంతం చేస్తుందిగానీ మాధవి వుండకుండా వెళ్లిపోతుంది.

'ఎప్పుడు వస్తారో ఏమిటో'అనుకుంటూ వెళ్తున్న మాధవికి 'వెళ్లిపోతున్నారేం ?'' అని వినిపించి అటుకేసి చూసింది.

మొక్కల మధ్య కుర్చీలో కూర్చున్న కుమార్ కనిపించాడు. అతడేదో రాసుకుంటూన్నట్లుగా ఎడమచేతిలో నోట్‌బుక్, కుడిచేతిలో క్యాప్ తెరచి పట్టుకున్న పెన్ చెబుతున్నాయి.

''వసూ వాళ్ళు లేరు'' అంది మెల్లగా. అందరూ కూర్చుని మాట్లాడుకునేటప్పుడు ఇద్దరికీ ఒకటి రెండు మాటలు కలిసినా పెద్దగా చనువేర్పడ లేదు.

''మీ కోసం చూసి, ఎంతకూ రాకపోతే ఇప్పుడే వెళ్ళారు'' అన్నాడు.

''ఔను. ఈరోజు స్కూల్లోనే కాస్త ఆలశ్యమైంది'' అంటూ ఒకడుగు వేసింది.

''వెళ్తున్నారేం ? రండి'' అన్నాడు పెన్ను మూత పెడ్తూ.

బాగుండదని వెళ్లి మరో కుర్చీలో కూర్చుంది.

''టీ తెప్పించమంటారా ?'' అడిగాడు కుమార్

మాధవికి నవ్వు వచ్చింది. తను వచ్చి దాదాపు రెండేళ్ళవుతోంది. అతను మొన్న వచ్చాడు ఈ ఇంట్లో అతనికంటే తనకే ఎక్కువ చనువు, చొరవ వున్నాయి. అయినా అతనే తనకు మర్యాద చేస్తున్నాడు. నిజమే. అతడు బంధువు; తను ఎంతయినా స్నేహితురాలు. అతనికున్న స్వాతంత్ర్యం, హక్కు తనకెలా వుంటాయి ? అయితే ఆ విషయం వసంత ఒప్పుకోదు ఒక మనిషి దగ్గర స్నేహితుడికి లేక స్నేహితురాలికి వున్న చనువుగానీ, చొరవగానీ, ఆత్మీయతగానీ మరేమీగానీ మరొకరెవరికీ వుండవు అంటుంది చివరకు, భార్యా భర్తలుగానీ, తల్లీ బిడ్డలుగానీ పరస్పరం స్వార్థభావం లేకుండా ప్రేమించుకోవటంగానీ, సహాయం చేయటంగానీ చేయలేరు. స్నేహితుల మధ్య అలాంటిదేదీ వుండదు. వాళ్లకుండే స్వార్థమల్లా స్నేహ మాధుర్యాన్ని జుర్రుకోవాలని మాత్రమే అని వాదిస్తుంది.

స్నేహం అతి విలువైందీ, అభిలషణీయమైందీ అయితే కావచ్చుగానీ భార్యాభర్తల అనుబంధాన్నీ, తల్లీబిడ్డల సంబంధాన్నీ కూడా అధిగమించిందంటే తనకు అంతగా మనస్కరించదు. దేని ఆధిక్యత దానిదే. చంద్రుడు ఎక్కువా ? వెన్నెల ఎక్కువా ? అంటే ఏం చెబుతాం ?

''రామన్నా, లక్ష్మిని టీ తెమ్మని చెప్పు'' అంటూ కుమార్ కేకవేస్తుంటే వులికి పడింది మాధవి.

''ప్లీజ్, ఒద్దండీ''అంది మోమాటంగా.

''టీకి మోమాట మేమిటండీ ? అదీ గాక వసంత వచ్చిందంటే మీకు టీ కూడా ఇవ్వనందుకు నన్ను చీవాట్లే వేస్తుందో... పద పదమంటూ వూరికే సాగనంపుతుందో'' బెదురు నటిస్తూ అన్నాడు కుమార్.

నవ్వకుండా వుండలేక పోయింది మాధవి.

''మా వసుకు అంత కాఠిన్యం లేదు లెండి'' అంది.

''అఫ్‌కోర్స్. కానీ మీ విషయంలో ఆ గ్యారంటీ లేదు'' భయం నటిస్తూ అన్నాడు కుమార్.

మాధవి మనసు పరవశించి పోయింది. ఔను. వసంతకు తన ఎడల ఎంతటి ప్రేమవుందో తనకు తెలుసు. ఒకర్ని మనం ప్రేమించటంకంటే ఒకరు మనను ప్రేమించటం, ఆ ప్రేమ ఇతరులకు అసూయ కలిగించటం ఎంత ఆనందంగా వుంటుంది !

లక్ష్మి టీ తెచ్చింది రెండు కప్పుల్లో. టీ ముగించాక లేవబోయింది మాధవి ''మీరేదో రాసుకుంటున్నారూ'' అంటూ.

''ఫరవాలేదు. మీ ఉనికి నా వ్రాతకు అంతరాయం ఎంత మాత్రం కాదు'' అన్నాడు కంగారుగా.

''బాగుంది. ఓవైపు కలమూ, కాగితమూ పక్కనుంచారూ, మరోవైపు అం'



రాయం కాదంటున్నారూ'' ఏ వి చిత్రంగా వుందనుకుంటూ అడిగింది.

"చెప్పమంటారా ?''

తల వూపింది మాధవి.

"కొంత రాయాలంటే ఎంతో తెలుసుకోవాలి. తెలుసుకోవటమన్న దాని అర్థం కేవలం చదవటం మాత్రమే కాదు.''

"ఓర్పే కూర్చోవటం కూడానా?'' ఆ వుత్సాహంలో చిలిపిగా అడిగింది మాధవి.

"ఔను... అందాలను చూస్తూ''

మాధవి కనుబొమలు ముడిపడ్డాయి

"చూశారా, ఈ తోటలో ఎన్నిఅందాలు! అందమైన పూలు, పచ్చని ఆకులు, లేత చిగుళ్లు. విడీవిడని మొగ్గలు, సువాసనలు, సీతాకోక చిలుకలు...''

లేటగ్గా వూపిరి తీసుకున్న మాధవి "ఎండుటాకులు. గొంగళి పురుగులు, ముళ్లుల పళ్ళు'' అంటూ పూర్తిచేసింది, నవ్వు దాచుకుంటూ

కుమార్ వు డు క్కో లే దు. చిన్నగా నవ్వుతూ "ఇంకా పూర్తి కాలేదు. మీరేమి అనుకోనంటే ఒక్కటి చెప్పి పూర్తి చేస్తాను'' అన్నాడు.

ఇందాకటి చిలిపితనంలోంచి ఇంకా తేరుకోని మాధవి 'విత్ ప్లెజర్' అన్నట్టుగా తల వూపింది.

కుమార్ ఏ అందాన్ని చెప్పి పూర్తిచేసే వాడోగానీ సరిగ్గా అదే క్షణంలో గేట్ తీసుకుని వసంత, శ్రీనాథ్ వచ్చారు. మాధవి తలతిప్పి చూసింది శ్రీనాథ్ చేతుల్లోని బాబు "హలో'' అన్నట్లుగా బుల్లి చేయి వూపాడు.

13

శ్రీనాథ్ నర్సింగ్‌హోం ఎంత త్వరగా నిర్మించాలని అనుకుంటున్నాడో అది అంత వెనక్కే వెళ్తోంది. వసంత నెల తప్పిందని తెలిశాక తన నర్సింగ్‌హోంలోనే తన భార్య పురుడు పోసుకోవాలనే కోర్కె బలంగా కలిగింది శ్రీనాథ్‌కు. అయితే ఇంకా అతనికి నర్సింగ్‌హోం నిర్మించేందుకు ప్రభుత్వం నుండి అనుమతి రాలేదు. దానికోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నాడు. మంచి ఇంజనీర్లతో ప్లాన్ చేయించి, ప్లాను దగ్గరుంచేదాన్ని అన్ని విధాలా అనుకూలమైన నర్సింగ్‌హోంగా నిర్మింప జెయాలని అతని ఆకాంక్ష. ఆపరేషన్ థియేటర్‌కూడా

శాంతి తీరం

పెట్టించి, మరో ఇద్దరు జూనియర్ డాక్టర్లను అసిస్టెంట్స్‌గా పెట్టుకోవాలని కూడా అనుకుంటున్నాడు.

ఈమధ్యనే ఒక మిత్రుడు ఉత్తరం వ్రాస్తూ కర్నూల్లో ఒక అనుభవజ్ఞురాలైన, రిటైర్డ్ నర్స్ వున్నదనీ, చాలా సహనం గలదని వ్రాసి, ఆమె ఎడ్రస్‌కూడా ఇచ్చాడు. ఆఫీసుపనిమీద ఆ వైపుగా వెళ్ళినపుడు అలంపూర్ పేనీషాలు తెచ్చాడు శ్రీనాథ్.

మేడ బాల్కనీలో కూర్చొని మాధవి పేనీషా ముక్కలు కోస్తోంది. వసంత చాలా నిదానంగా, మాధవి తీసుకొమ్మని బలవంతం చేసినపుడు మాత్రం తీసుకుని తింటోంది. ఎప్పుడో మాధవి చెప్పినపుడు వులికిపడి తీసుకు తింటోందిగానీ, వసంత ఆలోచనల్లో మునిగి తేలుతోంది.

ఒకనాడు మాధవి ఇదే స్థితిలో, ఇక్కడే వుంది. కానీ మాధవికి తానిలా చేయగలిగిందా ? ఆ పరిస్థితీ, ఆ వాతావరణమే వేరు గర్భిణీస్త్రీలకు ఏమేంకావాలో, ఏమేం ఇష్టపడ్తారో, ఏమేం చేయాలో తనకు తెలుసు. కానీ తానెన్నడూ మాధవి నలా ట్రీట్ చేయలేదు. ఒక సామాన్య అనారోగ్యవంతురాలిలా ఆరోగ్య సూత్రాలు పాటించేలా చేసిందేగానీ ఆప్యాయంగా ఒక పండు కోసిపెట్టిగానీ, ఒక పరిహాసమాడిగానీ ఎరుగదు. 'నీవు గర్భవతివి' అని గుర్తు చేసేందుకు తను భయపడేది. ఆ భావననుంచి వీలైనంతవరకూ దూరం చేసేందుకే ప్రయత్నించేది. మాధవి నిజంగా ఎంత అభాగ్యజీవి! ఏ ముచ్చటకూ నోచుకోక మోడులా మిగిలిపోయింది. సరదా సంతోషాలు లేని నిర్లిప్తతతో మునిగిపోయింది.

ఎంత నిర్వికారంగా, తనపైన ఎంత ప్రేమగా పండుకోసి పెడ్తోంది! ఆమెకు ఒకనాటి తన దుస్థితి గుర్తు రావటం లేదా ?

"వసూ, ఏమిటా పరధ్యానం? తొక్కలు కూడా తినేస్తున్నావ్!'' నవ్వుతూ అంది మాధవి.

ఈ లోకంలోకి వచ్చి చూసుకుంది వసంత. నిజమే! సిగ్గుపడి నవ్వింది వసంత.

సెక్సు రుసుము ?!

దక్షిణ ఆఫ్రికాలోని జోహాన్స్‌బర్గ్‌లో ఏభై ఒక్క సంవత్సరాల శ్రీ విలియం విండ్ హోప్ క్విన్ తనభార్య మేరీన్ తననుండి సెక్సు రుసుం వసూలు చేయడం — దుర్బుద్ధితో తనను వదిలివేయడం క్రిందకే వస్తుందని, విడాకుల అర్జీ కోర్టులో దాఖలు చేసుకున్నాడు. తన పొందు అనుభవించిన భర్తనుండి భార్య రుసుం వసూలు చేస్తున్న కారణాన భర్త ఆమెకు విడాకులిచ్చేందుకు వీల్లేదని, ఐతే ఆమె బజారుధరల మించి యీ సెక్సు రుసుం మరీ ఎక్కువ వసూలు చేయరాదని న్యాయమూర్తి సి. మోర్లో సూచించాడు శ్రీమతి మేరీన్ ఒక వార్తాపత్రికకు యిచ్చిన యింటర్వ్యూలో తాను వసూలుచేసె రుసుం గృహకృత్యాల నిర్వహణకోసమె నని చెప్పింది

"వసూ, ఈ పండు పూర్తిగా తినాల. ఈ పండులాంటి తియ్యటి, అందమైన బాబు పుడ్తాడు'' వాత్సల్యపూరితంగా అంది మాధవి

ఇలాంటి సందర్భం కోసం, ఇలాంటి వాత్సల్యంకోసం స్త్రీ ఎన్ని నోములు నోచుకుంటుందో! ఎంత అదృష్టం చేసుకుని వుంటుందో! కాని మాధవి. ఈ సందర్భం వచ్చినా వాత్సల్యమెరుగని ఖర్మజీవి

"స్నేహితురాళ్లిద్దరూ ఏం చెప్పుకుంటున్నారు?'' అంటూ వచ్చారు శ్రీనాథ్, కుమార్‌లు

"టెంకలు మిగిలాయి'' అంది వసంత ఉత్సాహం తెచ్చుకుంటూ.

"టెంకల్లో మొక్క వుంటుంది ఈ టెంకల్ని తినే ఆడవాళ్ళు పిల్లల్ని కనడం నేర్చుకున్నారు. అదే అలవాటున ..'' పూర్తి చేయలేదు శ్రీనాథ్.

"చూడవేమన్నయ్యా ఆయన అంతలేసి మాటలంటూ వుంటే'' అన్నగారికి ఫిర్యాదీచేసి వురిగొల్పాలని చూసింది వసంత.

తల గోక్కుంటూ నసిగాడు కుమార్ "ఇందులో భార్యాభర్తల సమస్య లేదు ఇది ఆడవాళ్ళు, మగవాళ్ళ సమస్యండా ?''

(36 వ పేజీ చూడండి)

తాజా 'కాలమ్'

ఇంగ్లీష్ మీద నెహ్రూగారు బ్రిటిష్‌వాళ్లతో ఒప్పందం చేసుకున్నాడా!

ప్రతిపక్షంలో వున్నప్పుడు—పార్లమెంటులో కూర్చున్నప్పుడు — ఆవేశాగ్రహాలతో ఏది పడితే అది — ఎంత పడితే అంత మాట అనడం అలవాటైపోయిన రాయ్ బరేలీ విజేత రాజ్‌నారాయణ్ గారు ఆరోగ్యమంత్రి అయిన తరువాత కూడా యింకా అవసరమైన సంయమనం అలవాటు చేసుకోలేదనడానికి సెప్టెంబర్ మొదటి వారంలో లండన్ పర్యటనలో ఆయన 'భాష' మీద అక్కడి భారత హైకమిషనర్ మీదా తెచ్చిన 'తగాదా'లే నిదర్శనం ...

భారత దేశంలో 'యింగ్లీషు భాషా సామ్రాజ్యవాదం' యింకా కొనసాగుతున్నది. అది 'రాణి'గా పెత్తనం చెలాయిస్తూంది—తతిమ్మా భాషలన్నీ 'దాసీ'లుగా దానికి వూడిగం చేస్తున్నవి! అని ఆరోపిస్తూ ఆయన గంభీరంగా — సభలోవున్న కొందరి వేళాకోళాన్నిపట్టించుకోకుండాఉద్ఘాటించారు

ఆయన మనసులో మాటగా అది బాగానే వుంది — కాని ఆరోగ్య మంత్రి అయివుండి కూడా ఆయన అది తప్ప తతిమ్మా అంశాల మీద అవాకులు చెవాకులు ... న్నూంటారు అని చాలా మందికి కోపంగా వుంది. యిష్టమైన వారికి అది వాగ్ధాటి — లేని వారికి అది వాచాలత — కాని జనసామాన్యం రెండో మాట వేసే మొగ్గు చూపెడుతున్నారు.

ఆయన యిక్కడిలో ఆగితే బాగుంది ...



"ఆంగ్రేజీ హటావో"

జవహర్‌లాల్ నెహ్రూగారి మీద విరుచుకు పడ్డాడు. నెహ్రూగారిని తిట్టడం కూడా యీ మధ్య జనతా నాయకులకు ఒక 'ఫ్యాషన్' అయిపోయిందని కొందరు పెద్దలు తెలుసుకున్నారు. కాని నిరాధారమైన ఆరోపణలు తగవు కదా!

"బ్రిటిష్ వారు పవిత్ర భారతదేశాన్ని వదిలిపోయాకా కూడా యింగ్లీషు ఆధిపత్యం నా దేశంలో కొనసాగిస్తాను" అని స్వర్గీయ నెహ్రూ బ్రిటిష్ వారితో (రాణీగారితోనా పార్లమెంట్‌తోనా) రహస్యంగా ఒప్పందం చేసుకున్నాడని రాజ్‌నారాయణ్ గారు ఇంగ్లాండు వెళ్లి చెప్పాడు.


మంత్రి — పైగా అధికార హోదాలో మరో దేశంలో పర్యటిస్తున్నవాడు— జోకులకది సమయంకాదని తెలియని వాడేంకాదే? మరి... యిట్లా ఆవేశపడటం — గడియ గడియకి—"యింగ్లీష్‌ని", "యిందిరమ్మ"ని అరెస్టు చేయమని ప్రకటనలు చేయడం — జనతాపార్టీకి శోభనివ్వదు అని ఎరుగని వాడా?! ... రాజ్‌నారాయణ్ గారు, ఫెర్నాండేజ్‌గారు యింకా ప్రతిపక్ష ధోరణిలోనే తను 'వాక్స్వతంత్రమును' ప్రకటిస్తుంటే మొరార్జీగారిని అస్సాం పర్యటనలో వుండగా ఒక విలేఖరి అడిగాడుట! అయ్యో! ఏమిటిది? వారంతా యిట్లా స్టేటుమెంట్లు చేస్తున్నారు అని "ఏం చేస్తాం ... నా మంత్రివర్గ సహచరులు నాకన్నా ఎక్కువ స్వేచ్ఛాప్రియులు" అన్నాడట ప్రధానిగారు.

అందుకే యిది అలుసుగా తీసుకొని కుష్వంత్‌సింగ్‌గారు జనతాపార్టీలో యిరవై మంది ప్రెయిమ్ మినిస్టర్‌లు వున్నారు అన్నాడోసారి!

అయితే ఒకటి బాగుంది లండన్‌లో శ్రీ రాజ్‌నారాయణ్‌ని "కవర్" [జర్నలిస్టుల జార్గన్] చేయటానికి — "టి.వి. మన్", "ప్రెస్‌మన్" కూడా రాలేదుట! భారత్ హైకమిషనర్, బి. కె. నెహ్రూ గారుకూడా యీయన్ని చూడటానికి విమానాశ్రయానికి రాలేదుట! మంచి కోపం మీదున్న రాజ్‌నారాయణ్ దేశంవచ్చాకా చేసే ప్రకటనలకోసం అంతా సరదాగా ఎదురు చూస్తున్నారు...

ఏడాదిగా అంగారకుని మీద తిష్ఠ వేసిన 'వైకింగ్'!

"అంతుచిక్కని రహస్యం"



భూమికి చాలా స్వభావాలలో దగ్గర పట్టు వయిన అంగారకుని మీద అమెరికన్‌లు పంపిన వైకింగ్—1, వైకింగ్—2 లను పోయినేడాది జూలై, సెప్టెంబర్ నెలలలో పంపించారని మనకి తెల్సు. సెప్టెంబర్ 3 వ తేదీతో వైకింగుల గ్రహాంతర నివాసం ఉనికికి పన్నెండు మాసాలు పూర్తి అయినాయి.

ఈ లోగా అవి 34 కోట్ల కిలోమీటర్ల దూరం నుంచి భూమ్మీదకి రెండువేల ఐదువందల ఛాయా చిత్రాలను పంపించాయి. వీటిలోకొన్ని రంగులబొమ్మలుకూడా.

వైకింగ్—2 లో గల చిన్న పరిశోధనాలయం అంగారక గ్రహ ఉపరితలం మీద "మృత్తిక"ను 70 సార్లు — 70 రకాల 'మచ్చులు'గా తీసుకుని క్షుణ్ణంగా పరిశీలించింది. ఐతే అంగారకుని మీద జీవరాశి వున్నదా? లేదా? అన్న విషయం మాత్రం యింకా అంతుచిక్కని రహస్యంగానే వుంది. ఇప్పుడు వైకింగ్‌లు వాటిలోని యింధనం అయిపోయి నందువల్ల ఆగిపోయాయి.

కోకా కోలాకి గుడ్ బై!

"కోకాకోలా రుచి వేరండీ! ఢిల్లీలోనే దొరుకుతుందిట — అసలు 'కోక్' అదింకా బాగుంటుందిట!" — లాంటి మాటలు మనకి సినిమా యింటర్వెల్స్‌లో వినపడుతూంటాయి.

"ఏమండీ! ఆడవాళ్ళు కోక్ తాగొచ్చా? అందులో బీర్ వుంటుందిటగా" — లాంటి మాటలు అరుదుగానైనా దక్షిణాది గృహిణులు సిన్సియర్‌గా అడుగుతుంటారుట.

"కోకాకోలా"కి మనం గుడ్‌బై చెప్పే కాలం ఆసన్న మవుతున్నది!

దీన్ని తరిమేసి — దీని జాగాలో దేశవాళీ కూల్‌డ్రింక్‌ని ప్రవేశపెట్టాలని జార్జి ఫెర్నాండెజ్‌గారు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. జనతాపార్టీ ఎం.పి. కామత్‌గారు యీ కొత్త 'కూల్‌డ్రింకు'కి '77 అని పేరుకూడా యిచ్చాడు — బదులుగా అతనికి 10 వేల రూపాయల బహుమానం యిచ్చింది కేంద్రప్రభుత్వం.

అవునుట! "కోకోకాలా"లో ఒక పదార్థం కలుపుతారు—'రహస్యం' మాత్రం ఎవ్వరికీ తెలియదు — ఈ రహస్యాన్ని '7x' అన్న సంకేతనామముతో వ్యవహరిస్తున్నారు.

ఈ "ఫార్ములా" జార్జియా బ్యాంకులో ఒక యినెప్పెట్టెలో సీలువేసి భద్రంగా దాచేశారుట! ఈ రహస్యం ప్రపంచం మొత్తంమీద పదిమందికే తెల్సుట!

"కోకాకోలా" సిరప్‌ను భారతదేశంలో 22 సంస్థలవారు కొనుక్కొని సీసాల్లోకి పట్టి అన్ని సీజన్‌లలోను విపరీతంగా అమ్ముతున్నారు. దీనివల్ల 6 వేలమంది జీవనభృతి పొందుతున్నారు. దీనివల్ల కోకాకోలా సంస్థ నాలుగు రెట్లు లాభాలు గుంజుకుంటున్నాయని పరిశ్రమల మంత్రి వాదన... "ఇస్తేమీ ఫార్ములాసహా అన్నీ భారతీయులకు అప్పగించండి లేదా మూటా ముల్లె సర్దుకొని — వచ్చే ఏప్రియల్‌లోగా వెళ్లిపోండ"ని ఫెర్నాండేజ్‌గారు హెచ్చరించాడు.

ఈలోగానే '77—ని బజారులోకి పంపాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది.

కోకాకోలా కంపెనీవాళ్లకి "ఎక్కువభాగం యాజమాన్యాన్ని భారతీయులకు అప్పగించడానికి అభ్యంతరంలేదు — "7x" ఏమిటో చెప్పడం యిష్టంలేదు —"

కోకాకోలాలో కలిపే మూల పదార్థాల దిగుమతికి లైసెన్సును పునరుద్ధరించడానికి భారత ప్రభుత్వం నిరాకరించి చాలాకాలమైంది. అంచేత నిజమైన "కోక్" దేశంనుంచి ఇంచుమించు అదృశ్యమైనట్లేనని కొందరు చెపుతున్నారు — భారత దేశంనుంచి తరిమివేయబడ్డా మాకు వచ్చే నష్టం ఏమీ లేదు — ప్రపంచంలో మా అమ్మకాలతో పోల్చితే భారత్‌లో కోకాకోలా అమ్మకాలు చాలా చాలా తక్కువ అని కంపెనీవాళ్లు అంటున్నారట!


[★★★]



ఎం. జి. ఆర్. డ్రైలమ్మా!

'వీరపాండ్య కట్టబ్రహ్మన' సినిమా శివాజీగణేషన్ నటించిన సినిమా అందులో వీరపాండ్య కట్టబ్రహ్మన చివరిలో బ్రిటిష్ వారి హుకుం మేరకు ఉరితీయబడతాడు. ప్రేక్షకులలో కొందరు ఎం. జి. అర్. భక్తులున్నారు. వారీ దృశ్యాన్ని చూస్తూ— "ఇదే మా ఎం. జీ యార్ కట్టబ్రహ్మన వేషం కడితేనా? యిట్లా ఉరి తీయబడే వాడు కాదు... అతనికి బ్రిటిష్‌వారు కాదు వాళ్ల తలలో జేజెమ్మ గూడా ఉరిశిక్ష వేయలేదు అన్నారుట! ఇది నిజమైనాగాక పోయినా అంతటి మూఢభక్తి అంధప్రేమా వున్నాయి తమిళనాడులో ఎం. జీ. అర్. మీద ప్రేక్షకులకి— అందుకే షష్టిపూర్తి అయినాకా కూడా అతన్నింకా నవమన్మథాకారునిగానే చూస్తూ— ముఖ్యమంత్రిగా గద్దెమీద కూర్చోబెట్టారు— రాజకీయాలలోను, సినిమాలలోను గత పాతిక సంవత్సరాలుగా రెండు గుర్రాల స్వారీగా చేసిన శ్రీ ఎం. జి. రామచంద్రన్ ముఖ్యమంత్రి కాంగానే 'యిరుక్కున్నారు' ఆయన 'సి. ఎమ్.' అయ్యే ముందురోజు నాటికి అన్ని చిత్రాలు పూర్తిచేసేయాలనుకున్నాడు కాని రెండు చిత్రాలలో కొంత 'కొరవ' వుండిపోయింది!

మరి ముఖ్యమంత్రిగా వున్నవాడు మొహానికి గ్రీజ్‌పెయింట్ పూసుకుని వేషం వేసు... (50వ పేజీ చూడండి)



రిక్షాలు వేసుకొని కొత్తవంతెన దగ్గర దిగాం. అక్కడ ఓ ఇరవయ్యేళ్ల కుర్రాడు నాన్నగారిని గుర్తు పట్టి మమ్మల్నందరిని ఇంటికి తీసుకు వెళ్లాడు.

“రండి...రండి ... మీ కోసమే ఎదురు చూస్తున్నాం ఏమే పెళ్ళివారొచ్చారు కాళ్ళు కడుక్కోనేందుకు నీళ్ళు పట్టుకురా” అన్నాడొకాయన. ఆయన మాటల తీరు, తత్తరపాటు చూస్తే 'పిల్ల' తండ్రి అయి వుంటాడని అనుకొన్నాను.

“అబ్బాయి ఆఫీసు నుంచి వచ్చేసరికి లేట్టౌంది అనుకొంటాను” మళ్ళీ ఆయనే

“అవునండీ; పని తెమల్లేదు” కోశాను

“ఆఫీసు పని. బాధ్యత కదు బాబూ! ముందు పని.” కావాలని పొడిగిస్తున్న మాటలకు ఎవరేమని బదులిస్తారు ?

మొత్తం మీద అందరిని పలకరించాడు పిల్ల తల్లి వచ్చి అమ్మని, వొదినని, బాబి గాణ్ణి, చెల్లెళ్ళి లోపలకు తీసుకుపోయింది వాళ్ళ మర్యాద మన్నన నిజంగా చాలా నచ్చింది.

నాలుగు కుర్చీలు, రెండు చాపలు వున్నాయి. నేను, అన్నయ్య నాన్నగారు కూర్చొనేసరికి మూడు కుర్చీలు సరిపోయి నాయి నాలుగో కుర్చీ నాలుగేళ్ల కుర్ర వెదవ అన్నయ్య కొడుకు బుజ్జి ఆక్రమించే శాడు. పిల్ల తండ్రి నిలబడి పోయాడు.

“వెదవా దిగు, పెద్దవాళ్ళు వుండగా”

నాన్న ఏదో అనబోయారు ...

"పోనీలెండి–పిల్లాడు" అన్నాడాయన.

ఒక చాపమీద అమ్మా, వొదిన చెల్లెలు బాబిగాడు కూర్చున్నారు. రెండో చాప ఖాళీగా వుంది

కొంతసేపు ఆ రోజు పేపరు వార్తల మీద చర్చ మరి కొంతసేపు ఇళ్ల అద్దెల గురించి మరికొంతసేపు పత్రికల గురించి. ఇలా చాలాసేపు అసలు విషయం వొదిలేసి అనవసరమైన చర్చలు. అప్పుడు నాకనిపించింది అసలు పెళ్లిచూపులే బుద్ధి తక్కువని. ఈ సాంప్రదాయం ఎంత మంచిదైనా అనవసరమైన ప్రస్తావనల అడుగున ముఖ్యమైన సంగతులు మరుగున పడతాయి. చూడడానికి వచ్చిన వాళ్లలోనో, పిల్ల తరఫువాళ్లలోనో కొందరు బుద్ధి తక్కువగా మాట్లాడడంవల్ల కుదిరే సంబంధాలు కూడా తప్పిపోతున్నాయి.

చాలాసేపటికి 'పెళ్లికూతురు' వచ్చింది ఎలా వచ్చిందో గుర్తించడానికి వీలులేనంత చురుకుగా వచ్చి కూర్చుంది చాపమీద.

చకితుణ్ణయ్యాను.

ఆ అమ్మాయిని చూడడానికి పెళ్లిచూపులెందుకు? దాదాపుగా ప్రతి రోజూ బస్సుస్టాపు దగ్గర చూస్తూనే వున్నాను. రెండేళ్లనుంచి నా సుషుప్తిలోను, అర్ధ సుషుప్తిలోనూ కదలాడుతున్నది ఆఫీసుకు వెళ్తే టైము, ఆమె కాలేజికి వెళ్లే టైము ఒకటే. ఆ అమ్మాయి పేరు సుజాత. వుమన్స్ కాలేజీలో బియ్యస్సీ రెండవ సంవత్సరం చదువులోంది. రెండేళ్లనుంచి బస్సుస్టాపుదగ్గర చూస్తూనే వున్నాను. వివిధ కోణాల్లో ఆమె అందాన్ని తనివితీరా చూస్తున్న నాకు ఈపాటి వివరాలు తెలియడం ఆశ్చర్యంకాదు. చాలాసార్లు అనుకొన్నాను. ఆమెను పెళ్లిచేసుకోవడం ఎంతో అదృష్టం వుంటేనేగాని జరుగదని ఒక విధంగా చెప్పాలంటే నాది వన్‌వే ట్రాఫిక్ ప్రేమ. నన్ను తిన్నగా అసలు చూసిందో లేదో తెలియదుగాని నేనెంతగానో ఆరాధించాను, ప్రేమిస్తున్నాను. ఎంతో అందమైన సుజాత నాకట్టెదుట పెళ్లికూతురుగా కూర్చొని వుండడం నా అదృష్టంగా భావించాను

ఈ పెళ్లిళ్ల మార్కెట్టులో నిలబడి, నన్ను పెళ్లాడలేరా, డబ్బు తీసుకొని మా కుటుంబ బాధలు తీర్చలేరా అని ప్రాధేయపడుతున్నట్టు దీనంగా జాలిగావున్న ఆమె చూపులకు చలించిపోయాను.

"ఇల్లు–కాలేజి తప్పితే మా అమ్మాయికి మరొకటి తెలియదండీ" ఆయన అన్నాడు.

నాకు తెలియకనా. రెండేళ్లనుంచి చూస్తున్నాను. ఆమెను చూడడంలో అవ్యక్తమైన ఆనందం పొందే అనుభూతికి సిగ్గుకూడా విడచినవాడిని. రెండేళ్ల మొత్తంమీద ఆమె నా వంక సరిగా ఒక్కసారేమైనా చూసిందేమో!

"పేరేమిటమ్మా?" అమ్మ అడిగింది.

"సుజాత" తియ్యగా అన్నది.

నాకు తెలుసులే అందామనిపించింది.

"ఏం చదువుతున్నారు?" వొదిన ప్రశ్న

"బి.ఎస్సీ సెకండియర్" చక్కగా అంది

నాకు తెలుసు వొదినా చెత్తప్రశ్నలు వెయ్యకు. నాకు తెలియనివి అడుగు అందామనిపించినా అనలేను కదా!

"పాటలేమైనా వొచ్చా?" చెల్లెలడిగింది. గుడ్ క్వొశ్చన్.

"మా ఇంట్లో పాటలంటే అందరికీ ఇష్టంలెండి. అందుకని అడిగింది" నాన్న అన్నారు.

"దాన్దేముంది లెండి. ఏదో కాలక్షేపానికి అదీ అమ్మాయి గొడవచేస్తే సంగీతం ప్రారంభించాం. మూడేళ్లయింది" ఆయన చెప్పకు పోతున్నాడు.

ఆపవయ్యా నీ సోది. పాడు సుజాతా అందామనుకొన్నా.

సిగ్గుపోతూ 'రాగసుధారస' పానం చేసింది.

ఎంతైనా అయిపోవాలిగా.

సుజాత లేచింది. పోతూ మొహంమీద మల్లెల గుబాళింపు చల్లింది.

అందరం లేచాం. వాళ్లందరు వీడ్కోలు చెప్పారు. వాకిట్లోకి సుజాత కూడా వచ్చింది. వెళ్లిరానా అన్నట్టు చూశాను.

వస్తారుగా అన్నట్టు చిలిపిగా చూసి నవ్వింది.

"చెప్పారు కదా. జాతకం పంపడం మరవకండి" నాన్న అన్నారు.

జాతకం కలవకేంచేస్తుంది నీ పిచ్చిగాని అనుకొన్నాను.

వీడ్కోలు తీసుకొని బయల్దేరాం. పోతూ సుజాత వంక చూశాను. నేను తప్ప తనను మరెవ్వరూ చూడడం లేదని నిర్ధారించుకొన్న తరవాత నాకు టాటా చెప్పింది.

నడుస్తున్నాం. అమ్మ వెనక్కితిరిగి చూసి "పిల్ల బంగారు బొమ్మలాగా వుంది" అంది. "థాంక్స్" అనుకొన్నాను.

"సాంప్రదాయం మంచిదే" నాన్నగారి సర్టిఫికెట్‌కు మెనీథాంక్స్ చెప్పుకొన్నాను లోలోనే.

"పాట బాగా పాడింది కదమ్మా"



చెల్లెలు వున్నమాటన్నందుకు మంచి చీర కొందామని పించింది.

''అన్నీ బాగానే వున్నాయి'' అన్నయ్య అన్నాడు.

''టిఫిన్‌లో ఉప్పు ఎక్కువ'' వొదినవంక.

''కట్నమే అనుమానం. తప్పిపోతే అందు వల్లనే'' నాన్న అన్నమాటలకు అసహ్యం కలిగింది.

నేను సూటిగా అడగలేనుకాని మేము చెల్లెలికి ఏ మాత్రం కట్నం ఇవ్వగలం? ఇవ్వలేని వాళ్ళకి పుచ్చుకొనే హక్కు ఎక్కడ వుందో ?

ఇంటికి చేరుకొన్నాం. చూచాయగానే అయినా స్పష్టంగా చెప్పాను. ఈ సంబంధం నాకు ఇష్టమేనని నాన్న అన్నయ్యలు అంత తేజస్సుగా లేరు వాళ్ళకు కట్నం దగ్గర పట్టింపు వుంటుందని తెలుసు. ఎందుకనంటే ఇదివరకు కొన్ని సంబంధాలు కుదిరినట్టే కుదిరి, కట్నం వచ్చేక జాతకం కుదరలేదన్న పేరుతో తప్పిపోయినాయి.

ఇంట్లో కోడలితో సర్దుకు పోవలసి వదాన్ని నేను సాంప్రదాయం, బుద్ధీ అదీ చూడండంటుంది అమ్మ ఏమైనా అమ్మ ఇన్‌ఫ్లుయన్స్ పనిచెయ్యదు.

ఆ రాత్రి నిద్ర పట్టలేదు. ఓ రాత్రివేళ చెల్లెలు వచ్చింది.

''పడుకోలేదురా?'' అడిగింది.

''నిద్ర పట్టడం లేదు ''

''నీకే ఇలా వుంటే కాబోయే వొదినకు ఎలా వుంటుంది చెప్పు?''

''ఎలా వుంటుంది?''చెప్పగలిగితే సమాధానం విందామన్న సరదాతో అడిగాను.

''ఏమో! నే నెన్ని నిద్రపట్టని రాత్రులు గడిపానో మీకెలా తెలుసు?''

చీకటిలో ఛెళ్ళున కొట్టినట్టయింది. ఉలిక్కి పడ్డాను

''అంటే ప్రతి సంబంధం కుదిరితే బాగుండు ననుకోవడం... కట్నం దగ్గిర చెడిపోవడం.... ప్రతి వెధవా ఇంతే.''

మళ్ళీ మరో దెబ్బ.

''నువ్వనేదేమిటి?'' అడిగాను.

''నేనూ అదే అడగాలని వచ్చాను.ఇంతకీ నీకు సంబంధం నచ్చలేదా?''

''చెప్పానుగా. నేనీ సంబంధం తప్పితే మరొకటి చేసుకోను'' స్పష్టంగా చెప్పాను.

చేజారిన అదృష్టం

''అన్నమాటమీద నిలబడు. నాన్న, అన్నయ్య కట్నం గట్రా అని పేచీ పెడతారేమో. నువ్వు మాత్రం తలొంచకు. ఏం ? కట్నం లేకుండా చేసుకోలేవా?''

అదిరిపోయాను. చీకటో చెల్లెలు కవళికలు ఎలావున్నాయో గమనించలేకపోయాను. దానికి కూడా ఇన్ని ఊహలు, ఇంత చురుకైన ఆలోచనలు వున్నాయని ఎన్నడూ అనుకోలేదు.

''ఇప్పుడు చెప్పనా ఆ అమ్మాయి, ఏమనుకుంటూ వుంటుందో – సరిగ్గా ఇంత అర్ధరాత్రివేళ ఈ సంబంధం కుదరాలనీ,

గాజు బొమ్మ

నడుస్తుంది పలుకుతుంది
నవ్విస్తే నవ్వుతుంది
పరిమళాల కెరటాలకు
పరవశించి ఆడుతుంది

పువ్వువెనుక ముల్లుందని
నవ్వువెనుక కుళ్ళుందని
మంచితనం ముసుగు వెనుక
వంచన మాటేసిందని

తెలిసినపుడు గాజు మనసు
నిలువెల్లా పగులుతుంది.

— కేఎస్వీ

కట్నం కానుకల ప్రస్తావన రాకుండావుంటే బాగుంటుందని అనుకొంటూ వుంటుంది. ఇది ఎక్కడ సమస్య అయి తప్పిపోతుందో— మార్కెట్టులో ఎంతకాలం నిలబడాలోనన్న భయంతో ఆలోచిస్తూ వుంటుంది. నాలాగానే'' చెల్లెలిగొంతు జీరబోయింది.

ఇక వుండబట్టలేకపోయాడు.

''నీలాగా ప్రతి ఆడపిల్ల... '' ఏదో అనబోయాను.

'ఛీ–ఛీ !!' అలా అనకు. అలా చీకట్లో ఎందరు చెల్లెళ్ళు ఆవేదన పడుతున్నారో'' అన్నది.

చెల్లెలికి హామీ ఇచ్చాను. ఆ రాత్రి గడచింది.

తెల్లారి కాఫీలదగ్గర ప్రసక్తి వచ్చింది వాళ్ళు కట్నం ఏమీ ఇవ్వలేనివాళ్ళని నాన్న అన్నారు.

''ఇవ్వలేకపోతేం ఏం ?'' అడిగినందుకు చెల్లెలు ముఖంలో తృప్తి కనిపించింది.

''మరి చెల్లెలిపెళ్ళి ఎలా చేదామనుకొంటున్నావు ?'' అన్నయ్య అడగిన ప్రశ్నను చాలా నిరసించాను

సంభాషణ అంతా తీవ్రస్థాయిలోనే జరిగింది. మొత్తంమీద ఇంట్లో అందరు మంచి పట్టుదలమీదే ఉన్నారు. ఈ సంబంధం కుదిరే లక్షణాలేమీ కనిపించలేదు.

ఆ పూటకు చర్చ ముగిసింది. రోజుటికంటె ఉత్సాహంగా ఆఫీసుకు బయలుదేరాను. సుజాతతో మాట్లాడవలసింది వుంది. మాట్లాడే అవకాశం ఎప్పుడూ వుంది గాని హక్కులేదు. ఏది ఏమైనా ఆమెనే చేసుకొని తీరాలని నిర్ణయించుకొన్న నాకు ఆమెతో మాట్లాడే హక్కు కూడా లభించింది.

బస్సుస్టాపు దగ్గర సుజాత కనిపించలేదు. హతాశుణ్ణి అయ్యాను. ఆ రాత్రి మళ్ళీ చెల్లెలు చెప్పింది ఆ అమ్మాయిని కలుసుకొన్నానని, సెకండియర్ పరీక్షలు పెళ్ళిచూపులతోనే అయిపోయాయి. అందువల్ల ఆమె కాలేజికి పోలేదు. నేనంటే సుజాత కూడా చాలా ఇష్టపడుతున్నట్టు చెల్లెలు చెప్పింది.

* * *

క్యాంపునుంచి నాలుగు రోజులు తరవాత ఆఫీసుకు వెళ్ళాను. టేబిల్‌మీద కవరు వుంది. అది సుజాత వ్రాసింది. సంబోధన లేదు ఇలావుంది.

''నమస్కారం. నన్ను గుర్తించగలరని కొంటాను. మీ చెల్లెలు ద్వారా మీ మనస్సు తెలుసుకొన్నాను. అదృష్టవంతురాలిని. నేనేమి మీకు ఇవ్వగలను? మీతో ముఖ్యమైన విషయాలు మాట్లాడాలి. ఎలా కలుసుకోగలను ?—ఎస్''

ఎన్నోసార్లు చదువుకున్నాను ఆనందంగా.


ఇంటికి వెళ్ళాను అందరు ముభావంగా వున్నారు చెల్లెలు గంభీరంగా వుంది. నేనే సైలెన్స్ బ్రేక్‌చేశాను.

''వాళ్ళనుంచి కబురేమైనా వచ్చిందా?''

''ఎవరి నుంచి ?'' అర్ధం కానట్టు అడిగారు నాన్న.

''అదే–మొన్న సంబంధం. ''

''అదా జాతకాలు కుదరలేదు''



దర్జాఅయిన మీ గోడలూ
హుందాఅయిన మా
పెయింటూ
NEW SOLDIER
Washable Oil Bound Distemper
New Aquamarine
GOODLASS NEROLAC PAINTS LTD
...మరో మూడు చేతులు
అదే పూతలేస్తే మరింత మెరుగుగదా!
మీ యింటి గోడలు...మీ యింటికి దర్జా, గౌరవమూను. మరి వాటికి ఎటువంటి రంగు
వెయ్యాలంటే, వాటిని చూసేవాళ్ళు అలాగే చూస్తూ ఉండి పోవల్సిందే.
నెరొలాక్ సోల్జర్ బ్రాండ్ వాషబుల్ ఆయిల్ బౌండ్ డిస్టెంపర్ యొక్క ఆకర్షణీయమైన
పెయింట్ ఫినిష్ సంగతి వేరే చెప్పాలా! కళ్ళను మురిపించే ఎన్నో రంగుల్లో దొరికే
యీ పెయింట్లు మీ గోడలకు ఎంతో అనువుగా నప్పుతాయి...ఏ రకంగా చూసినాసరే
నిలిచే అందం...దాంతోబాటే ఎంతో పొదుపుకూడాను.
ఏళ్ళ తరబడి అదే రకంగా నిలిచి ఉంటుంది యీ పెయింటు.
మోగించే రంగు యోగం
నెరొలాక్ సోల్జర్ ఆయిల్ బౌండ్ డిస్టెంపర్
U-GND 117 Tel



కటువుగా అన్నారు

"ఎందుకని?" కసిగా అడిగాను.

"ఎందుకేమిటి? కుదరలేదు, అంతే! చేసుకొంటే తల్లికి గండం"

ఎప్పి ఆబద్ధమని అరుద్దామనుకున్నాను గొంతులోనే ఆగిపోయింది ఆవేశం

"ఈ సంబంధం కుదరదని కూడా జాతకంలోనే వుందేమో కనుక్కున్నారా?" వెటకారంగా అన్నాను

"అది నీ తెలివితేటలు" అన్నయ్య అన్నాడు

పుండుమీద పుల్లపొడుచుకున్నట్టయింది అన్నయ్య మాటలలో.

"నీ కనవసరం. ఇది నా సొంత విషయం" కత్తులు ఝళిపించినట్టు అన్నాను.

"నానా నా నీ కొడుకు ప్రలాపం. కాని మునుపే ఇలా వున్నాడు. అయిన తరవాత ఎలా వుంటాడో. మన బతుకులు ఎలా తెల్లారతాయో!"

మొత్తంమీద ఇంట్లో ప్రశాంతత పోయింది

"ఒకటే చెబుతున్నా ఈ సంబంధం మాకు ఇష్టంలేదు. చేసుకోదలచావో నీకూ మాకూ ఏమీ సంబంధం వుండదు." సిద్ధాంతీకరించి చెప్పేశారు నాన్న

వాళ్ళ నిర్ణయం వాళ్ళు చెప్పారు. ఇహ తేల్చుకోవలసింది నేనే. వాళ్ళ పట్టుదల వాళ్ళకి వుంటే నాకు మాత్రం పట్టుదల లేదా?

చేజారిన అదృష్టం

నేను మాట్లాడకుండా ఇంట్లోంచి బయటకు నడిచాను. ముందే నిర్ణయించు కొన్నవాడిని కనుక ఎక్కువ ఆలోచన అక్కర లేకపోయింది. నా పెళ్ళికి నేనే పెద్దను. సుజాత వాళ్ళింటికి బయలుదేరాను

వాకిట్లో సుజాత అన్నయ్య కనిపించాడు. నన్ను చూసి పలకరించ కుండా లోపలికి వెళ్ళాడు. గడపలోనే నిలబడ్డాను – ఏమని పిలవాలో, ఎవరిని పిలవాలో తెలియలేదు. కొంతసేపటికి సుజాత తండ్రి వొచ్చాడు. వస్తూనే నా మీద దాడి ప్రారంభించాడు.

"ఏం నాయనా ఇలావొచ్చావ్? జాతకాలు కలిసినాయా? ఇస్తామన్న కట్నం నచ్చిందా? మా సాంప్రదాయం మంచిది కాదా? ఏం వంకలు ఇంకా వెదుదామని వచ్చావ్?" ఏమిటో అంటున్నాడు. ఈ అనవసరమైన ప్రస్తావన లెందుకు వచ్చినాయో అర్థం కాకపోలేదు ఆయన ప్రశాంతంగావుంటే నేనేమైనా చెప్పగలను.

అయిదు రోజులక్రితం ఆయనలో కని పించిన మంచితనం, ప్రశాంతత, కలుపు గోలుతనం ఏమైనాయి? ఇంత ఆవేశమేమిటి? మంచితనమంతా తెచ్చిపెట్టు కొన్నదేనా?

బ్రేకు వెయ్యకపోతే ఈ ధోరణి ఆగదని నిర్ణయించుకొన్నాను.

"నేను చెప్పేదికూడా వింటారా?" ప్రారంభించాను. కాని, అంతలోనే గియ్యి మని ఆయన భార్య ఇంట్లోంచి విరుచుకు పడింది.

"ఏమిటయ్యా నువ్వు చెప్పేది? మేం వినేది? ఆ తండ్రి చెప్పాడు ఇహ ఈ కొడుకు చెబుతాడు..." ఏమిటో ప్రేలాపన ప్రారంభించింది. మొత్తంమీద అనాగరిక మైన మనిషి. ఈవిడ అత్తగారైతే అబ్బాయి పరిస్థితి స్పష్టమే. రోడ్డుమీద అలగాజనం లైటుపించింది వీళ్ళని చూస్తే. ఆ రోజు పెళ్ళిచూపుల్లో ఆవిడ చూపిన మర్యాద మన్నన అంతా నటనే. అసలు స్వరూపం ఇది.

ఐనా తమాయించుకొన్నాను. నేను చేసుకొనేది సుజాతని. వీళ్ళనికాదు. కొంచెం ఘాటుగానే డోసు ఇవ్వాలనుకొన్నాను.

"ఇంటికి వచ్చిన మనిషి ఎందుకు వచ్చాడో తెలుసుకోకుండా ఇలా మాట్లా డడం ఏమీ బాగాలేదు." గట్టిగానే అన్నాను.

"ఇంటికి వచ్చిన పెద్దమనిషితో ఎలా ప్రవర్తించాలో, ఎలా మాట్లాడాలో మీ దగ్గరే నేర్చుకోవాలి. మీ మర్యాదలకు చాలా థాంక్స్" సుజాత అన్నయ్య అన్న మాటల వెనుక అంతరార్థం అర్థమైంది నేను పూర్వం లేని నాలుగురోజుల్లో ఏమి జరిగిందో ఊహించాను. సుజాత తండ్రి ఇంటికి వచ్చి వుంటాడు. ఆయనలో కావాలనే మర్యాదగా ప్రవర్తించి వుండరు

సుజాత అన్నయ్య అన్న మాటలకు సమాధానం చెబుదామనిపించింది. నాకు ఆ ఇంట్లో ఎవరూ అక్కరలేదు కావలసింది ఆమె అందుకే వాళ్ళ సభ్యతా రాహిత్య ధోరణిని కూడా లెక్క చేయలేదు కనీసం కూర్చోమని అని కూడా అననందుకు చిరాకు కలిగింది.


"మీరు కూర్చోమనకపోయినా కూర్చుం టున్నాను" అన్నాను అక్కడేవున్న కుర్చీని దగ్గరకు లాక్కొని.

ఎక్కడ నుంచి వచ్చిందో సుజాత గారి దుమారంలా.

"ఏ మొహంపెట్టుకొని వొచ్చారిక్కడికి. మాకు సిగ్గు, అభిమానం, పరువు ప్రతిష్ఠ వున్నాయి. ఇష్టంలేకపోతే ఇష్టంలేదని చెప్పవచ్చు. ఒకళ్ళమీద అభాండాలు వేయడం మంచిది కాదన్న జ్ఞానం లేకపోతే తెచ్చు కోండి. ఒక సంగతి తెలుసుకోండి. ఆడపిల్లను కన్న తండ్రి నానాగడ్డీ కరవక తప్పదు. మీకు కూడా చెల్లెలున్నదన్న సంగతి ...' ఆమె మాటల ధోరణి అసహ్యంగా వుంది. చాలా సంస్కార హీనంగా మాట్లాడుతున్నది రోజా కూరగాయల మార్కెట్టులో బేరంమ్మే అమ్మాయి చేతులు తిప్పుకొంటూ పోట్లా డిన దృశ్యం కళ్ళెదుట కనిపించింది. ఇంత అనాగరికమైన మనిషిని చేసుకొంటే బతు కెలా వుంటుందో ఊహించుకోగలను. అందమైన రూపం వెనుక కురూప స్వభావం. ఛీ–! ఇంట్లో అందరిని నిన్నిం చాను. సుజాత అందరి కంటె ఒక ఆకు ఎక్కువే తిన్నది. అక్కడ వుండలేక పోయాను. ఇంటికి చేరాను

ఇంకో సంబంధం చూడండని నాన్నగారికి చెప్పాను.

ఫాలాక్షుని డైరీ



సైకిల్ చూడని కేరళ గ్రామ వాసులు

కేరళ రాష్ట్రానికి చెందిన వైపూర్ పంచాయితిలోని మీరట్టు అనే గ్రామ వాసులు ఇంతవరకూ సైకిలునే చూడలేదట. ఈ విషయాన్ని కేరళ ఎసంబ్లీలో ఎమ్మెల్యే. మొయిద్దీన్ అనే ఆయన వివరించి సైకిలు చూడ్డం సంగతలా వదిలి సైకిలు అక్కడి వారికసలు అవసరమే లేదు దానిక్కారణమేమిటంటే ఆ ఊరికిగాని, ఆ ఊరిలోగాని అసలు రోడ్డులే లేవుకదా అన్నారట. విన్నారా! అయ్యా సైకిలు చూడనూరు, పంచదార ఎరుగని ఊరు.

పంచదార ఎరుగని అరుణాచల వాసులు

అరుణాచలప్రదేశ్‌లో సుమారు లక్షన్నర ప్రజలకు అసలు పంచదారంటే ఏమిటో, అదెలాగుంటుందో, దాన్ని ఎందుకు వాడ్తారో తెలీదట ఆ కొండల నడుమ నివసించేవారికి పంచదారను అందచేయాలంటె కిలో వెల సుమారు రు. 25 నుంచి 30 వరకూ ఖర్చులు కలుపుకుని అవుతుందట ఈ విషయం అరుణాచల ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. కె. థంగన్ పత్రికా విలేఖరులకు వివరించారట.

ప్రేయసిని చూడ్డానికి విమానాన్ని దించిన మనుడు !

లండన్ హిత్రో విమానాశ్రయం నుంచి ఓ విమానం రివ్వున గగన మార్గంలోకి ఎగిరేసరికి ఓ భారతీయుడు ఆ విమానాశ్రయానికి- ఫోను చేసి బాబో ఆ విమానంలో ఓ బాంబు వుంది ప్రయాణీకులు నిష్కారణంగా చస్తారు అన్నాడట. దాంతో అధికారులు ఆ విమానాన్ని నానా తంటాలుపడి క్రిందకు దింపి శల్య పరీక్ష చేస్తే ఏమీ లేదట వాటేజ్జిస్ అని విచారిస్తే ఆ విమానంలో వెళ్ళే ఒక అమ్మాయిని కాబోను ప్రేమించాడట. వెళ్ళే ముందు తన ప్రేయసిని చూడలేక పోయినందువల్ల యిలా అబద్ధమాడి విమానాన్ని క్రిందకు దిగలాగాడుట.

అయ్యా మీరెన్ని చెప్పండి ఏనిండియా నీజ ఏనిండియా నెవెర్! కాదంటారా!

ఇంజక్షనిచ్చి కోడిని తింటే...

పెరుగుటకు, జాప్మని పెరుగుటకు ఇంజక్షను ఇచ్చిన కోడిని అపక చంపి, ఫలహారం చేసిన మగపురుషులు అలాంటి కోళ్లను తినగా తినగా తమ పురుషత్వాన్ని పోగొట్టుకునే డేంజరుందని మలేషియా విజ్ఞానులు అంటున్నారట.

జైల్లో ఎద్దు వైరాయింపు !

ఆంధ్రరాష్ట్రంలో (ఎక్కడో మరి) వాళ్ళో ఓ ఎద్దు ఒకాయన్ని కుమ్మి ప్రాణాలు తీసిందట. ఈ కారణంగా ఆ ఎద్దుకు శిక్ష విధించి, హైదరాబాదు జైల్లో వుంచారట. శిక్షాకాలం అయ్యాక బయటికి వదులుతుంటే ఆ ఎద్దు ఎగిరి గంతేసి టకీ అని మొరాయించిందట ఆ ఎద్దు జైలు వదిలి వెళ్లనందువల్ల, జైలు అధికారులా ఎద్దును జైల్లోనే వుంచేశారట


బిచ్చగాని శవం దగ్గర 27 వేల రూపాయలు


కురుక్షేత్రంలో (సినిమా కాదు ఊరు పేరు) ఒక బిచ్చగాడు తిండి లేక చనిపోతే అయ్యో పాపం అని పోలీసు అతని డబ్బా డబాలాలు అని చూసే సరికి వాటిలో తొమ్మిది వేల రూపాయలు నగదు, ఓ పాస్ పుస్తకం దొరికాయట పాస్ బుక్ తెరిచి చూసేసరికి పద్దెనిమిది వేల రూపాయలు ! అతని పేర ఉన్నట్టు తెలిసిందట వాటిని పోలీసులు స్వాధీనపరచుకుని వుంచారు

రోగం తగ్గలేదంటే కాల్చిచంపిన డాక్టరు

పండానేపూర్ అనే గ్రామానికి చెందిన ఒక వ్యవసాయదారుడు గోరఖ్పూరు వెళ్ళి ఓ డాక్టరు వద్ద తన రోగానికి మందు తీసుకుని ఎన్నాళ్ళు తీసుకున్నా రోగం తగ్గలేదు మళ్ళీ వెళ్ళి డాక్టరు అయ్యా నువ్వు అన్నాడట డాక్టరుగారికి, ఆ వ్యవసాయదారునికి దాంతో చిన్న వాగ్వివాదం డాక్టరుగారికి కోపం వచ్చి తుపాకి తీసుకుని వ్యవసాయదారుని తుపాకీ కాల్చి చంపివేశాడట — హర్రి బాగో వాట్ డాక్టర్స్ ఆర్...

ఉత్తేజకరమైన బొమ్మలు
పాయింట్
ప్రతి 1000 గ్రాం ప్యాకెట్ పై





శ్రేష్ఠమైన రకం—ఎక్కువ ప్రతిఫలం

పాయింట్ శ్రేష్ఠరకం డిటర్జెంట్ పౌడర్ వల్ల ఇప్పుడు మీడబ్బుకు అధిక విలువ. ప్రతి 1000 గ్రాం ప్యాక్ లోనూ ఒక ఉత్తేజకరమైన, మీ పిల్లలు స్వయంగా తయారించుకోగల ఆకర్షక బొమ్మ దొరుకుతుంది.

ఈ శ్రేణిలో మొట్టమొదట బహుమతిగా—డబల్ డకర్ బస్సు మరియు టీనా కాగితపు బొమ్మ అన్ని కొట్లులలోనూ దొరుకుతాయి. పైగా మరెన్నో ఆకర్షకమైన సాధనాలకోసం ఎదురు చూడండి.

ధర మాత్రం మామూలే!

ఈ బొమ్మలు ప్యాక్‌పై ముద్రింపబడి ఉన్నాయి. కావున మీకు అసలు వ్యర్థమంటూ ఏమీ లేదన్న మాట! — డిటర్జెంట్ పౌడర్‌ను రక్షించుటానికై ప్రత్యేకంగా తయారించిన కాగితపు అట్టను కూడ వ్యర్థపరచరంటే నమ్మండి! వీటిలో మీ పిల్లల ఆటలకోసం ఆనందోద్రేకం గలిగించు బొమ్మలు కత్తరించుకోవచ్చు! మామూలు పాయింట్ ధరల్లో ఈ విశేషమైన రాబడి మీకు!

వెలను పరిశీలించండి.
గుణమును పరీక్షించండి.
మీ అంతట మీరే తెలుసుకోండి.

మార్కెట్ చేయువారు ⓜ మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగుళూరు ⓖ గవర్న్‌మెంట్ సోప్ ఫ్యాక్టరీ బెంగుళూరు వారి నాణ్యమైన ఉత్పాదన PD/Tel/56


మీ శ్రీవారి జీవితాన్ని ఆనందభరితంచేసే అందమైన స్త్రీలు
మీరు!
అది మీరే!
భర్తలు కూడా మనుషులే. వాళ్ళకి కూడా జీవితంలో కొత్తగా కొత్తదనం, వైవిధ్యం కావాలి. మీ సమ్మోహనమైన రూపాన్ని గూర్చి మీరే వారికెందుకు చెప్ప కూడదు? ఇందుకు మీకు తోడ్పడుతాయి బొంబే డైయింగ్ వారి 100% పొలియెస్టర్, నూలు చీరలు. రక రకాల రంగుల్లో, డిజైన్లలో మీకు మ్యాచ్ అయ్యేట్లుగా
100% పోలియెస్టర్ చీరలు
బొంబే



అవును మీరే!
నిజంగా మీరే!
డైయింగ్
పోలియెస్టర్
జార్జెట్
చీరలు
ప్రవేశపెడుతున్నారు

సీరియల్

రాగబంధం

యార్లగడ్డ సరోజినీదేవి

(గత సంచిక తరువాయి)

ఇరవై అయిదు సంవత్సరాలనాటి విషయమిది పరంధామయ్య ఆ గ్రామానికంతటికీ మోతుబరి రైతు కావటం, జగన్నాథం, గోపాలం తరువాత పుట్టినదే పార్వతి చిన్నప్పుడే తల్లి చనిపోవటంతో తండ్రి పెంపకంలో ముగ్గురూ అల్లారుముద్దుగా పెరిగి పెద్దవాళ్ళయినారు ఆయన పిల్లల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకున్నాడేగాని, తన సుఖం గురించి ఎన్నడూ ఆలోచించలేదు దానికి తోడు జాలిగుండె! ఎదుటివాళ్ళకి కష్టం కలిగిందంటే అది తనకే జరిగినంతగా విలవిలలాడిపోయేవాడు వాళ్ళ కష్టాలు తీరేందుకు తనే ప్రత్యామ్నాయమార్గం ఆలోచించి పరిష్కరింపచేసే దయాశీలి పరంధామయ్య గ్రామస్థులంతా మహానుభావుడని, దయాశీలుడని, దానకర్ణుడని, ఎవరికి తోచిన విధంగా వారు స్తుతించేవారు

వయస్సు వచ్చిన తరువాత యిద్దరి కొడుకులకూ ఐదు రోజులు ఆట్టహాసంగా పెళ్ళిళ్ళు చేసి ఏకైక కుమార్తె వివాహం నాలుగు సంవత్సరాల అనంతరం చేశాడు పార్వతికి వివాహమయ్యేటప్పటికి పెద్దకోడలు సుభద్రకి యిద్దరు పిల్లలు చిన్నకోడలు జానకి కాపురానికి రావటం, ఆ ఊరిలో సెకండ్ ఫారం వరకే చదువు వుండటంవల్ల పార్వతిని అంతవరకే చదివించి కాపురానికి పంపాడు ముగ్గురు బిడ్డలు ఒకింటివాళ్ళయ్యారని స్థిమితపడ్డాడు పరంధామయ్య

ఆ గ్రామానికంతటికీ మోతుబరి రైతు కావటంవల్ల పరంధామయ్య నలుగురికీ అప్పులిచ్చేవాడేగాని, నలుగురి దగ్గర ఏనాడూ చెయ్యి జాపలేదు సరయిన వసతులు లేకను, బస్తీలో వుంచి తమ పిల్లలను చదివించలేకపోతున్న కుటుంబాలు! తన కొడుకులకు కూడా కాలేజీ చదువు వరకూ చెప్పించలేకపోయానన్న బాధ ఆయన్ని రాను రాను పీడించుతున్నది తన కొడుకులకు ఎలాగూ లేదు గ్రామ ప్రజలకయినా అంతో యింతో సహాయపడాలన్న కోరిక రాను రాను బలీయమయిపోయింది పరిషత్ మీటింగులకు బస్తీకి వెళ్ళినప్పుడు కాలేజీలకు వెళ్ళే అమ్మాయి అబ్బాయిలను చూసి ఎంతో ముచ్చటపడేవాడు తన బిడ్డలకు చదువులు చెప్పించలేని తన మూర్ఖత్వానికి ఎంతో బాధ పడేవాడు ఎక్కడ ఏ మీటింగ్ అయితే అక్కడికి వెళ్ళి శ్రద్ధగా వినేవాడు వాళ్ళు చెప్పింది విని యింటికి వచ్చి తనలో తనే వాటిని మననం చేసుకుని ప్రజలకు ఉపయోగపడే విషయాలను తీసుకుని చర్చించుకునేవాడు

తన మనుమళ్ళ మనుమరాళ్ళని బాగా చదివించాలని, అందుకు ఎంత ఖర్చయినా వెనుకాడకూడదని నిశ్చయించుకున్నాడు పంటలు బాగా పండాయని, ఏకైక కుమార్తెను చీర సారెలతో మంచి రోజు చూసి కాపురానికి పంపాలనుకుంటున్న తరుణంలో పాముకాటువల్ల అల్లుడు మరణించాడన్న వార్త వియ్యాలవారి నుంచి అందగానే అంత పెద్దమనిషీ గుండెలు బాదుకున్నాడు చదువుకున్న అల్లుడిని తేలేకపోయినా, కూతురు ఒకింటి దయిందన్న సంతోషం తాత్కాలికం చేశాడు భగవంతుడని వాపోయాడు

భర్త ముఖమయినా సరిగ్గా చూడని పార్వతికి ఆ వార్త పిడుగులాగా వినిపించి స్పృహతప్పి పడిపోయింది ఆడబిడ్డ సంరక్షణ అంతా ఆరోజు నుంచి జానకి బాధ్యత అయింది పార్వతికి కూడా పెద్దవదిన సుభద్ర దగ్గరకంటే చిన్నవదిన జానకి దగ్గరే ఎక్కువ చనువు వుండేది జానకి తొమ్మిదివరకూ చదివింది తండ్రి స్కూలు మేష్టరు అవటం మరింత దోహదం చేసింది ఎక్కువగా నవల్సు, పత్రికలు రాజకీయ నాయకుల చరిత్రలు చదివివున్నది అత్తవారింటికి వస్తూ కొన్ని పుస్తకాలుకూడా తెచ్చుకుని పల్లెటూరిలో అవే కాలక్షేపం అనుకుంది చివరికి గోపాలం బస్తీకి వెళ్ళినప్పుడల్లా తనకి కావలసిన పుస్తకాలు కొనుక్కురమ్మనమని చీటీ వ్రాసి

జరిగిన కథ ! ముప్పయ్యేళ్ళ తర్వాత పుట్టింటి కెళ్ళిన పార్వతమ్మ వదిన జానకి చనిపోవటంతో చిన్ననాడే తండ్రిని, ఇప్పుడు తల్లిని కోల్పోయిన విజయని తనతో తీసుకు వస్తుంది తన ఈ ఉన్నత స్థితికి కారణం భార్య పార్వతమ్మే నని రామనాథం నమ్మకం పార్వతమ్మ పెద్దకొడుకు భాస్కరం భార్య సుందరి సుందరికి నల్గురితో కలసిమెలసి తిరగటం గిట్టదు చిన్నకొడుకు శ్రీనివాస్‌కి దుడుకు తనం ఎక్కువ

యిచ్చేది గుర్తుపెట్టుకుని కొనుక్కువచ్చి మరీ యిచ్చేవాడు వాటిని చదివి వదినా ఆడబిడ్డ తర్కంలోకి దిగేవారు అలా అలా పార్వతికి అత్తింటి విషయాలను, తాను వితంతువు! అనే గుర్తులేకుండా చేసింది

వాళ్ళిద్దరూ అలా పుస్తకాలు చేతో పట్టుకుని కూర్చోవటం, ఒక్కొక్కప్పుడు వాదనలోకి దిగి నవ్వుతూ తుళ్ళుతూవుంటం సుభద్రకి గిట్టేదికాదు! తనకి చదువురాదు చదువుకున్నవాళ్ళని చూస్తే భరించలేకపోయేది పార్వతి అన్నా, జానకి అన్నా కంటగింపుగా వుండేది దేనిమీదో ఒకదానిమీద పెట్టి సాధించుతూవుండేది అలా సుభద్ర సాధించుతుంటే అర్థంచేసుకోలేని అవివేకురాలుకాదు జానకి తనను కాదన్నట్టుగా తనవంతు పని తను చేసుకుని మరీ కూర్చునేది గోపాలంకూడా సెకండ్‌ఫారం చదివినా చెల్లెలు భార్య ఎప్పుడు చూసినా ఆ పుస్తకం, ఈ పుస్తకం చదవటం, తను తేవటంతో చదవాలన్న జిజ్ఞాస కలిగింది చివరికి తనూ భార్యా చెల్లెలు జట్టులో చేరిపోయాడు గోపాలం చదివింది తక్కువయినా చురుకయినవాడు అతని దృష్టి ఎంతసేపూ గ్రామ రాజకీయాల చుట్టూ తిరుగుతుండేది గోపాలం పట్టుదలవల్ల గాని, అతను తర్కించే రాజకీయాలు గురించిగాని, ఆ సంవత్సరం పంచాయతీ ఎన్నికలు లేకుండానే ఏకగ్రీవంగా ప్రెసిడెంటుగా ఆ గ్రామ ప్రజలచే ఎన్నుకోబడ్డాడు కొంత తను ఆశించినమేరకు చిన్నకొడుకు ఎదిగివచ్చాడని పరంధామయ్యకి సంతృప్తి కలిగేది రాను రాను ప్రతీ గ్రామంలోనూ పంచాయితీలు రావటం, వయోజన విద్యకోసం ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కలిగించటం, పల్లెలను తీర్చిదిద్దటం, చదువుకునే సౌకర్యాలు పల్లెల వరకూ విస్తరించటం, వితంతు వివాహాలకి మంచి ప్రోత్సాహం లభించటం, అన్నీ ఒక్కొక్కమెట్టే దాటటంతో యువతీ యువకుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది

చిన్నకోడలి చురుకుదనం, చొరవ, ఇంటిలో ఏ వస్తువు యెక్కడవుంటే బాగుంటుందో? ఆవిధంగా తీర్చిదిద్దుకోవటం, తనకేమి కావాలో ఆవేళకి చక్కగా అమర్చటం, చూస్తుంటే పరంధామయ్యకి సంతృప్తిగా వుండేది చిన్నకొడుకు ప్రయోజకుడు అయ్యాడని, తనకేమీ లోటులేదు అనుకునేది క్షణికమే అయ్యేది

ముక్కుపచ్చలారని కూతురు జీవితం అధోగతి పాలయిందన్న బాధ పరంధామయ్యని క్రుంగతీసింది అత్తవారిల్లు ఎలా వుంటుందో? భర్త యెలా వుంటాడో? ఎరుగకుండానే పార్వతి పసుపుకుంకుమలు విధాత దూరంచేశాడు అన్న చింత అహర్నిశలూ వేధించేది ఆడబిడ్డ వితంతువు అయిందన్న బాధ సుభద్రలో ఏకోశానా వుండేదికాదు పైగా సంతోషించేది శాశ్వతంగా తమ ఇంటిలోనే వుంటుందని! గ్రామంలో కాస్త సంపన్నులయినా ఆడపిల్లకి పునర్వివాహము చెయ్యటం మహాపాపంగా భావించేవారు ఎంత

వచ్చినా అలా వితంతువుగానే నాలుగుగోడల మధ్య వుంచేవారే గాని మరో వివాహం గురించి ఆలోచించేవారు కాదు. ఎక్కడయినా తెగించి అలాంటి వివాహాలు చేసిన కుటుంబాలను వెలివేసిన సంఘటనలూ లేకపోలేదు. రజస్వలానంతరం వీధి గుమ్మంలోకి వచ్చి నిలబడితే చాలు! ఘోర తప్పిదంగా భావించేవారూ ఉన్నారు. అలాంటివాడే పరంధామయ్య కూడా! చదువుకున్న కోడలు రావటం; బస్తీలో ఆడపిల్లలు కాలేజీకి వెళ్లటం; ఆధునికంగా ఇంట్లో కూడా మరికొన్ని మార్పులు రావటంతో పరంధామయ్యలోనూ చాలా మార్పు వచ్చింది. పార్వతి ముక్కుపచ్చలారని వయస్సులో వితంతువు కావటంతో ఆమె సమస్య జానకిని నిరంతరం ఆలోచింపచేసేది.



పరంధామయ్య ప్రోత్సాహంతో; గోపాలం పట్టుదలతో సెకండరీ స్కూలుని హైస్కూలుగా మార్చారు. చదువుకునే విద్యార్థులు అధిక సంఖ్యలోనే వుండేవారు. సంవత్సరం తిరిగేసరికి యెక్కువమంది టీచర్ని అపాయింట్‌చేసి క్రమశిక్షణతో మరింత అభివృద్ధి చేశారు. ఆ హైస్కూలు తెలుగు మాష్టారు సుబ్బయ్యగారంటే ఆ గ్రామస్తులకు గౌరవం; స్త్రీలకి పితృభావం ఏర్పడేది. గోపాలం పట్టుదలవల్ల జగన్నాథం పిల్లలకు ట్యూషన్ చెప్పటానికి రోజూ సాయంత్రం ఇంటికి వచ్చేవాడు. గ్రామ వ్యవహారాలలోపడి గోపాలం పుస్తకాలు తేవటం బాగా తగ్గించివేశాడు. ఇప్పుడా పని సుబ్బయ్య మాష్టారు వహించవలసివచ్చింది. వారానికి నాలుగు నవల్సు చొప్పున ఇస్తుండేవాడు. ఆయనకు భార్య పిల్లలు లేనందున వంట చేసుకునేవాడు. జానకి రోజూ ఉదయం పెరుగు పాలు; పెరటిలో పండించిన కూరలు పంపేది సుభద్రకు తప్ప ఆ గ్రామస్థులందరికీ జానకి ఆదర్శ స్త్రీమూర్తి. కోడలుగా ఆయింటిలో కాలు పెట్టటంవల్ల యింటి స్వరూపంతోపాటు గ్రామ స్వరూపంకూడా మారిపోయిందని సంతృప్తి వ్యక్తపర్చేవారు. అలాంటి జానకి నోటినుంచి పార్వతి విషయం బాధగా విన్న సుబ్బయ్య మాష్టారు మనసు ద్రవించిపోయింది. ఆయనకి వితంతు వివాహాల ఎడ ఎప్పుడూ మంచి భావం వుండేది. గాంధీగారి బోధనలతో ఖద్దరు కట్టి ప్రచారం చేసేవాడు; వినోబా ఆశయాలను తాను ఆచరించుతూ యితరులను కూడా ఆచరించమని బోధించేవాడు. వీరేశలింగంగారి అభిప్రాయాలను

గౌరవించుతూ ఎక్కడ పునర్వివాహాలు జరిగితే అక్కడికి వెళ్ళి వధూవరులను ఆశీర్వదించి వచ్చేవాడు. ఆ రోజుల్లో తానూ వితంతువునే వివాహం చేసుకున్నాడు. అదీ ఆయన దురదృష్టమే అన్నట్లుగా పదిహేను సంవత్సరాలు కాపురం చేసి కన్ను మూసింది. పిల్లలు కలుగకపోవటంవల్లగాని; భార్య పోయిందన్న దిగులుతోగాని; సగం వయస్సు అయిపోయిన తనకెందుకనిగాని ద్వితీయ వివాహం చేసుకోలేదు.

. పార్వతి వితంతువు అని విన్న తరువాత సుబ్బయ్య మాష్టారు ఆలోచనలన్నీ పార్వతికి మరలా వివాహం చేస్తే బాగుంటుందన్నదే ఆయన ఆలోచన! ఆ అభిప్రాయాన్నే ఆరు నెలల అనంతరం సమయం సందర్భం చూసి నెమ్మదిగా పరంధామయ్య దగ్గిర బైటపెట్టాడు. అందుకు ససేమిరా తను అంగీకరించనన్నాడు. మనసులోనే ఎన్నో అనుకునే పరంధామయ్య తన కూతురు విషయంలో వెనుకడుగే వేశాడు. పరంధామయ్య ఒప్పుకోనంత మాత్రాన సుబ్బయ్య మాష్టారు తన

ప్రయత్నం మానలేదు ఎవరూ లేనప్పుడు జానక్కి ఎవరెవరు వితంతు వివాహాలు చేసుకున్నది వారెంత సుఖంగా వున్నదీ వివరించి చెప్పి, చివరికి పార్వతికి పునర్వివాహం చేస్తే బాగుంటుందని సూచించాడు అందుకు జానకి కొంత సుముఖత వెల్లడించగానే సుబ్బయ్య మాష్టారు పరమానంద భరితుడైపోయాడు 'ఆలోచించి ఏ సంగతీ చెప్పితే అందుకు ఏర్పాటులు తాను ఎవరికీ తెలియనీయకుండా చేస్తా'నని చెప్పాడు సుబ్బయ్య మాష్టారు అంత భరోసాగా చెప్పుతుంటే జానక్కి ఏదో ఆశలాంటిది కనిపించింది తాను చొరవ చేయగలిగితే ఒక నిండు జీవితానికి సుఖ సంతోషాలే కాదు, సంఘంలో విలువయిన స్థానం పొందే అందుకు అర్హురాలు కావటానికి తోడ్పడినట్లు వుంటుందని భావించి అవసరం అయితే నేనే మీ యింటికి వస్తాను! అలాంటి ఆదర్శ భావాలు కల వ్యక్తి తారసపడితే అలాగే చేద్దామని మాట యిచ్చింది అందుకు కావలసిన హంగు, హంగామా అంతా ఊహించుకోసాగింది

పార్వతి ఎక్కువ టైం పుస్తకాలు చదవటంలో గడిపేది అలా మూడు సంవత్సరాలు గడిచేసరికి తన బాధని కొంచెమయినా మరువ గలిగింది కాని నవలల ప్రభావం ఆమెమీద బాగా పని చేశాయి నవలలోని కథానాయికా నాయకుల ప్రేమ సన్నివేశాలు, వాళ్ల ఆలింగన చుంబనాలు, ఆ సమయంలో వాళ్లు ఉపయోగించే భాషకి పార్వతిలో వయస్సు తెచ్చిన కోరికలు నాటిచుట్టూ అల్లుకుపోవటంతో తనను గురించి తాను నిశితంగా, నిదానంగా ఆలోచించుకునే అవకాశం కలిగించింది

"వితంతు వివాహాల గురించి నీ అభిప్రాయం ఏమిటని?"

పార్వతి వంటరిగా వున్నప్పుడు జానకి అడిగినప్పుడు చిరునవ్వే జవాబిచ్చేది జానకి తన ప్రయత్నం మాత్రం మానలేదు అప్పుడప్పుడు పార్వతి దగ్గిర చర్చగా తీసుకువచ్చేది మరో సంవత్సరం గడిచేసరికి సుభద్ర సూటీపోటీగా అనే మాటలు ఎక్కువయిపోయాయి వినేందుకు చాలా కఠినంగా వుండేవి తానేదో శనిగ్రహమై యింట్లో తిష్టవేసుకుని కూర్చున్నట్లుగా పెద్ద వదిన భావించటం పార్వతికి భరించటం చాలా కష్టమయిపోయింది

పెద్దకోడలి ధోరణి పరంధామయ్యకు కూడా చాలా బాధగా వుండేది అనా ఏంచెయ్యగలడు? ఆడపిల్ల వితంతువై జీవితాంతం ఈ యింటిలోనే వుండిపోతుందని బాధపడి తిట్టేవాళ్ల కేమని జవాబు చెప్పగలడు?? రోజు రోజుకీ ఆ యిల్లు రణరంగంగానే వుండేది కాని ప్రత్యర్థులతో పోట్లాడేందుకు ఎవరూ సిద్ధంగా వుండేవారు కాదు, అలా ఎప్పుడయినా పరంధామయ్యకి కోపం వస్తే జానకి వారించేది తెల్లవారటం ఆలస్యం! తోటికోడలి గొణుగుడు తిట్లు వినవలసివస్తుందని జానకి భయపడేది ఎవరూ సమాధానం చెప్పక పోయేసరికి మరింత కోపం వచ్చి నిరసనగా మాట్లాడేది సుభద్ర అసలు యిలా ఎంత కాలమని? అన్న ఆలోచన జానక్కి కలిగింది ఎలాగయినా ముందు మామగారిని వప్పించి ఆ తరువాత పార్వతిని వప్పించి సుబ్బయ్య మాష్టారి తోడ్పాటుతో ఎలాగయినా ఒకింటిదాన్ని చేసి ఈ చెరనుంచి పార్వతిని తప్పించాలన్న దృఢ అభిప్రాయం కలిగింది పరంధామయ్యతో జానకి మాట్లాడాలంటే పగలు ఎంత మాత్రం వీలవదు రాత్రిళ్లు మాత్రమే వీలవుతుంది అదికూడా ఆయన వరండా అరుగుమీద పట్టెమంచంమీద పడుకుంటాడు రాత్రిళ్లు త్రాగేటందుకు మంచినీళ్ల చెంబు మంచంక్రింద పెట్టటానికి పార్వతికి వీలయినప్పుడు పార్వతి వెళ్లేది, జానక్కి వీలయినప్పుడు జానకి వెళ్లేది అప్పుడే పక్కకూడా దులిపివేసేది రోజూకంటే ఆ రోజు కావాలనే జానకి మంచినీళ్ల చెంబు ఆలస్యంగా తీసుకెళ్లింది అందుకు కారణం కూడా లేకపోలేదు పార్వతి ఆ రాత్రి భోంచేయకుండా సుభద్ర అనే సూటీపోటీ మాటలకు ఏడుస్తూ తన గదిలో ముసుగుతన్ని మరీ పడుకున్నది జానకి యెంత ఓదార్చినా పార్వతి దుఃఖం తగ్గలేదు పార్వతి పరిస్థితి చూస్తుంటే జానక్కి మరీ బాధగా వుంటోంది జగన్నాథం యెప్పుడు చూసినా పొలం పనులతో పొలంలోనే వుంటాడు గోపాలం ఊరి వ్యవహారాలు, పంచాయితీ పనులతో యింటి విషయాలు పట్టించుకునే తీరిక ఇద్దరికీ లేకపోయేసరికి సుభద్ర నోటితొందర మరింత ఎక్కువయి పోయింది ఇద్దరి మధ్యా జానకి పని ఇరకాటంలో పడిపోయింది ఏమయితే అవనీ! మామగారిని యెలాగయినా వప్పించాలన్న పట్టుదల జానక్కి కలిగింది చివరికి మంచినీళ్ల చెంబు కావాలనే మంచం క్రింద చప్పుడుచేస్తూ పెట్టింది జానకి ఆ శబ్దానికి పడుకున్నవాడల్లా లేచి కూర్చుని పరంధామయ్య కళ్లు విప్పి దృష్టి ఆనక—

"ఎవరూ? పార్వతేనా?" అనడిగాడు

"కాదు మామయ్యా! నేను జానకిని మీరింకా నిద్రపోలేదూ?"

"నిద్రా? ఎలా పడుతుంది తల్లీ?"


"పార్వతి ఈ పూట భోంచెయ్యకుండ ఏడుస్తూ పడుకుంది ఎన్నివిధాల చెప్పినా వినటంలేదు మామయ్యా?"

"దాని బాధ ఏమిటో నాకు తెలుసమ్మా! తెలుసు! అసలే మెత్తని మనసు గలది బిడ్డ బ్రతుకు యిలా పసితనమందే వాడిపోయిందన్న బాధతో కుమిలిపోతుంటే సుభద్ర విసిరే బాణాలు లాంటి మాటలను వినలేకున్నాను నన్నయినా ఆ భగవంతుడు ఎత్తుకుపోలేదేమిటని ఏడుస్తున్నానమ్మా తల్లీ!" దాదాపు పరంధామయ్య కంఠం రుద్ధమయింది

"అక్క నోటితొందర మనిషని మీకూ తెలుసు! తెలిసినా బాధపడటం న్యాయంకాదు మామయ్యా!"

"పార్వతిని చూస్తుంటే నా ప్రాణం కడగంటిపోతున్నది కొడుకులు ఇద్దరు వున్నారంటే చెరొక దారి! ఒక్కగాని ఒక్క బిడ్డ యింత దురదృష్టవంతురాలు అవుతుందని అనుకోలేదమ్మా!"

"బాధపడి మీ ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారు పార్వతి దురదృష్టవంతురాలయినంత మాత్రాన మనం అదృష్టవంతురాలిని చేయకూడదా? అటు వాళ్లు యిచ్చింది మనం పసుపుకుంకుమక్రింద యిచ్చినది చాలా వున్నది ఆస్తి మూడుముళ్లూ పడ్డాయన్న మాటేగాని ఏ సుఖం ఎరుగనిది అలాంటి పార్వతిని యింకా



నాలుగుగోడలమధ్యా వుండటం నాకు నచ్చలేదు. పరిస్థితులకు నవం బానిసలం కానక్కరలేదండీ ? యెలాంటి గడ్డు పరిస్థితులనయినా చాకచక్యంతో యెదుర్కోవటంలోనే ముందుతరాలవారికి దారి చూపించినవాళ్ళం కాగలం !'' లౌక్యంగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది జానకి.

''అంటే ?'' అర్థంకాక ప్రశ్నించాడు పరంధామయ్య.

''మరలా పార్వతికి మంచి సంబంధం చూసి వివాహం చేస్తే సరిపోతుంది మామయ్యా !'' చాలా నెమ్మదిగా చెప్పింది.

ఆ మాట వినగానే అదిరిపడ్డాడు పరంధామయ్య. ''మరలా పార్వతికి వివాహం చేస్తే నేనీ గ్రామంలో తలయెత్తుకుని తిరగగలనా జానకీ ?'' తనను తాను తమాయించుకుని అడిగాడు.

''పార్వతిని ఈవిధంగానే జీవితాంతం కుమిలి కుళ్ళి కుళ్ళి ఏడవనిద్దాం మామయ్యా?'' కోపంగా జవాబిచ్చింది.

కోడలికి కోపం వచ్చిందని గ్రహించిన పరంధామయ్య కొంచెం తగ్గాడు. జానకి యింటి కోడలిగా వచ్చిన తరువాత యెన్ని మార్పులు ఇంటిలోనేకాదు; మనుష్యుల్లోనూ తీసుకువచ్చిందో తెలుసు. జానకి ఏది చేసినా దూరంగా ఆలోచించే చేస్తుందన్న నమ్మకం ఆయనకు వున్నది. చివరికి అన్నాడు—

''ఒక్కగానొక్క ఆడపిల్ల ! తల్లి లేకుండా పెంచి పెద్దచేశాను. నువ్వు ఈ యింటి కోడలిగా

రాగబంధం

వచ్చి ఆడబిడ్డను కన్నబిడ్డగా లాలించుతూవచ్చావు. ఎవరం ఏం చేసినా అదృష్టంలేక పార్వతి అలా బాధపడుతుంటే అనునిత్యం చూస్తూవుండటం నాకుమాత్రం సరదా అనుకున్నావా జానకీ ? నలుగురు పిల్లలతో సంతోషం సరదాగా భర్తతో కాపురం చేసుకోవలసిన బిడ్డ ఆ చీకటి గదిలో కుమిలిపోతుంటే చూడలేక నా ప్రాణం కడగంటి పోతున్నది. కాని ! ...''

''అంటే ? ... పార్వతికి మరలా వివాహం చెయ్యాలని మీకున్నది గాని లోకులు ఏమను కుంటారో అన్న భయం మిమ్మలను అడుగు ముందుకు వేయనీయటంలేదు. అంతేకదు మామయ్యా ?''

''నువ్వన్నది నిజమేనమ్మా ! సంఘ భయం ఒకటున్నదిగా ? అదీగాక మనం పరువు ప్రతిష్టలు గల కుటుంబంలోని వాళ్ళం. ఇప్పటి వరకూ ఎవరితోనూ వేలుపెట్టి చూపించుకోకుండా బ్రతుకుతున్నాం. ఇవ్వాళ్టితో దాన్ని తుడిచి వేసుకోలేం ఒక్కసారే !''

''పిచ్చిమామయ్యా ! సంఘమట ! యెక్కడున్నదీ సంఘం ? మనమందరం కలిసిందే సంఘం ! ఇవ్వాళ పార్వతి ఆ చీకటి గదిలో కూర్చుని కుమిలిపోతుంటే ఈ సంఘం వచ్చి ఏమయినా ఓదార్చుతున్నదా ? చెయ్యాతనిచ్చి ముందుకు నడిపించుతున్నదా ? మనం భయపడి కూర్చున్నంతకాలం ఈ సంఘం మనలను భయపెడుతునే వుంటుంది. నేను కోరేదల్లా పార్వతి సుఖపడటం ! నేనేది చేసినా పార్వతి భవిష్యత్తుకోసమని మంచికోసమేనని మీరు అనుకుంటే చాలు ! నేనేదయినా చేయగలను !'' ఆవేశంగా అంది జానకి.

''అబ్బాయిలు యిద్దరున్నారు. వాళ్ళ అభిప్రాయం ఎలా వున్నదో ? ఈ విషయం వారికి అంగీకారమయితే వివాహం చెయ్యటం మంచిదమ్మా !''

''కొడుకులేమీ పట్టించుకోవటంలేదని మీరిప్పుడేగా అన్నారు? ద్వితీయ వివాహ విషయంలో మీరు కొడుకు లిద్దరితో సంప్రదించితే యింటి గుట్టు కాస్తా రచ్చకెక్కించటం అవుతుంది. మీరూ నేనూ ఒక నిశ్చయానికి రాగలిగిననాడు పార్వతి వివాహ సమస్య తేలిగ్గా పరిష్కారమవుతుంది. మీకు యిష్టమయితే ? నేనేది చేసినా పార్వతికి మేలే చేస్తానని మీరు విశ్వసించితే ఆ విషయాన్ని నాకు వదిలేయండి. విషయాలన్నీ మా దూరపు బంధువు, బాబాయి అయిన సుబ్బయ్య మాష్టారితో నేను చక్కబెర్చుతాను. మీరు సరేనంటే ? ?''

''నువ్విన్ని విధాల ధైర్యం చెప్పుతుంటే కాదనలేకపోతున్నాను తల్లీ ?''

''మీకు పార్వతి ఒకటి నేనొకటీ కాదని మనస్ఫూర్తిగా అనిపించితేనేగాని ఏ పనియినా ధైర్యంగ చేయగలుగుతాను మామయ్యా !''

''జానికమ్మా ! నన్నింకా శంకించుతున్నావా ?

విదే బాధ్యత అన్నావు కాబట్టి అలాగే ఈ కార్యాన్ని పూర్తిచేసి నా కడుపుకోత తగ్గించు తల్లీ ? నా బిడ్డ ఈ నరకంలో మరొక్క క్షణం వుండ లేదు ఇలాగే యింకొంత కాలం వుంటే బలవం తంగా ప్రాణాలు తీసుకుంటుంది నేనా అశక్తుడ నయిపోయాను కొడుకుల పెత్తనం వచ్చింది కాళ్ళూ చేతులు విరిగిపోయినవాడిలాగా అయిపోయింది నా బ్రతుకు !'' పరంధామయ్య చివరి మాటను రుద్ధకంఠంతో అని పైపంచెతో కళ్ళు వత్తుకుంటుంటే జానకి మనసు విలవిల లాడిపోయింది సింహద్వారంలో నిలబడి నౌకర్లను కేకలు వేయటంనుంచి పరంధామయ్య వీధి అరుగు మీద నిలబడితే కాజోడు వేసుకుని మరే కులస్థుడూ ఆ వీధిన నడవటానికి వీలుండేది కాదు దానధర్మాలకి పెట్టింది పేరయినా, తప్పు చేసినవాడిని శిక్షించటంలో కూడా కఠినత్వంతో వుండేవారు గ్రామ పెద్దగా గ్రామంలో ఏ తగూవచ్చినా తీర్చవలసింది పరంధామయ్యే ! తరాలు మారటం అంటే యిదే! పరంధామయ్య గారి పెత్తనమంతా కొడుకులు ఒకింటివాళ్ళు అవటంతోనే స్వాధీనం చేసుకున్నారు కొడుకులకు ఏదయినా చెప్పవస్తే 'నీకు తెలియదులే నాన్నా!' అనటం మొదలుపెట్టి చివరికి వారిష్టప్రకారం చేసుకునేవారు ఇనప్పెట్టి తాళాలు మాత్రం తండ్రి దగ్గిరే వుంచేవారు డబ్బుతో అవసరపడే ప్రతీదీ అన్నదమ్ములిద్దరూ సంప్రదించుకుని యిద్దరూ కలిసే తీసుకుని ఆయా పనులకు ఖర్చు పెట్టేవారు ఉమ్మడి సంసారంలో పేచీలు రాకుండా అన్నదమ్ములిద్దరూ జాగ్రత్త పడేవారు

జానకి మాత్రం మామగారిని అత్యంత శ్రద్ధతో చూసుకుంటుంది అలాంటి మామగారు కన్నీరుంచటంతో బాధపడిన జానకి మరింత దగ్గిరగా నిలబడి అంది —

''నేను వున్నంతకాలం మీకే లోటూ రాకుండా చూసుకునే బాధ్యత నాది మామయ్యా! అలాగే పార్వతి విషయంలో కూడా ! మీరు దేనికీ బాధపడవద్దు నిశ్చింతగా వుండండి !''

''అలాగేనమ్మా ! అలాగే !'' కళ్ళు తుడుచుకుని అన్నాడు

నిజమే ! మామగారు యింత బాధపడు తున్నారంటే అర్థం వున్నది పార్వతి బాధతో అన్నం మానివేసింది ఇలా ఎంతకాలమని మానగలదు ? తనమీద తనకే విరక్తి చెందిననాడు ప్రాణాలుకూడా తీసుకుంటుంది సాధ్యమయినంత తొందరలో పార్వతిని ఒకింటి దాన్నిగా చేసేస్తే ? అవునూ ? ఎలా చెయ్యాలి ? ఏ విధంగా చెయ్యాలి ? బాబాయ్ తనకి అండగానే వుంటాడు అన్ని విషయాలకీను ఈ విషయంలోకూడా తనకి తోడ్పడుతాడు !

వీధి వాకిట్లో కిర్రుచెప్పుల చప్పుడు కావటంతో తొందరగా తన గదిలోకి వచ్చేసింది జానకి

జగన్నాథం వీధి తలుపులు దగ్గిరకు చేర్లవేసి లోపలకి వచ్చి తన గదిలోకి వెళ్ళిపోయాడు

జగన్నాథాన్ని చూడగానే జానక్కి యెన్నో

రాగబంధం

గుర్తువచ్చాయి మామగారిని నిశ్చింతంగా వుండమని చెప్పిందేగాని బావగారిని భర్తని తోటికోడలిని ఈ పెళ్ళి విషయంలో ఏమని చెప్పి నప్పించడం ? వాళ్ళసలే మొరటు మనుష్యులు ! తనని అర్థంచేసుకోరు తన ఆశయం మంచిదేగాని, అది నెరవేరే వుపాయం ఏమిటన్నది జానక్కి ఎంతకీ తెగని ప్రశ్న !

అలా మరో నాలుగురోజులు ఆలోచనలతోనే గడిపింది గాని పరిష్కారమార్గం మాత్రం కనిపించలేదు చివరికి ఒకరోజు భర్తని అడిగింది జానకి

''పార్వతికి ద్వితీయ వివాహం చేస్తే బాగుంటుంది అలా యిప్పుడు చాలామంది చేసుకుంటున్నారు ఇందులో తప్పేమున్నది ?''

''ఏమిటీ ? పార్వతికి మరో వివాహమా ? నువ్వేనా అంటున్నది ?'' గోపాలం బుసలు కొడుతూ లేచాడు భార్యమీద

''పెద్ద పెద్ద ఇళ్ళల్లోనే చేస్తున్నారు అలా చెయ్యటం తప్పని అనుకోవటం లేదసలు !''

''అయితే ఏమంటావ్ ?'' తీక్షణంగా భార్య ముఖంవంక చూశాడు

''పార్వతి జీవచ్ఛవంలా ఆ గదిలోపడి అలా కుమిలిపోతుంటే చూడలేకున్నాను ఇలా మీదగ్గిరకూ రాలేకున్నాను !''

''ఎక్కడో ? యెవరో అప్రాచ్యులు పని చేశారని మనమూ చేయటమా ? అలా చేసి ఈ గ్రామంలో తలయెత్తుకు తిరగగలమా ? అంతో యింతో పరువుగలవాళ్ళం అదికూడా పోగొట్టుకోమంటావా ?''

గోపాలం తీక్షణంగా చూస్తుంటే జానక్కి విపరీతమయిన కోపం వచ్చింది

''సమాజమంటే ఏమిటి ? పరువు ప్రతిష్ట అంటే ఏమిటి ? అవి మన ఒక్కరికేనా వున్నవి ? ఈ గ్రామంలో మరెవ్వరికీ లేవా ? పరువంటె పరువు ? ఈ కొంపలో ఎవరిని కదిపినా యిదే పాఠం వల్లించటం తప్పితే ముందు ఆలోచన బొత్తిగా లేదు కోపాలు మాత్రం ముక్కు చివర్లనే వుంటుంది !'' అంది విసుగ్గా !

''వాగు చాలే ! నీ వాగుడింక కట్టిపెట్టు ! ఎవరయినా వింటే నవ్వుతారు నీ తెలివితేటలు నీ దగ్గిరే వుంచుకోగాని కాస్త ఆ నవల్లు చదవటం తగ్గించితేనేగాని నీ ఉపన్యాసధోరణి తగ్గదు పిచ్చి పిచ్చి ఆలోచనలు మాను !''

''నవల్లు చదివితే విజ్ఞానం ఎక్కువ అవుతుందిగాని అజ్ఞానవంతులుగా మాత్రం చేయదు అని గట్టిగా చెప్పగలను మనం అసలు విషయం వది మరో విషయంలోకి వెళ్ళి వాదులాడుకోవటం దేనికిగాని ముందు ఈ విషయం చెప్పండి ! పార్వతిని ఏం చేద్దాం ??''

''మరలా అదే మాటా ?? యిదేమీ నవలా ప్రపంచం కాదు జానకీ ?''

''మీరూ అప్పుడప్పుడూ చదువుతారుగా ! మీరూ ఊహల్లోనే జీవించుతున్నారా ? ''

భార్యనుంచి జవాబు ఈ విధంగా వస్తుందని అనుకోని గోపాలం బిత్తరపోయాడు పార్వతి వివాహం చెయ్యాలన్న పట్టుదల జానక్కి ఎందుకు కలిగిందో అర్థం కాలేదు అంత తేలికగా జానకి ఏ విషయం గురించి అంచనా వేసుకోలేదు అలా వేసిందంటే దానికి బలమయిన కారణం వున్నది భర్త మౌనం వహించటంతో తిరిగి జానకి అంది —

''నాకు జవాబు కావాలి !''

ముందు తడుముకున్నాడు భార్య మాటల్లోని తీక్షణతకు తనను తాను తమాయించుకుని చిన్నగా నవ్వుతూ జానకిని తన పక్కలో కూర్చో పెట్టుకుని మొదలుపెట్టాడు

''పార్వతికి ఏం లోటు వచ్చిందని యిప్పుడు ?? మళ్ళా వివాహం చెయ్యాలను కోవటంలో నీ ఉద్దేశ్యం ఏమిటి ?? పసుపు కుంకుమ క్రింద మనం యిచ్చిన భూమి డబ్బు బంగారం వుండనేవున్నది కావాలంటే యింకా భూమి పార్వతి పేర రిజిష్టర్ చేసియిద్దాం అంతేగాని రెండవ పెళ్ళి చేసి అప్రతిష్టపాలు కాలేము !'' అన్నాడు కోపంగా !

''మీరింకా మూర్ఖత్వంలోనే వున్నారు మనిషికి తిండీ బట్టా ?? జమిందారీ హోదా ! ఆస్తిపాస్తులు తప్పితే జీవితానికి యిక అవసరం ఏమీ లేదా ? ఇంటి ఆడబడుచు అలా ఉసూరు మంటూ వెలుగుని చూడలేక చీకటి గదిలో పడి కుమిలిపోతుంటే చూస్తూ ఎలా వూరుకునేది ??''

''చూస్తూ వూరుకోకపోతే యిద్దరూ గంగలోపడి చావండి ! అంతేగాని మరలా వివాహం చెయ్యటానికి మాత్రం నా కంఠంలో ప్రాణం వుండగా అంగీకరించను!'' కటువుగా జవాబిచ్చాడు

''అంతేనంటారా ? '' పట్టు విడవలేక, ఆశను చంపుకోలేక అడిగింది

''అసలు ఈ బుద్ధి నీకు పుట్టిందా ?? దానికి పుట్టిందా ? ''

''ఎవరికి పుట్టినా ఒక్కటేనండీ ? సరే ! యిప్పుడు అసలు విషయంలోకి వద్దాం పార్వతి ఎవరిదగ్గిర వుంటుంది ?? మామగారు ఉన్నంత కాలం కలిసివుంటాం తరువాతనయినా వేరుపోక తప్పదు మీ అన్నదమ్ములు మీ అన్నయ్య వదినా తమ దగ్గిర పార్వతిని వుంచుకుంటారన్న నమ్మకం లేదు మనం కావాలని దగ్గిర వుంచుకున్నా పార్వతి ఆస్తి కోసం అన్న లోకోపనింద నేను భరించలేను ఇవ్వాళా రేపూ నేను బాగా చూసినా మూడవనాటికి నాకేమి బుద్ధి మారుతుందో చెప్పలేను పార్వతిని వేరింటి కాపురం పెట్టించి పగలు రాత్రిళ్ళు ఆమెకు కాపలా కాయటానికి ఎంత కాలమని కనిపెట్టుకుని వుండగలరు ? ఒక రోజుకి కాకపోయినా మరోక రోజుకయినా మీకు విసుగుపుట్టదా ? ''

''ఎలాగయినా మా బాధ మేము పడతాము గాని, రెండవ పెళ్ళి జరగటం అసంభవం మరోసారి ఈ సంగతి నా దగ్గిర ఎత్తావంటే నీ మర్యాద దక్కదు ! ''

భర్త సమాధానం విన్న జానక్కి కోపం, అంతులేని అసహ్యం కలిగాయి [ఇంకావుంది]



విజయమాధవి కంబైన్స్ చిత్రంలో అక్కినేని, జయచిత్ర

'సింహస్వప్నం'లో కార్తీక

హాలీవుడ్ స్వర్ణయుగం మీద నిర్మిస్తున్న

హాలీవుడ్!

అందులోను 1930 – 1940 మధ్య వైభవంగా గడచిన పది సంవత్సరాల 'స్వర్ణయుగం' అప్పటి సినిమాలు అందులోని తారలు–వాళ్ల గొప్పతనం–వాళ్ల వింత కథలు – వీటి గురించి చెప్పుకుంటేనే పులకింతలు కలుగుతాయి...

ఇవాళ ఆ హాలీవుడ్ లేదు. అలనాటి చిత్రాలున్నాయి! 40 సం.లు వయస్సు పైబడ్డ వాళ్లు వాటిని చూసి యెలాగూ పరమానందాన్ని పొందుతారు గాని – ఏూ మహా వేగంలో – పైల పచ్చీసు వయసులో 'ఝూ'మ్మని కొట్టుకుపోతున్న కుర్రకారు కూడా వీటిని చూసి చకితులై పోతున్నారు–తాదాత్మ్యం చెంది చూస్తున్నారు... ఆ పాత గుబాళింపులు–మధురిమలు అట్లాంటివి!

''ఆర్థర్ నైట్'' గారు మంచి సినిమా విమర్శకుడు – వృత్తిలో అధ్యాపకుడు – ఆయన తన విద్యార్థుల బృందానికి 1930 నాటి సున్నితమైన బయస్కోపులు కొన్ని చూపించాడు. థియేటర్ బయటికి వస్తూన్న యువతి ఒకామె... కన్నీళ్లు వొత్తుకోడం అతను గమనించాడు – ఒక యువకుడు ''యిట్లాంటి సినిమాలు యిప్పుడు తియ్యరేమిటండీ'' అంటూ బాధా, కోపం వెలిబుచ్చాడు...

అందుకనే యీమధ్య హాలీవుడ్‌లో పాత సినిమాలను మళ్లీ తియ్యడం – పాత సినిమాలలో ''మరుపురాని మధుర స్మృతులుగా మిగిలిపోయిన తారామణుల విచిత్ర గాథలను విలిన చిత్రాలుగా మల్చడం – అవి గల్లాపెట్టె దగ్గర 'సంచలన చిత్రాలు'గా మారిపోడం జరుగుతున్నది.

టెలివిషన్ కూడా వెండి తెరలాగే అలనాటి 'చిత్ర మధురిమ'లను తన చిత్రాలకు కథావస్తువుగా యెంచుకుంటున్నది!

''సన్‌సెట్ బూల్‌వార్డ్''

'సన్‌సెట్ బూల్‌వార్డ్' 1930 నాటి హాలీవుడ్ స్వర్ణయుగంలో – తారాపథాన శోభాయమానంగా వెలిగి వెలసిపోయి గతానేక మధుర స్మృతులలో జీవిస్తూ – తిరిగిరాని ఆ తియ్యని రోజులు మళ్లీ వస్తాయేమోనని చూసే ఒక (మాజీ) అందాల తార దయనీయమైన కథ!

ఒక సీనులో : ఆ వృద్ధ అందాల తార – తన పిన్నవయస్కుడైన ప్రియునితో – ఒక పురాతన శిథిల భవనంలాగ వున్న తన యింటి హాలులో కూర్చుని – పాత బయస్కోపులను కేవలం మూకీ చిత్రాలను చూస్తూంటూంది.

ఒక దశలో ఆమె ఆవేశభరితయై చివ్వున లేస్తుంది ... తెరమీద కదులాడే అందాల మొహాలను చూసే ఈమె మొహం మీద ''ప్రొజెక్టర్'' లోని 'దీప' కాంతి ప్రతిఫలించి – ఈమె మొహం కూడా రాగరంజితమైనట్లుంటుంది...

''ఒహ్హో! ... ఇంకా ఇప్పటికీ ఆ మొహాలు చూడు ... యింకా ఎంతో అందంగా వున్నాయి...



'ప్రయాణంలో పదనిసలు'లో ఒక దృశ్యం

1930 నాటి ''సన్‌సెట్ బులెవార్డ్'' చిత్రంలో

టాకీ - టాకీ

★ సారథీ స్టూడియోస్ త్వరలో నిర్మించబోయే సాంఘిక చిత్రానికి త్రిపురనేని, మహారథి రచన చేయడానికి, హోటల్ సరోవర్‌లో మకాం పెట్టారు.

★ శ్రీమతి విజయనిర్మల దర్శకత్వంలో రూపొందనున్న "సంఘం చెక్కిన శిల్పాలు" వర్ణచిత్రంలో కృష్ణ... విజయనిర్మల ముఖ్య పాత్రలను పోషించగలరని, డాక్టర్ నారాయణరెడ్డి వ్రాసిన ఆరు పాటలకు, రమేష్‌నాయుడు స్వరాలు సమకూర్చడం మదరాసులో జరిగిందని తెలుస్తూంది.

★ రాజ్యం పిక్చర్స్ రంగుల్లో నిర్మించబోయే పౌరాణిక చిత్రం "ద్రౌపది"లో అగ్రనటి వాణిశ్రీ టైటిల్ పాత్రను పోషించగలదని, కమలాకర కామేశ్వరరావు దర్శకత్వం నిర్వహించగలరని తెలిసింది. శ్రీధరరావు... లక్ష్మీరాజ్యం నిర్మాతలు.

★ శ్రీ రామానాయుడుగారు పలువురు నాయకులతో భారీ స్కేల్ వర్ణచిత్రాన్ని, కొత్త సంవత్సరంలో ప్రారంభించగలరని తెలిసింది. ఎవరా నాయకులు? వివిధ భాషా చిత్ర నాయకులా? తెలుగు చిత్ర నాయకులా! అదే సస్పెన్స్. ➔



'భలే అల్లుడు'లో అల్లు రామలింగయ్య, శారద

కొత్త హాలీవుడ్ సంచలన చిత్రాలు!



తొడుగుతున్న దృశ్యం. ఈ నటుని 1976 లో రాడ్‌స్టీగర్‌తో మళ్ళీ తీశారు.

అవును ... ఆ మొహాలే మాకు అందాలు ... అవే మాకు పదివేలు..." అంటూ ఆమె 'డ్రమటిక్'గా తన చూపుడు వ్రేలుతో చూపెట్టి ఒక దృశ్యం ప్రేక్షకులను కదిలించివేసింది...

ఈ సినిమాలో "గ్లోరియా స్వాన్‌సన్" మాజీ హాలీవుడ్ తారగాను ఆమె 'చెలికాని'గా విలియమ్ హోల్డన్‌లు అద్భుతంగా పాత్రలలో జీవించారని అన్నారెందరో...

గ్లోరియా స్వాన్‌సన్ అంటుంది "మాకప్పుడు డైలాగులు లేవు ... నటన వుంది ... కాని ఇవాళ డైలాగులు – కనిపెట్టినవాడిని అనాలి..." అని ఎకసక్కెంగా. అవును ఇంకొన్ని అడుగులు వెడల్పైన వెండితెర మీద బంగారు 'తార'ల్లాగా వెలిగిన వీళ్ల 'నటన'ను 'అందాన్ని' అవి ఇచ్చే ఆనందాన్ని ఈ తరం ప్రేక్షకులు పొగొట్టుకున్నారు.

అందుకనే పాత సినిమాలకు కొత్త చిత్రీకరణలు! అప్పటి 'తారల' కథలకు "భారీ నిర్మాణం" ఇవాళ ముమ్మరంగా వుంది!

ఉదాహరణకి క్లార్క్‌గేబుల్ అప్పుడు 'రాజా' వెలుగు వెలిగిన హీరో. కెరోల్‌లాంబర్డ్ అతని హీరోయిన్! నిజ జీవితంలో ఆ యిద్దరూ 'దంపతులు' తెరమీద అద్భుతమైన 'జంట' ఆ యిద్దరి ప్రేమ కథలే "గేబుల్ అండ్ లాంబర్డ్" అన్న చిత్ర కథాఖండం!

ఈ కొత్త సినిమాలో 'క్లార్క్'గా కొత్త నటుడు "జేమ్స్‌బ్రాలిన్" "కెరోల్‌గా" కొత్త తారామణి "జిల్‌క్లేబర్గ్"లు నటించారు... ➔



పాత చిత్రాలను ఆధారంగా తీసిన ''నట్సివాన్స్ ట్రావెల్స్'' లో చక్కని సామాజిక విమర్శకూడా వుంది. అట్లాగే ఈ విజయచిత్ర పరంపరలో ''ది డే ఆఫ్ ది లోకస్ట్'' ''ది వైల్డ్ పార్టీ''లు గొప్ప ఆదరణ పొందాయి.

మెల్‌బ్రూక్ తీసిన ''సైలెంట్ మూవీ'' నిజంగా మూకీ చిత్రమే! అందులో ఒకే ఒక్క డైలాగుంది. పాత హాలీవుడ్ 'వాసనలు', 'కళ' అంతా ఈ చిత్రం — పులకింపజేసే నేపధ్య సంగీత ధ్వనుల సాయంతో పుణికిపుచ్చుకుని - మరీ రాణించింది!

1974 లో హాలీవుడ్ పాత చిత్రాల కదంబ చిత్రం 'దట్స్ యెంటర్‌టెయిన్‌మెంట్'' వచ్చి

హాలీవుడ్... చిత్రాలు

ప్రేక్షక హృదయాలను దోచుకుంది. మళ్లీ యీ మధ్య తీసిన ''దట్స్ యెంటర్‌టైన్‌మెంట్ 2'' అన్న ద్వితీయార్థ చిత్రం సంగీత వినోదభరిత చిత్ర భాగాలను కూడా ఏర్చి కూర్చుకొని ఇంకా 'మనోహరంగా' తయారైంది! ఎమ్. జి. ఎమ్. వారి పాత కళాఖండాల నుంచి అద్భుతమైన భాగాలు యిందులో పొందుపరిచారు. మహా తారలు జీన్‌కెల్లీ; ఫ్రెడ్ ఆస్టెయిర్; మార్క్స్ బ్రదర్స్; మారీ డ్రెస్లెర్; స్పెన్సర్ ట్రేసీ; కాథరీన్ హెప్‌బర్న్ లాంటి వారంతా యిందులో [ప్ర]దర్శన మిస్తారు.

ఇప్పటి గొప్పతారలు, నిర్మాతలు దర్శకులు అప్పటి తారల వేషాలు తిరిగి వేయడానికి,

← 'చిల్లర కొట్టు చిట్టెమ్మ'

ఆ గడచిపోయిన వైభవాన్ని, తెర కెక్కించడానికి తమ తపస్సు ధారపోస్తున్నారు.

టెలివిషన్ మీద

టెలివిషన్ ఇందుకు తీసిపోలేదు! ''ఫిట్జ్ గెరాల్డ్ ఇన్ హాలీవుడ్'' అన్న ''టెలి చిత్రం''లో జౌసన్ మిల్లర్ ''ఫిట్జ్ గెరాల్డ్'' వేషం వేశాడు. అతని భార్య ''జెల్డా''గా ''ట్యూస్‌డే వెల్డ్'' నటించింది. ఈ చిత్రంలో ప్రఖ్యాత సినిమా కాలమిస్టు షీలాగ్రాహమ్ వేషాన్ని జూలియాఫాస్టర్ కట్టింది — షీలాగ్రాహమ్‌కి ఫిట్జ్ గెరాల్డ్‌కి చివరి దశలో చిన్న ప్రణయ గాథ వుంది!

ఇంకా చలనచిత్రాలుగా తయారవుతున్న హాలీవుడ్ కథలెన్నో వున్నాయి.

క్రయిమ్‌ఫిక్షన్ (నేరం), సైన్సుఫిక్షన్ (విజ్ఞానం) వీటిమధ్య సతమతమైపోతున్న అమెరికన్ ప్రేక్షకులకు యీ పాత చిత్రాల సరికొత్తవిగా, కళాత్మకంగా కనపడుతున్నాయి.

డబ్ల్యు. సి. ఫీల్డ్స్, మే వెస్ట్, పాల్‌మునీ, ఎర్రోల్‌ఫ్లిన్ — చివరికు మారిలిన్ మన్రో దాకా అలనాటి అపురూప తారలంతా తిరిగి యిప్పటి 'తారల' రూపకల్పనలో వెండి తెరమీదకు అవతరిస్తున్నారు!

ఈ ''హాలీవుడ్ పిచ్చి'' — విపరీతంగా జనాన్ని ఆకర్షిస్తుందని సినిమా నిర్మాతలు, నిపుణులు నమ్ముతున్నారు... కొందరు మాత్రం ''యెన్నాళ్లుంటుంది? ఎంత వుంటుంది?'' అని అనుమానిస్తున్నారు.

అమెరికా ''మోషన్ పిక్చర్ అసోసియేషను'' అధ్యక్షుడు జాక్‌వాలెంటి మాత్రం యిలా అభిప్రాయ పడుతున్నారు. ''మళ్లీ సినిమాలకి రోజులొచ్చాయి. ఇవి జనాన్ని పెద్దపెట్టున ఆకర్షిస్తున్నాయి. వాళ్లకు వాళ్ల జీవితంలోకి తొంగిచూసే 'కాంతి' లాంటిది కావాలి. పాతకాలపు ''పాత''ల మనోజ్ఞత వాటి శీలసంపదలోని వైవిధ్యం దీన్ని వాళ్లకు యివ్వగలుగుతున్నాయి! జనానికి బ్రహ్మాండమైన హీరోలు - జీవితంలో అనుసరించదగ్గవారు ప్రేక్షకులకి కావాలి - సినిమా తారలు కనీసం ఆ పెద్ద హీరోలను వేషాలు వేసైనా చూపించగలరు''—

''పాత హాలీవుడ్'' మీద యిప్పటి హాలీవుడ్ కొంత జాగ్రత్తగానే ''పణం'' ఒడ్డుతున్నది. ఎందుకంటే నిర్మాణ వ్యయం యివాళ చాలా ఎక్కువ... అయితే కళాఖండానికి పైకం రాదు - పైకం యిూరగొప్ప చిత్రమే పేరు ప్రఖ్యాతులన్నీ దోచుకుంటూంది! కాని ''కళాత్మకం పణాత్మకం'' అయిన అరుదైన చిత్రాలే అసలైన 'హిట్' చిత్రాలు!!

[ఎడ్గార్ హెచ్. డిలిస్పెన్ వ్యాసం ఆధారంగా ★ ★ ★]



ఆగస్టు 12న పుట్టిన వర్ధమాన నటి మాధవి

మాధవికి మంచి రోజులు

తెలుగు సినిమా రంగానికి వచ్చిన మరో భవిష్యత్తు తార మాధవి. ప్రముఖ దర్శకులు దాసరి విజయలక్ష్మిని మాధవిగా మార్చారు, ''తూర్పు...పడమర'' చిత్రం కోసం. అప్పుడు ఆంధ్ర సచిత్ర వార పత్రికలో మాధవికి ఉజ్వల భవిష్యత్తు వుందని వ్రాశాడు యీ విలేఖరి.

ఇప్పుడామె మరిన్ని చిత్రాలలో నటించబోతున్నట్టు తెలిసింది. ఇటీవల తన ''పుట్టిన రోజు''ను స్థానిక పామ్‌గ్రోవ్‌లో వైభవంగా జరుపుకుంది.

మాధవి కథానాయికగా నటించిన ''ఊరుమ్మడి బ్రతుకులు'' చిత్రానికి అవార్డు వచ్చింది. కాబట్టి, మాధవిని అవార్డు నటి అనవచ్చు.

''విజయ... మాధవీ పిక్చర్స్‌వారి వర్ణచిత్రం, విజయలక్ష్మి మూవీక్రియేషన్స్, టి. గోపాలకృష్ణ రూపొందించే బంగారు బాట... కాలం చెప్పిన కథ'' చిత్రాలలో మాధవి ప్రాధాన్యత వున్న పాత్రను పోషిస్తూంది.

బాలచందర్ చిత్ర నాయిక ?

''అంతులేని కథ'' చిత్రాన్ని నిర్మించిన నిర్మాత శ్రీ అరంగణ్ణల్ తలపెట్టిన రెండో చిత్రంలో నాయికగా నటించే బంగారు అవకాశం మాధవికి వచ్చింది.

బాలచందర్ వంటి గ్రేట్ డైరెక్టర్ దగ్గర పనిచేసే అవకాశం అందరికీ లభించేది కాదు. కోరివచ్చిన వరలక్ష్మిని మాధవి ఆనందంతో అంగీకరించింది... ఆమె నటజీవితం శోభాయమానం అవుతుంది.

బాలచందర్‌గారి దర్శకత్వంలో నాయికగా నటించడం... మాధవి అంతస్తును పెంచుతుంది.

''దాసరి... బాపు... మధుసూదనరావు... తాతినేని రామారావు'' వంటి ప్రముఖుల చిత్రాలలో నటించిన మాధవికి బాలచందర్‌గారి చిత్రం రావడం... ఆమెకు మరింత గౌరవాన్ని తెచ్చిపెడుతుంది.



'నాయుడు బావ'లో
విజయలక్ష్మి, జయసుధ, శోభన్‌బాబు

టాకీ - టాకీ

★ జగపతి అధినేత శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్‌గారు ''నటరత్న... నటసామ్రాట్''గార్లతో నిర్మించనున్న స్కోప్ వర్ణచిత్రానికి లొకేషన్ ఎంపిక చేసే నిమిత్తం ఆగస్టు చివరి వారంలో కలకత్తా వెళ్ళినట్టు తెలిసింది.

★ ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ నిర్మాత శ్రీ ఎ. వి. సుబ్బారావుగారు కథల నిర్ణయం నిమిత్తం, కలకత్తా వెళ్ళారు. అక్కినేని... సత్యగాత్మగారి కలయికలో కొత్త సంవత్సరంలో పి. ఎ. పి. చిత్రం ప్రారంభమవుతుంది.

★ కలర్ చిత్రాలపట్ల ప్రజలు ఎక్కువ ఆసక్తిని కనపరుస్తారు అనేది ప్రచారం నిజం కాదని ''ఇదెక్కడి న్యాయం...చిలకమ్మ చెప్పింది... ఓ మనిషీ తిరిగి చూడు'' చిత్రాలు నిరూపించాయి.

★ అజయ్ ఆర్ట్స్‌కు (జైహింద్ సత్యం) అక్కినేనిగారు డిశంబర్ నుంచి కాల్‌షీట్లు యిచ్చారు. తాతినేని రామారావు దర్శకుడు.

★ ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి ''సూర్య చంద్రులు'' అక్టోబర్‌లో జరిగే షెడ్యూలుతో పూర్తవుతుంది. తమిళ రచయిత గుహనాథన్ దర్శకుడు. విజయనిర్మల నాయిక.

నాయికగా ప్రవేశించిన శుభ

నాయికగా పరిశ్రమలో ప్రవేశించి ఆ తర్వాత క్యారక్టర్ యాక్టరు వరయానని 'మొరటోడు' చిత్రంలో నటిస్తున్న కుమారి శుభ చెప్పింది. కీర్తిశేషులు వేదాంతం రాఘవయ్యగారి కుమార్తె శుభ బి. ఎస్ సి. వరకు చదివింది. సినిమాలలో ఆమె చేరడం రాఘవయ్యగారికి ఇష్టంగా వుండేది కాదట. ఒక కుమార్తె అయినా సినిమాలలో ప్రవేశిస్తే బాగుంటుందని ఆమె తల్లి సూర్యప్రభ అభిప్రాయపడినారట.

ఏలాయితేనేం ఆమె ఫోటో చూసిన తర్వాత తండ్రి ఆమెకు అనుమతి యిచ్చారట. కుమారి శుభ నటించిన మొదటి చిత్రం "పట్టిక్కాడ పట్టణమా" అనే తమిళ చిత్రం.

"చాలామంది తారలు చిన్న చిన్న పాత్రలలో నటించి, ఆ తర్వాత హీరోయిన్లవుతారు. కాని నా విషయంలో అందుకు భిన్నంగా జరిగింది. 'కొడుకు-కోడలు' చిత్రంలో శ్రీ కృష్ణ ప్రక్కన హీరోయిన్‌గా తొలుత నటించాను. ఆ తర్వాత అన్నీ కారక్టర్ పాత్రలే వస్తున్నాయి." అని ఆమె చాలా ఉల్లాసంగా చెప్పారు విజయవాడలో నేను కలుసుకొన్నప్పుడు.

"ప్రేమలేఖలు", "గంగా—యమున—సరస్వతి" వంటి చిత్రాలలో కుమారి శుభ నటించింది.



చిత్రలేఖనం, పుస్తకాలు చదవడం ఆమె హాబీలు.

— వి. ఎస్. అవధాని.★

శ్యాంప్రసాద్‌కు రాఘవేంద్రరావు

శ్యాంప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్స్ నిర్మించనున్న కొత్త చిత్రానికి, కె. రాఘవేంద్రరావుగారిని దర్శకుడుగా, మురళీమోహన్ గారిని కథా నాయకుడుగా ఎంపిక చేసినట్లు వార్త.

సెప్టెంబర్ నుంచి షూటింగు వుంటుందని తెలుస్తోంది.

ప్రత్యగాత్మ కొత్త చిత్రం

నిర్మాత కొసరాజు భాస్కరప్రసాద్‌గారు ప్రముఖ రచయిత్రి యద్దనపూడి సులోచనారాణిగారి కథను చలనచిత్రంగా తీయడానికి నిర్ణయించారు. ప్రత్యగాత్మగారి దర్శకత్వంలో రానున్న ఆ చిత్రానికి మురళీమోహన్ నాయకుడు.

త్రిలోక్‌చందర్ చిత్రంలో మురళీమోహన్

"భద్రకాళి" చిత్రం విడుదలయిన తరువాత, ప్రముఖ తమిళ దర్శకుడు త్రిలోక్‌చందర్‌గారు మరో పటిష్టమైన కథాబలం వున్న చిత్రాన్ని తెలుగులో తీయడానికి నిర్ణయించారు.

ఒకప్పుడు శివాజీ నటించిన హిట్ చిత్రం "ఇరుమలర్‌గళ్" చిత్రాన్ని మురళితో నిర్మించడానికి నిర్ణయించారు.

పద్మిని పాత్రకు ప్రభను, కె. ఆర్. విజయ పాత్రకు జయప్రదను పెట్టగలరని తెలుస్తోంది.

తమిళ చిత్రం ఆరోజుల్లో సూపర్‌హిట్‌గా ప్రజలచేత అంగీకరించబడింది.



నాగులచవితి కానుకగా జయభేరి చిత్రం

ఆ రోజు ఆగస్టు 15. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజు. తిలక్ స్ట్రీట్ (టి. నగర్)లో వున్న జయభేరి ఆర్ట్ పిక్చర్స్‌కు వెళ్లాను అదే రోజు. ఆ సమయంలో సంగీత దర్శకుడు చక్రవర్తి ఒక పాటకు స్వరాన్ని కూరుస్తూ కన్పించారు. చక్రవర్తిగారి స్వరాన్ని వుత్సాహంగా వినసాగారు దర్శకుడు కొమ్మినేని శేషగిరిరావు, నటుడు గిరిబాబు. వారి ప్రక్కనే రచయిత నాగభైరవగారు లిరిక్‌ను ట్యూన్ కనుగుణంగా సవరిస్తూ దీర్ఘాలోచనలో నిమగ్నమై వున్నారు. అక్కడ జరుగుతున్న ఆ సందడిని చూచి సాంగ్ రికార్డింగ్ కోసం రిహార్సల్స్ జరుపు తున్నారన్న విషయం నా కర్థమైంది. 'రికార్డింగ్ ఎప్పుడండీ!' అని గిరిబాబుగార్ని ప్రశ్నించాను. "19వ తేదీ జరపాలనుకుంటున్నాం. ఇది మా చిత్రంలో క్లైమాక్స్ సాంగ్. దాదాపు 4½ నిమిషాలు విన్పించే ఈ పాటను నాగభైరవగారు వ్రాశారు. శ్రీశైల మల్లీశ్వరా, శ్రీ కాళహస్తీశ్వరా అనే వాక్యంతో మొదలై "దేవతలారా! దీవించండి" అనే వాక్యంతో పూర్తవుతుంది. పి. సుశీలగారు పాడే ఈ పాట ప్రభ, రంగనాథ్ లతో చిత్రీకరింపబడుతుంది" అని సమాధాన మిచ్చారు గిరిబాబు.

"చిత్రం ఎంత వరకొచ్చిందండీ! విడుదల ఎప్పుడు?" అని నేనడిగిన ప్రశ్నకు దర్శకుడు కొమ్మినేని యిలా సమాధాన మిచ్చారు. "చిత్రం 80% పూర్తయింది. ఒక్క సాంగ్ పిక్చరైజేషన్ మిగిలివుంది. అదికూడా ఈ నెల్లో పూర్తవుతుంది. మా చిత్రాన్ని నాగులచవితి కానుకగా విడుదల చేయాలని సంకల్పించాము."


వన్యమృగాల ఆకర్షణ

దక్షిణ భారత చలనచిత్ర చరిత్రలో ఎవరూ చేయనటువంటి అపూర్వ కార్యాన్ని తలపెట్టింది జయభేరి ఆర్ట్ పిక్చర్స్. తమ "దేవతలారా! దీవించండి" అనే బ్లాక్ అండ్ వైట్ చిత్రాన్ని సినిమా స్కోప్‌లో నిర్మించడానికి నిర్ణయించి దాదాపు మూడు వంతుల చిత్రాన్ని పూర్తిచేసింది. ఈ సెంటిమెంటల్ సస్పెన్స్ చిత్రంలో వన్యమృగాల ఆకర్షణ ఒక ప్రత్యేకత. నల్లమలై అడవులు, తడ దగ్గర గల కాంబాకం అడవులు ఈ చిత్రంలో విశేషాంశాలుగా చోటు చేసుకుంటాయి. దాదాపు 40 అడుగుల ఎత్తున ఒక విగ్రహాన్ని తయారు చేయించారు ఈ చిత్రం కోసమని. భయంకరాకృతితో కూడిన ఆ విగ్రహాన్ని కాంబాకం అడవుల్లో నట్టనడుమ నిర్మించడం జరిగింది. ఇటీవల తడ అడవుల్లో జరిగిన షూటింగ్ సందర్భంలో జయభేరి యూనిట్ ఎన్నో వ్యయప్రయాసలకోర్చి పని చేసింది. షూటింగ్ మొదలెట్టిన రోజునుంచి ఒకవైపు వర్షం, మరొకవైపు తేళ్ళు, మండ్రగబ్బలు, పాములు వేధిస్తున్నా, వాటన్నింటిని ఓపికతో సైచి అనుకున్న ప్రకారం పది రోజుల్లో ఆ షెడ్యూల్‌ను పూర్తిచేసుకొచ్చారు.

సినిమా

ఈ చిత్రంలో హీరోలుగా నటిస్తున్న రంగనాథ్, చంద్రమోహన్, ఈశ్వరరావు, రంగారావు, హరిబాబు ప్రభృతులను, హంటర్‌గా నటిస్తున్న గిరిబాబును విపరీతంగా అభినందిస్తున్నారు రషస్ చూచిన చిత్ర ప్రముఖులు. వీరు జంతువులతో చేసిన సాహసాలు, అడవుల్లో ప్రదర్శించిన ధైర్య స్థైర్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. బహుముఖ ప్రశంసలందుకున్నార ఈ చిత్రానికి పనిచేసిన సాంకేతిక బృందం వర్షంలోనూ, నీటి కొఱత సమస్యగా పరిణమించిన సందర్భంలోనూ, ఏమాత్రం విసుగును చూపెట్టకుండా ఎంతో కోపరేట్ చేసి అనుకున్న పనిని పూర్తిచేయడానికి దోహదం చేసారని నిర్మాతలు, దర్శకుడు కొమ్మినేని పదే పదే చెబుతున్నారు.

మాగంటి వెంకటేశ్వరరావు, అన్నంగి నాగేశ్వరరావు నిర్మిస్తున్న ఈ సినిమాస్కోప్



సినిమా

చిత్రానికి కొమ్మినేని కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం సమకూర్చగా, జంధ్యాల, చక్రవర్తి, దేవరాజ్, రంగారావు, కందస్వామి వరుసగా మాటలు, సంగీతం, కెమెరా, కళ, కూర్పు సరఫరా చేస్తున్నారు.

అల్లురామలింగయ్య, మాడా, సాక్షిరంగారావు, అనిత ఈ చిత్రంలోని కామెడీ ట్రాక్‌ను బలేతమాషాగా నటించారు. శృంగార విభాగాన్ని జయమాలిని, విజయలక్ష్మి పూర్తి చేసారు. శోకరసాన్ని ప్రభ, రమాప్రభ భర్తీ చేసారు. జి. సత్యనారాయణరావు, వై. శేషగిరిరావు సహనిర్మాతలుగా వ్యవహరించే యీ చిత్రానికి తారకరామా, శ్రీ తారకరామా, నవభారత్ పంపిణీదారులు.

రామానాయుడు పథకాలు

భాగ్యనగరంలో రెండు చిత్రాల నిర్మాణంలో నిమగ్నమై వున్న సురేష్ అధినేతను హైద్రాబాదులో సంవత్సరానికి ఒక చిత్రం తీసే వుద్దేశ్యం వున్నట్టు, యిటీవల ''మొరటోడు'' సెట్లో వెల్లడించారు.

కొత్త దర్శకుడు నాగేష్‌గారిని ''జీనియస్'' అంటూ, రామానాయుడుగారు ప్రశంసించారు. ''మొరటోడు'' చిత్రాన్ని అన్ని భాషలతో నిర్మించే

అభిప్రాయం తనకు వున్నట్టు ఆయన చెప్పారు.

హిందీ, తమిళ భాషల్లో కూడా (''మొరటోడు'') జయసుధనే నాయికగా పెట్టదలచినట్టు, సురేష్ అధినేత చెప్పారు.

''నటసామ్రాట్'' నటిస్తున్న ''చిలిపి కృష్ణుడు'' చిత్రంపై ఆయనకు గట్టినమ్మకం వుండడంవల్ల ఆ చిత్రాన్ని కూడా తమిళ...హిందీ భాషల్లో నిర్మించడానికి నిర్ణయించారు.

కథకుడు వ్రాసిన గీతాలు

నాటక రచయితగా, కథారచయితగా, మాటల రచయితగా దాసం గోపాలకృష్ణగారికి పేరుంది. ఆయన వ్రాసిన పాపులర్ నాటకం ''చిల్లరకొట్టు చిట్టెమ్మ''ను పాపులర్ డైరెక్టర్ శ్రీ దాసరి వర్ణచిత్రంగా రూపొందించారు.

ఆ చిత్రానికి మాటల రచయితగానేగాక, పాటలు వ్రాసే బాధ్యతను కూడా అగ్రదర్శకుడు దాసరిగారు, దాసంకు అప్పగించారు.

శ్రీ దాసం వ్రాసిన మూడు + ఒకటి నాలుగు పాటలు, శ్రోతలను బాగా ఆకర్షించినట్టు, గ్రామఫోను కంపెనీవారు అధికార వార్తను అందచేశారు. ఆ పాటలకు సంబంధించిన ''పల్లవి''ని పాఠకులకు తెలుపుతున్నాను :

'మనుషులు చేసిన దొంగలు'

ఒకటి : సువ్వీ కస్తూరి రంగ
సువ్వీ కావేటి రంగ.

రెండు : చీటికి మాటికి చిట్టెమ్మంటే
వీపురు దెబ్బలు తింటావ్‌రో.


మూడు: ఏంటబ్బాయా... ఇదేంటబ్బాయా
నా దుంపతెంచావు...నా కొంపముంచావు.

నాలుగు: చూడు పిన్నమ్మా పాడు పిల్లోడు
పైన పైన పడతనంటడు.

పైన పేర్కొన్న పాటలకు, రమేష్‌నాయుడు సమకూర్చిన జానపద సంగీతం, శ్రోతలను ఎంతగానో ఆకట్టుకున్న నిజాన్ని, అనేకచోట్ల నుంచి డీలర్లు చెప్పారు.

''నేను దర్శకుడు దాసరిగారికి ఎంతో ఋణపడివున్నాను. ప్రజలు మెచ్చిన చిట్టెమ్మ నాటకం, దాసరిగారి రూపకల్పనలో మధుర మనోహరంగా వచ్చింది. నా కల నిజం చేసిన దర్శక శ్రేష్ఠుడికి పత్రికాముఖంగా కృతజ్ఞతలు తెలపడం తప్ప మరేమి చెయ్యగలవాడను'' అన్నారు శ్రీ దాసం గోపాలకృష్ణ.

—శ్రీనివాస్ ★



కొత్తగా మెరుగు పర్చబడిన డెట్ బిళ్ళ, బజార్లో దొరికే డెటర్జెంట్ ఉతికే బిళ్ళల కంటే ఎంతో మేలైనది.

మురికిని వదిల్చే శక్తికీ, నురుగు నివ్వడంలోనూ, సువాసనలు చిందించడంలోనూ దీనికి మరేదీ సాటికాలేదు.

వాడి చూడండి! తేడా ఏమిటో మీరే తెలుసుకోండి! నిజమే, సుప్రీమ్ డెట్ బిళ్ళే 'తళతళలాడే' తెలుపు యిచ్చేది!

దివ్యమైన తెలుపు, డెట్ యొక్క తెలుపు

డాక్టర్ సలహాలు

ి వి ఆర్ ఆర్ – విశాఖపట్నం

నా వయస్సు 27 సం లు నాకు 3 సం నుండి ొడపై నల్లనిమచ్చ వున్నది అది అప్పుడప్పుడూ ురద పెడుతుంది దీనికి ఏమి చెయ్యాలి?

ఆ నల్లని మచ్చ– తామర వచ్చి నయమయిన ర్వాత– ఏర్పడి ఉంటుంది యిప్పటికి దురద పెడుతూ వుండటం పై సూచవమి బలపరు స్తున్నది



దీనికి వీరు గ్రైసోవిన్ మాత్రలు, రోజు 6 మాత్రల వంతున (2 మాత్రలు ఒక పూట చొప్పున రోజుకి 3 పూటలు) సరిగా 30రోజుల అంటే 180 మాత్రలు లోనికి తీసుకోవలసిఉంటుంది పై పూతగా కెవలగ్– ఎస్ స్కిన్ ఆయింట్‌మెంట్ వాడటంమంచిది సబ్బుల వాడకం మాని– పెసర పిండి గాని సీకాయపొడి గాని వాడి ప్రతి దినమూ స్నానం చేయటం వల్ల తొందరగ నయమవుతుంది

సి ఎస్ – త్రివేంద్రం

వా వయస్సు 26 సం లు 8 సం లు గా కాలి బొటనవేళ్ళ గోళ్ళ చుట్టూ వల్లపడి అక్కడి చర్మము నొక్కినచో నీరులాంటి ద్రవము వస్తోంది దురద, నొప్పి వున్నది కొన్ని రోజుల నుండిచేతి గోళ్ళన్నిటికి ఈ లక్షణాలు వచ్చినవి వీటన్నిటికి ఏమి వైద్యము చెయ్యాలి?

వీళ్లలో ఎక్కువగా చేతులను కాళ్ళను తడుప వలసిన అవసరం ఉన్నవారికి యిలా ఏర్పడటానికి అవకాశం ఎక్కువ

దీనిని పారోనిఖియా అని అంటారు దీనికి ముఖ్యంగా నీటిలో నానటం మానివెయ్యాల్సి

పొటాటో బర్ఫీ

కావలసిన వస్తువులు బంగాళదుంపల ముద్ద– 1 కప్పు, పంచదార –1½ కప్పు, కొబ్బరికోరు (పచ్చిది) – 2 టీ స్పూన్లు, నెయ్యి – 3 టీ స్పూన్లు, కొద్దిగా వెనీలా ఎసెన్సు

తయారుచేసే విదానం మొదట నాలుగు బంగాళదుంపలను తీసుకుని వాటిని మెత్తగా వుడికించాలి తడి ఆరిపోయిన తరువాత తొక్కతీసి, దుంపలను మెత్తగా పిసికి ముద్దగా తయారుచేసి ఒక కప్పులోకి తీసుకోవాలి ఈ ముద్దకి పంచదారను కలపాలి వెడల్పాటి కళాయిలో ఈ మిశ్రమాన్ని వుంచి, సన్నని సెగమీద కలుపుతూ వుండాలి అడుగంటుతున్నప్పుడల్లా నెయ్యిని పోస్తుండాలి. పంచదారంలో కరిగి పల్చగాయ్యైన ఈ మిశ్రమం తిరిగి ముద్దలా మారుతున్నప్పుడు కొబ్బరికోరును, వెనీలా ఎసెన్సును వెయ్యాలి బంతిలాగ తయారయిన ఈ ముద్దని, నెయ్యిరాసిన పళ్లెంలో వంపి చదునుచేసి ముక్కలుగా కొయ్యాలి ఇది ఆరడానికి కొంచెము టైము తీసుకుంటుంది.

— శీరం అండాళ్ళు

ఉంటుంది తర్వాత వైద్యుల సలహా మేరకు తగిన యాంటీ బయాటిక్‌లు వాడటం, స్థానికంగా హిలాస్ పౌడర్‌తో ప్రతిత్యం కట్టు కట్టడం దాదాపు ఒక నెల రోజుల పాటు చేస్తే తగ్గిపోతుంది

జి సి ఎన్ — వడ్డేపల్లి

నా వయస్సు 20 సం లు 5 సం ల క్రితం చలిజ్వరము వచ్చి 10 రోజులలో తగ్గినది యిదే జ్వరము నెల రోజుల క్రితము వచ్చి యింతవరకూ తగ్గలేదు యింజక్షన్ చేసినప్పుడు ఒకే రోజులో తగ్గుతుంది మరలా వస్తుంది రాత్రి సమయములో జ్వరం ఎక్కువగా వుంటుంది ఈ జ్వరము పూర్తిగా తగ్గటానికి ఏమి చెయ్యాలి

ప్రస్తుతం మన దేశంలో మరలా తలఎత్తుతున్న మలేరియా రోగం ఉన్నదీ లేనిదీ ముందుగా నిర్ధారణ చేసుకోవటం మీ ప్రథమ కర్తవ్యం దీనికిగాను చలి వచ్చిన సమయంలో రక్త పరీక్ష చేస్తే ఈ రోగ కారణాలైన మలేరియల్ పారసైట్‌లు ఉన్నదీ లేనిదీ తెలుతుంది ఈ రోగం లేదని నిర్ణయించిన తర్వాత మిగతా రోగాలకై పరీక్షించవలసి ఉంటుంది దీనికి ప్రత్యక్షంగా అన్ని వసతులూ ఉన్న ఆస్పత్రులలోనే పరీక్షించుకోవటం శ్రేయస్కరం

సి వి యస్. — వైజాగ్

మా నాన్నగారికి మూడు నెలలుగా కుడిచేయి భుజం దగ్గర పట్టి వేసినది డాక్టరు సలహా పై మందులు యింజక్షనులు వాడినాము అయినా ప్రయోజనము కనిపించలేదు మీసలహా తెల్పండి యిర్గాపైరిన్ మాత్రలు కూడా వాడినాఫలితం కనపడలేదు

వయస్సుమీరిన వారికి ప్రకృతి సిద్ధంగా కీళ్లలో ఏర్పడే సాధారణ రోగాలలోనిది ఆస్టియోఆర్థ్రైటిస్ అనేది దీనివల్ల కీళ్ళ పట్టుకుపోవటం నెప్పి మొదలయినవి ఏర్పడుతాయి ఈ రోగం వయస్సు మీరిన కొద్దీ, ఎముకల రాపిడి ఎక్కువ అయి, ఆ భాగాలు అరిగి పోవటం జరుగుతుంది ఆ అరిగిన భాగాలు రాపిడి చెందుతూ ఉంటే— తగిన వ్యాయామం, వైద్యుల సలహా మేరకు— కార్టిసోన్ కలిసిన అనాల్జిన్ మందులు వాడటం మంచిది

పి పి ఎస్ తాడేపల్లిగూడెం

మా అమ్మగారి వయస్సు 35 సం లు రెండేళ్లనుంచి అరికాలి అంచుల చుట్టూ చర్మం పగిలి, విపరీతమైన దురద వస్తుంది. యిలా రోజుకి రెండు మూడు సార్లు వసుంది ఎన్ని మందులు వాడినా ఫలితం లేకపోయింది. దీని నివారణకు మార్గం తెలుప ప్రార్థన

30—9—77

అరికాళ్లు పగలటం సాధారణంగా స్త్రీలలోనె ఎక్కువగా కనబడటం వల్ల ఈ సందేహం చాలా మందికి రావటం జరిగింది ఈ పగుళ్లు తడిలో (తేమలో) ఉండే ఎపిడెర్మోఫైటాన్ అనే ఫంగస్ వల్ల ఏర్పడుతుంది అందుకనే దీని ఎపిడెర్మోఫైటోసిస్ అని అంటారు

దీని నివారణకి నీళ్లలో ఎక్కువగా తిరగటం మానటం— పై పూతగా సాలిసిలిక్ యాసిడ్ యాంటీ మైకాటిక్ క్రీమ్‌లు వాడటం లోనికి రోజుకి 6 గ్రైసోవిన్ మాత్రలు చొప్పున 30 రోజులు తీసుకోవటం అవసరం

—డా కె వెంకటేశ్వరరావు

జి. వి. జి. పేజీ

విఖ్యాత తమిళ సినిమా కవి 'వాలి'ని ఒక అభిమాని "మీరు యిచ్చిన పాటకు ట్యూన్ వేసుకోమంటారా ? లేకపోతే ట్యూన్‌కోసం పాట రాస్తారా ?" అని అడిగితే, "డబ్బుకోసం పాట రాస్తాను" అని వాలి ఛలోక్తిగా సమాధాన మిచ్చారట.

ఇలా చమత్కరించడంలో ప్రసిద్ధిపొందిన మరో తమిళ కవి స్వర్గీయ కొత్తమంగళం సుబ్బు. ఆయన ఒకప్పుడు జెమినీ సంస్థలో కథా విభాగానికి అధిపతి. ఒకసారి ఆయన తన అల్లుడి ఇంటినుంచి ఒక పాత ఫియట్ కారును పరధ్యానంగా డ్రయివ్ చేసుకొని వస్తూంటే, దారిలో ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ ఆపి, "మీరు చాలా ఓవర్ స్పీడ్‌గా కారును డ్రయివ్ చేసుకొని వస్తున్నందున కేస్ బుక్‌చేయవలసి వస్తోంది" అన్నాడు. దానికి సుబ్బు "అలాగా ! చాలా సంతోషం. దయచేసి వెంటనే ఛార్జ్‌షీట్‌ను యివ్వండి. దాన్ని ఇప్పుడే తీసుకెళ్లి మా అల్లుడికి చూపిస్తాను. అతనికి కానుకగా నేనిచ్చిన ఈ ఫియట్‌కారు యెక్కువ స్పీడ్ పోవడంలేదని అతను ఇందాక నిష్ఠూరమాడి, దీన్ని తీసుకెళ్లిపొమ్మన్నాడు నన్ను" అన్నారట. ఆ కానిస్టేబుల్ నవ్వుకొని, ఆయన సుబ్బు అని తెలిశాక "అరే ! మీరా ! మీ జోక్‌లు తరచు 'ఆనంద వికటన్' పత్రికలో చూస్తూంటానండి. నేను మీ ఫాన్‌ను. మీ పరిచయభాగ్యం లభించినందుకు యెంతో ఆనందంగా వుంది. మీరు వెళ్లొచ్చు, సార్ !" అన్నాడట.

'ఇంద్రధనుస్సు'లో శారద



అలాగే తమిళ చిత్రాల పోస్టర్లు కూడా తరచు కాస్త తమాషాగా వుంటూంటాయి. "మంత్రికుమారి" అనే తమిళ చిత్రం చాలాకాలం క్రితం తయారైంది. దానికి రచయిత ఎం. కరుణానిధి. హీరో ఎం. జి. ఆర్. ఇటీవలే ఈ చిత్రం మళ్లీ విడుదలైంది. పోస్టర్లలో ఇలా వేశారు. "ఈ చిత్రానికి రచన : మాజీ ముఖ్యమంత్రి. హీరో ; నేటి ముఖ్యమంత్రి."

సమయస్ఫూర్తితో ఇట్టే సమర్థించుకోగల ఒక తమిళ దర్శకుని ప్రస్తావన యిటీవల వచ్చినప్పుడు భానుమతి ఒక సంఘటన గురించి తెలియజేశారు.

సాధారణంగా భానుమతి మద్రాసు నించి ఎక్కువ దూరంలో ఔట్‌డోర్ షూటింగ్‌లలో పాల్గొనడానికి ఇష్టపడరు. కాని, ఆ తమిళ దర్శకుడు కాస్త చాదస్తంగల మనిషి. ఆమె ఒక చెరువు దగ్గర పాటపాడే సన్నివేశం చిత్రీకరించ దానికి బెంగుళూరు దగ్గర ఒక చక్కని లొకేషన్ చూశానన్నాడు. "అంత దూరంలో ఆ చెరువులోని విశేషమేమిటో !" అని భానుమతి అడక్కపోలేదు. అందుకా దర్శకుడు "ఒక చిన్న గుట్టలాంటి ప్రదేశంమీద కెమెరా వుంచి, లో ఆంగిల్‌లో తీయవలసిన షాట్ అది. బెంగళూరు దగ్గరున్న ఆ చెరువు పక్కనే ఒక చిన్న గుట్ట నేనూహించినట్లుగానే వుంది. అదే బాగుందని ఎన్నుకున్నాను" అన్నాడు.

ఆయన అంత శ్రద్ధగా ఆ షాట్ తీయాలను కుంటున్నప్పుడు కాదనడం యెందుకని భానుమతి సరే అన్నారు.

ముందు కారులో నిర్మాత, దర్శకుడు; వెనుక కారులో భానుమతి బెంగుళూరు దిశగా ప్రయాణం సాగిస్తున్నారు.

కొంత దూరం వెళ్లాక ముందున్న కారు ఆగింది. డైరెక్టర్ దిగి కుడివైపుగా చూశాడు. కొంత దూరంలో ఒక చిన్న గుట్ట వుంది. దానికి ఆవల చెరువు కనిపిస్తోంది. డైరెక్టర్ ఠక్కున ఆటుకేసి నడిచివెళ్లి, ఆ గుట్ట ఎక్కి, అటు దిగి, కాస్సేపటికి తిరిగి వచ్చాడు పెదవివిరుస్తూ.

"ఏమైంది ? ఎందుకు కారు ఆపారు ?" అన్నారు భానుమతి.

"అబ్బే — ఏం లేదమ్మా. బెంగుళూరు దగ్గరున్న ఆ లొకేషన్‌కు అంత దూరం శ్రమపడి వెళ్లడ మెందుకని – ఈ చెరువు చూసి, కారు ఆపించా. తీరా అక్కడికి వెళ్లి చూస్తే, లొకేషన్ నేనూహించుకున్నట్లుగా లేదు" అంటూ డైరెక్టర్ కారు ఎక్కాడు.

కార్లు కదిలాయి. కొన్ని మైళ్ళు వెళ్లాక మరో చోట యింకో చెరువు దగ్గర గుట్ట కనిపిస్తే, ఆ డైరెక్టర్ మళ్లీ దిగివెళ్లి, ఆ గుట్ట ఎక్కి, అటు దిగివెళ్లి, కాస్సేపటికి తిరిగివచ్చి, యిందాకటిలాగే నిట్టూర్పు వదిలాడు.


ఇలా ఆయన బెంగుళూరు సమీపించేవరకు అయిదుసార్లు కారు దిగి వెళ్లొచ్చాడట.

"పాపం ! మీ డైరెక్టరు ఎక్కువదూరం తీసుకెళ్లి అందర్నీ యిబ్బందిపెట్టడమెందుకని, దారి పొడుగునా మంచి లొకేషన్ కనిపిస్తుం దేమోనని శ్రమతీసుకొని, ఎన్నోసార్లు కారు దిగి వెళ్లి చూసొచ్చారు" అని భానుమతి ఆ చిత్ర నిర్మాతతో అంటే, ఆయన "అమ్మా ! అదికాదు అసలు విషయం. మా డైరెక్టర్‌గారికి ఉదయం నించి డిసెంట్రీ పట్టుకుందట" అన్నాడట రహస్యంగా ! ★

తొందర పనులున్న రోజుతో నెగ్గుకురాగలరా?

(ఈ పట్టీకి ఎదురుగా గుర్తుపెట్టి చూచుకోండి)

అధమము తక్కువ నగటు ఘన మంచి



ఉదయము గం॥ 7 లు మీరు పనికి వెళుతున్నారు. మీరు చికాకుగా, నిరుత్సాహముగా ఉన్నారా ? కలవు రోజు అయితే బాగుండునను కొంటున్నారా ? మీ పరిస్థితిని పట్టీ మీద గుర్తు పెట్టండి.



ఉదయము గం॥ 11 లు పని ఎప్పటి లాగే ఎక్కువగా ఉంది. అలసిపోయేరా? పని మీద శ్రద్ధలేదా ? మీ పరిస్థితిని గుర్తు పెట్టండి.



సాయంత్రము గం॥ 4 లు పనిచేసే వేళ దాదాపు అయిపోయింది. మధ్యాహ్నము గం॥ 2-30 లకే విశ్రాంతిగా ఉంగా ? చికాకుగా ఉన్నారా ? అలసిపోయేరా ? మీ పరిస్థితిని మళ్లీ గుర్తు పెట్టండి.



రాత్రి గం॥ 7 లు మీరు యింటికి తిరిగి వచ్చేరు. పిల్లలు ఒకరి మీద ఒకరు పిర్యాదుచేస్తున్నారు. విసుగుగా ఉందా ?



ఈ క్రింది అంశములు మీరు ఎలా ఉన్నారో చూచుకొనుటకు, మీ పరిస్థితిని మెరుగు చేయుటకు తోడ్పడతాయి.

1. రోజులో ఎప్పుడైనా మీరు నగటు కంటె తక్కువగా ఉన్నారని గుర్తుచూస్తే మీరు విటమిను లోపముతో బాధపడుతున్నారనుటకు అవకాశములు ఉన్నాయి. అలసట, చికాకు, అశ్రద్ధ ఇవి అన్నీ విటమిను లోపముయొక్క చిహ్నములే. అశ్రద్ధ చేస్తే యింకా ఎక్కువ కావచ్చును.
2. ఈ చిహ్నములు కనిపిస్తున్న ప్రథమ దశలోనే విటమిన్లు మరియు ఖనిజ లవణములు సరియైన పరిమాణములలో ఉండేలా చూచుకొని బాగుచేసుకొనే అవకాశము ఉంది.
3. మీకు డాక్టర్లు ఏ విటమిన్లు మరియు ఖనిజ లవణములు సిఫార్సు చేస్తారో అవి విటమినెట్స్ ఫోర్టెలో ఉన్నాయి.
4. విటమినెట్స్ ఫోర్టెలో మీ దేహమునకు ప్రతి రోజు అవసరమైన 11 విటమిన్లు మరియు 5 ఖనిజ లవణములు ఉన్నాయి.
5. ఒక విటమినెట్స్ ఫోర్టెను ప్రతి రోజూ వేసుకోండి. మీరు రోజంతా శక్తి ఉత్సాహములతో ఉంటారు.

ROCHE

విటమినెట్స్ ఫోర్టె

ట్రేడ్ మార్కు

రోజంతా శక్తి ఉత్సాహములతో ఉండండి ఒక్క విటమినెట్స్ ఫోర్టె వేసుకోండి



RP-2370A

శాంతి తీరం

(9 వ పేజీ తరువాయి)

"అందుకని నేనూ మగవాణ్ణే కదా అంటూ ఆయన పక్కన చేరిపోతావా?" కోపం నటించింది వసంత.

"మీరూ యిద్దరున్నారుగా" అన్నాడు తోడు తెచ్చుకో అన్నట్టు.

తననూ ముగ్గులోకి లాగేలా వున్నారను కుని "వసూ, బాబేడీ?" అంటూ లేవ బోయింది మాధవి.

"పిరికివారిలా యుద్ధరంగంలోంచి పారి పోవాలని చూస్తున్నారేం? మీ బాబు ఎక్కడికీ పోడులెండి" అన్నాడు కుమార్ కవ్వింపుగా.

"కరెక్టు, కరెక్ట్" అన్నాడు శ్రీనాథ్.

మాధవికి కూర్చోక తప్పలేదు

"ఇద్దరాడవాళ్లతో ఇద్దరు మగవాళ్ళు యుద్ధం చేయడం నే డెక్కడా చూడ లేదు" అంది వసంత.

"అంటే ఆడవాళ్ళు అబలలనీ, మగ వాళ్లతో సమానం కారనీ అంగీకరిస్తున్నా వన్నమాట?" శ్రీనాథ్ బార్యను ఏడ్పించాలని లన్నాడు

"ఔను సమానం కాదు. ఎక్కువే. ఇద్దరాడవాళ్ళలో ఇద్దరే మగవాళ్లుయుద్ధం చేయడమేమిటి! మరొకర్ని తెచ్చుకోండి" అంది ఎగతాళిగా వసంత.

"సరే. నీ ముచ్చటెందుకు కాదనాలి? కుమార్, వెళ్లు వెళ్ళి బాబిగాణ్ణి తీసుకు రా" నవ్వాపుకుంటూ సీరియస్‌గా అన్నాడు

మిగిలిన ముగ్గురూ పక్కున నవ్వారు

మాధవి తిరిగి పళ్ళు ముక్కలు చేయసాగింది

శ్రీనాధ్ ముక్క అందుకుంటూ "తీసుకో కుమార్" అన్నాడు

పండు చుట్టూ మొగ్గల్లా కదులుతున్న మాధవి వ్రేళ్లను చూస్తున్న కుమార్ వులికిపడి ముక్క అందుకున్నాడు.

"ఇంతకూ నీ నవల ఎంత దాకా వచ్చింది?" అడిగాడు శ్రీనాథ్.

"దాదాపు పూర్తి కావచ్చింది. అయితే ఇప్పుడిప్పుడే మరో క్రొత్తపాత్ర నా మనసులో రూపు దిద్దుకుంటోంది. దాన్ని తప్పక ప్రవేశపెట్టాలి. ఆ పాత్ర కోసం నవలనే మార్చవలసి వుంటుందేమో"

"పూర్తి కావచ్చిన నవలను మళ్ళ మార్చి ఎందుకు శ్రమపడటం? కావాలంటే ఆ పాత్రను మరో నవలలో ఇరికించవచ్చులే" అన్నాను శ్రీనాధ్.

"లేదు, లేదు ఈ నవలకు ఆ పాత్ర ఎంతో అందాన్నీ, నిండుదనాన్నీ తెస్తుంది. శ్రమకు భయపడి నవల అందాన్ని చెడగొట్టు కుంటామా?"

"సరే. నీ యిష్టం మీ రచయితలు అర్థంకాని పజిల్స్" నవ్వాడు శ్రీనాధ్ భుజాలు ఎగరేసి.

"మీరు వ్రాస్తున్న నవల స్క్రిప్ట్ ఒకసారి చూడవచ్చా?" కుతూహలంగా అడిగింది మాధవి.

"స్క్రిప్ట్ మధ్యలో ఇతరులకు చూపే అలవాటు నాకు లేదు. అయినా ... మీ కిస్తాను"

"థాంక్స్" అంది మాధవి సంతోషంగా.

లక్ష్మి వచ్చి ఎవరో పేషంట్స్ వచ్చారని చెప్పింది. శ్రీనాధ్ వెళ్లిపోయాడు

కుమార్ తెచ్చి ఇచ్చిన స్క్రిప్ట్ అందు కుని మాధవి కూడా తన ఇంటికి వెళి పోయింది.

14

ఆ రోజు శ్రీనాధ్ చీనితోటలో మూన్ లైట్ డిన్నర్ ఏర్పాటు చేశాడు. మూడ రోజుల క్రితమే నర్సింగ్‌హోం నిర్మించు కునేందుకు అతనికి ప్రభుత్వం పర్మిషన్ ఇస్తూ కొంత లోన్ కూడా గ్రాంట్ చేసింది ఆ సందర్భంగా అతనీ డిన్నర్ ఏర్పాటు చేశాడు. అయితే పౌర్ణమిరోజయితే బావుంటుందని మూడ్రోజులు ఆగవల వచ్చింది. అదీగాక మూన్‌లైట్ డిన్నర్ అంటే వసంత కెంతో ఇష్టం.

వసంత కోర్కె ప్రకారం బయటివాళ నెవర్నీ పిలవలేదు. శ్రీనాధ్, వసంత మాధవి, లక్ష్మి, కుమార్, రామన్న తో మాలి తాత వుండనే వుంటాడు

కాసేపు అటూ ఇటూ తిరిగాక ఒ మామిడి చెట్టు క్రింద భేదం లేకుం అంతా రౌండ్‌గా కూర్చున్నారు. చీనితో లోనే అక్కడక్కడా కొన్ని మామిడి, జామ సపోటాలు పెట్టించాడు శ్రీనాధ్.

లక్ష్మి వడ్డిస్తోంది.

గుత్తివంకాయ తొడిమ పట్టుక కాయ కొరుకుతూ "రచయిత బావమరి

ఏదీ దీన్ని సన్నివేశమంటారో, దృశ్యమంటారో నాకెందుగ్గానీ ఇదంతా ఎలా కనిపిస్తోంది? చెప్ప చెపులారా వింటాం'' అన్నాడు శ్రీనాథ్

''సన్నివేశం సంగతీ, దృశ్యం సంగతీ ఏమోగానీ బావా, ప్రస్తుతం నిన్ను ఈ పొజిషన్‌లో చూస్తూంటే మాత్రం మనిషిని అనూాంతం విరుచుకు తింటూన్న బకాసురుడే అనిపిస్తున్నావు.'' నవ్వకుండా అన్నాడు కుమార్.

మిగతావాళ్లంతా గలగలా నవ్వారు.

''ఖర్మ! నా తిండి నేను తిన్నాగానీ బకాసురుడంటారు!'' గొణుక్కున్నాడు శ్రీనాథ్.

''ఎంత మీ తిండి మీరు తింటే మాత్రం అంతలేసి వంకాయలూ, గుమ్మడి కాయలూ ఆ ఫళంగా మాయం చేయాలా?'' వసంత ఎగతాళి చేసింది.

''ఏం చేస్తాం? నీవు తల్లివి కాబోతుంటివి. ఇద్దరి తిండి తినాలి. నీవు తినవుమరి. ఇక నేనైనా తినకపోతే ఎలా?'' ప్రశ్నించాడు శ్రీనాథ్.

''ఇదెక్కడి చిత్రం బావా?! తల్లి కాబోయేది చెల్లాయా, తిండి తినేది నీవూనా!''

''ఎవరు తింటే ఏముందోయ్? మీ చెల్లాయీ, నేనూ వేరు వేరూనా?'' త్రేన్చుతూ అన్నాడు శ్రీనాథ్.

''నిజమే బావా. చెల్లాయా, నీవూ వేరువేరేంటి! ఒక్కటంటే ఒక్కటే. అందుకని, పాపం, చెల్లాయ్ చాలా వీక్‌గా వుందిగానీ ఆ కనేదేదో నీవే కనేసెయ్'' చాలా సీరియస్‌గా అన్నాడు కుమార్ వసంతవైపు జాలిగా, వాత్సల్యంగా చూస్తూ.

మరోసారి అందరూ గొల్లున నవ్వారు. మాధవికైతే కొరబోయింది.

ఉడుక్కున్నట్లుగా నటిస్తూ ''కంటానోయ్ కంటాను. మీ చెల్లాయిని కట్టుకున్నందుకు కనకా తప్పదూ, నొప్పులు తినకా తప్పదూ'' అన్నాడు శ్రీనాథ్.

''మొగుడివంటే నీవే బావా'' శ్రీనాథ్ భుజం చరిచాడు కుమార్.

''కొంపదీసి 'మా చెల్లాయితో బాటు నన్నూ చేసుకో బావా' అనవు కదా?'' భయంగా చూశాడు శ్రీనాథ్.

కోరగా చూశాడు కుమార్.

''మరేం లేదూ, ఎటూ పెళ్లాం దొరకదంటూ వాపోతూంటివి కదా? 'మొగుడైతే మాత్రమేం మంచివాడు' అని నా వెంట పడ్తావేమోనని...'' నసిగాడు.

''చెల్లాయ్ నిమ్మకాయలు తెచ్చారా లేదా?'' వసంత నడిగాడు కుమార్.

''ఎందుకు?''

''ఏం లేదూ, బావగారికి కాస్త పైత్యం ప్రకోపించినట్లుందే...'

''మధూ, త్వరగా తిని అలా వెళ్దాం పద, ఈ బావా మరదుల గంద్రగోళంలో మనం ఇరుక్కున్నామంటే మనకూ పైత్యం కాదుకదా పిచ్చి ప్రకోపిస్తుంది'' వసంత అంది.

మాధవికీ వాళ్ళ హాస్య పరిహాసాలలో పాలు పంచుకోవా లనిపించిందిగానీ కుమార్ వున్నాడు. కుమార్ ఎదురుగా వాళ్ళున్నంత ఫ్రీగా తానెలా వుండగలుగుతుంది. అందుకే ముసిముసిగా నవ్వుతూ వుండిపోయింది.

నవ్వులతో, చలోక్తులతో డిన్నర్ ముగిసింది. బాబుకు చేతులు నోరూ కడిగి. తుడిచి తీసుకుని వెళ్లేసరికి ఒక సపోటా చెట్టు మొదట్లో వసంత భుక్తాయాసం తీర్చుకునేందుకు కాబోలు జంబుఖానా పరుచుకుని చేరగిల బడింది. ఆమె తల దగ్గర కూర్చుని, ముంగురులు సవరిస్తూ ఏదో చిన్నగా చెబుతూ నవ్వుతున్నాడు శ్రీనాథ్.

వాళ్ల ఏకాంతాన్ని భగ్నం చేయటం ఇష్టంలేక మరో దిక్కుగావెళ్లి కూర్చుంది మాధవి. మాలితాత వచ్చి బాబును తీసుకు వెళ్ళాడు భుజాలమీద ఎక్కించుకుని. లక్ష్మి, రామన్న అన్నీ సర్దుతున్నారు.

భోం చేశాక సిగరెట్ కాల్చుకుందుకు కాబోలు అలాదూరంగా వెళ్లిన కుమార్ తిరిగి రాబోతూండగా ఒకచోట ఒంటరిగా కూర్చున్న మాధవి కనిపించింది,

మోకాళ్లమీద మోచేయి ఆన్చి, చెక్కిట చేయి చేర్చి అలా పైకి, పూర్ణ చంద్రుని కేసి చూస్తూ కూర్చుంది.

ఆ తెల్లని వెన్నెలలో తెల్లని బట్టలు ధరించి అచ్చు హిమబాలలా, వెన్నెల నదిలో ఈదుతూన్న రాయంచలా వుంది!

ఆమె చూపులు చందమామకేసి వున్నా ఆమె మనసు అక్కడ లేనట్లే వుంది!

ఆ భంగిమలో, ఆ పరధ్యానంలో అభిసారి కలా, అచ్చు విరహిణిలా వుంది.

ఎవరీ సౌందర్య మూర్తి ?

అసూర్యంపస్యయై అంతః పురాలలో కూడా మేలి ముసుగులో ఇందు వదనాన్ని

శాంతి తీరం

దాచుకునే మొగలు రాజకుమారా ? చీకటి గుహలలో వుండలేక వూపిరిపోసుకుని అడుగు పెట్టిన అజంతా సుందరా ? కాళిదాసు కవి హృదయంలోంచి వుబికి, సౌందర్యధారగా ప్రవహించి రూపు దిద్దుకున్న శకుంతల కాదుగదా !

(ఇంకా వుంది)




హైదరాబాద్ నోట్‌బుక్ —తిరుమల రామచంద్ర

డాక్టర్ రామిరెడ్డి సూచన

పాఠ్య ప్రణాళికలో పరిశోధన ప్రక్రియలో, విద్యావిధానంలో పూర్తిగా మార్పు రావాలని, ఉస్మానియా విశ్వవిద్యాలయం కులపతి ఆచార్య డాక్టర్ జి.రామిరెడ్డి అగస్టు 24వ సిటికాలేజీలో జరిగిన స్నాతకోత్సవంలో సూచించారు. అర్ధశతాబ్దం క్రితం రూపొందిన పాఠ్యప్రణాళిక ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగాదు గనుక మార్పులు చేయాలని, ఆయన సూచించారు. ఇటీవల ప్రధాని మొరార్జీకూడా ఈవిధంగానే అన్నారు. మన విద్యావిధానం బానిసలకోసం బ్రిటిష్‌వారు ఏర్పరచినట్టిది గనుక స్వతంత్రభారతానికి తగదని, కొన్ని దశాబ్దాలుగా వింటున్నాము. నాయకులూ, అధికారులూ అందరూ అనేవారే. మరి వారిచేతిలోనే గదా ఉంది మార్చే అధికారం! ఎందుకు మార్పులు చేయరు? అన్నిటికన్నా లోకువ విద్యాశాఖ గనుక, ఎటుబడితే అటు మార్చవచ్చుగదా! ఇదంతా, చూస్తూవుంటే పిల్లికి గంటకట్టే వారెవరన్న సామెత జ్ఞాపకం వస్తుంది.

ఆరవ అఖిలభారత అంతర కేంద్రీయ బాలచిత్ర కళాప్రదర్శన

ఆరవ అఖిలభారత అంతరకేంద్రీయ విద్యాలయ బాల చిత్రకళా ప్రదర్శనం ఆగస్టు 25 26 తేదీలలో కళాభవన్‌లో జరిగింది. ఆంధ్ర సబ్‌ఏరియా కమాండర్ బ్రిగేడియర్ హెచ్. ఎస్. సంధు ప్రారంభోత్సవం జరిపారు. దీనిలో 5 సంవత్సరాల బాలబాలికలు మొదలు 16 సంవత్సరాల వారి వరకు పాల్గొన్నారు. దేశంలోని 51 కేంద్రీయ విద్యాలయాల నుండి 540 చిత్రాలు వచ్చాయి. 265 చిత్రాలు ప్రదర్శించబడ్డాయి. 70 చిత్రాలకు బహుమతులు వచ్చాయి. 80 చిత్రాలకు ప్రోత్సాహకర యోగ్యతా పత్రాలు ఇచ్చారు. న్యాయనిర్ణేతలుగా సుప్రసిద్ధ చిత్రకారులు శ్రీయుతులు పి.గౌరీశంకర్, నరేందర్ రాయ్, పి. ఎస్. చంద్రశేఖర్ వ్యవహరించారు. చిత్రాలన్నిటినీ చూడగా, పిల్లలకున్న అభిరుచి,



'పెంపుడు జంతువులు'
రెండవ బహుమతి: కుమారి బి.సుధారెడ్డి (11సం.)
గోల్కొండ కేంద్రీయ విద్యాలయం

నైపుణ్యం వైవిధ్యం పెరిగినట్టు స్పష్టమవుతుంది. పదిబహుమతులు గోల్కొండ కేంద్రీయ విద్యాలయానికే వచ్చాయి. ఈ సంవత్సరానికి ఉత్తమ బాలచిత్రకారుడుగా శ్రీసంజయ్‌పూన్ (గోల్కొండ కేంద్రవిశ్వవిద్యాలయం), ఉత్తమలలిత కళోపాధ్యాయుడుగా శ్రీ ప్రభాత్‌చంద్రసేన్ (అగర్తలా కేంద్రీయ విశ్వవిద్యాలయం) ఎన్నికయారు.

పత్రికా రచనలో కురువృద్ధులకు సన్మానం

అత్యవసర పరిస్థితివంటి క్లిష్టసమయంలో జాతియాత్మను రక్షించవలసిన పత్రికలు, పత్రికా రచయితలు నియంతృత్వానికి దాసోహమనడం శోచనీయమేకాక అక్షంతవ్యమని కూడా కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ జార్జిఫెర్నాండెజ్ అగస్టు 26, 27, 28 తేదీలలో లాల్‌బహదూర్ స్టేడియంలోని ఇండోర్‌స్టేడియంలో జరిగిన అఖిలభారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ 18వ మహాసభలలో విమర్శించారు. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మహాసభను ప్రారంభిస్తూ, పత్రికారచయితలు తమ వృత్తిలో ఉన్నతప్రమాణాలు సాధించడంలోను, ఉద్యోగ పరిస్థితులు మెరుగుపరచడంలోను ప్రభుత్వం సహకరిస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి మహాసభకు విచ్చేసిన ఆరువందలపైచిలుకు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. ఈ మహాసభ సందర్భంగా ఆగస్టు 27వ జరిగిన రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుయూనియన్ రజతోత్సవాన్ని గవర్నర్ శ్రీమతి శారదా ముఖర్జీ ప్రారంభిస్తూ, జర్నలిస్టులు కొన్ని సూత్రాలకు కట్టుబడివుండాలే కాని, వ్యక్తులకు కాదని, వ్యక్తులకు విధేయులైనప్పుడు వారు అధికారం నుంచి తొలగగానే జర్నలిస్టులు నీరు విడిచిరచేపలయిపోతారని అన్నారు. ఈ సందర్భంలో గవర్నర్ కా శ్రీ నా థు ని నాగేశ్వరరావు, సురవరం ప్రతాపరెడ్డి, ముట్నూరి కృష్ణారావు, కోటంరాజు రమారావు, ఎం.చంద్రశేఖర్ చిత్రపటాలు ఆవిష్కరించారు. మంత్రి శ్రీ అంజయ్య పత్రికారచనలో పెక్కు దశాబ్దాలుగా సేవచేస్తున్న కురువృద్ధులు శ్రీయుతులు వి.ఎ.పణిక్కర్, తిరుమలరామచంద్ర, మంగళంపల్లి చంద్రశేఖర్, ఈశ్వర్‌మైకేల్, కపిల గోపాలరావు, సయ్యద్ రజాఅలీ, సి.ఎన్.నాయుడు, బొడ్డుపల్లి సోమయాజులకు మొమెంటోలను (అలంకృత ఫలకాలను) పుష్పగుచ్ఛాలను బహూకరించారు.

ఉపశ్రుతి :

రూరింగ్ శాఖామాత్యులు శ్రీ శేషావతారంగారు బాగా మాట్లాడారంటే సభలో అన్నారు ఒకశ్రోత. రూరింగ్‌శాఖకాదండీ, రూరల్ శాఖ అని సరిదిద్దాను. సరిదిద్దడమెందుకూ? కొత్తమంత్రులలో రూరింగ్ అభివృద్ధిశాఖకూడ ఒకటి వుంటుందేమో! అన్నారొక జనతాపార్టీ అభిమాని.

డా. పి.వి.కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్




వైద్య విద్వాన్ — వైద్యాచార్య హస్తప్రయోగాల వల్ల కలిగిన బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, స్వప్నస్ఖలనము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టు ద్వారాకూడా చికిత్స గలదు

రావూస్ క్లినిక్

ట. బి. రోడ్, తెనాలి. పిన్. 700

క్రొత్తగా కనిపెట్టిన
హోమ్ సినిమా ప్రొజెక్టరు

తెరపై రంగులలో ఆటలు, వృత్తాలు మీ యింటిలోనే సినిమాహాలులో చూచినట్లు మీ కుటుంబముతో మరియు మీ స్నేహితులతో చూచి ఆనందించవచ్చును. (35ఎమ్. ఎమ్.)




ఫిలిమ్ దీనిలో వాడవచ్చును. విద్యుత్ బల్బు లేక టార్చి బ్యాటరీతో దీనిని ప్రదర్శించవచ్చును. ప్రదర్శనమును విశదీకరించు పత్రము మరియు 50 ఎ. ఫిలిం ఉచితము. చిన్న సైజు ధర రు. 40. పోస్టేజి రు. 10 అధికము డిస్ప్లే స్క్రీన్ రు. 5 అదనపు ఫిలిం గజము 1కి రు. 0—25 పైసలు

ఆరు షాట్లు పిస్టల్

(లైసెన్సు అవసరము లేనిది)

రష్యన్ మాడల్ ఆటోమాటిక్ పిస్టల్, దొంగల భయము నుండి క్రూర మృగముల బారి నుండి మిమ్ములను రక్షించుటకు,



నాటకములు వగైరాలకు కూడ ఉపయోగకరమైనది. 100 షాట్లు ఉచితము. నెం. 555 ధర రు. 16—50. డీలక్సు (నెం 777) రు. 22—50. 50 షాట్ల మాడల్ (888) రు 35—50 మరియు (999) రు. 40—50. క్రోమ్ లెదర్ కేసు బెల్టుతోపాటు రు 10 అదనపు షాట్లు 100కు రు. 2. పోస్టేజి రు 6 50 ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి ప్రతి ఆర్డరుకు పోస్టేజి ఖర్చు అడ్వాన్సుగా పంపండి.

STAR TRADING Co,
Chhapeti, ALIGARH (U.P.)

వారఫలం
మహేంద్ర

30—9—1977 శుక్రవారం మొదలు
6—10—1977 గురువారం వరకు

మేషం:— నూతన వ్యవహారాలు బాగుంటాయి. మీ శ్రమకుతగిన ఫలితం లభిస్తుంది. ప్రయాణ సందర్భ పరిచయాలు ఏర్పడతాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి మిత్రులకు సహాయం చేస్తారు. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వివాహప్రయత్నాలు ఫలిస్తాయి.

వృషభం:— వృత్తివ్యాపారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. బంధుమిత్రులను కలుస్తుంటారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించగలదు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిధునం:— మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సాటివారిలో గౌరవం బాగుంటుంది. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో చికాకులు ఏర్పడగలవు ప్రయాణాలు వాయిదావేస్తారు.

కర్కాటకం:— వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును ఫలితం లేని శ్రమ కలుగుతుంది. స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు. నూతన విషయాలను తెలుసుకుంటారు.

సింహం:— అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. సత్సాంగత్యం లభిస్తుంది. ప్రయాణం వల్ల పరిచయాలు ఏర్పడతాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. స్త్రీలకు — పుణ్యకార్యాలు చేస్తారు. కలతలు సౌఖ్యంతో పాటు లభిస్తాయి.

కన్య — ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతిలభిస్తుంది అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు స్త్రీలకు ఆరోగ్యం బాగుంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

తుల.— సాహసిక వ్యవహారాల్లో కష్టం వస్తుంది. వృత్తిలో శ్రమకలుగుతుంది మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి వారం ఆఖరులో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. స్త్రీలకు కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృశ్చికం.— మీ ఆలోచనలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణ సందర్భ సంభాషణలు జరుపగలరు. వారం ఆఖరులో ఆందోళన కలుగుతుంది మీ పాలిట కొందరు శత్రువులై మిమ్మల్ని వ్యతిరేకిస్తారు స్త్రీలకు ఆరోగ్యం బాగుండదు సాటివారిలో గౌరవం లభిస్తుంది.

ధనుస్సు.— మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. సాటివారితో వాదప్రతివాదాలు తగవు. రాజకీయ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది రావలసిన డబ్బు అందగలదు భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

మకరం:— వృత్తివ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి సాహసిక వ్యవహారాలు బాగుంటాయి అనవసరమైన సందేహాలు కలుగుతాయి ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

కుంభం.— ఆర్థికవ్యవహారాల్లో మొండిబాకీలు రావు. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది ప్రయాణాలు వాయిదాపడతాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు — బంధుమిత్రులను కలుసుకొంటారు. వివాహ ప్రయత్నాలు చేస్తుంటారు.

మీనం — వ్యాపారవిస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి మిత్రులకు సహాయం చేస్తారు. సత్సాంగత్యం లభిస్తుంది. మీ మంచితనం మీకు ఇబ్బందిని కలిగిస్తుంది స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలు వింటారు.

త్వరలో
జీవన పోరాటంలో
ఆశల ఆరాటం!


మనోజ్ఞమైన రూపకల్పన
నీలి, ఆకుపచ్చ, గ్రే, తెలుపు, బ్రౌన్ మరియు బెయిజ్ రంగులు ఎవరూ, ఎప్పుడూ, ఎక్కడా సమర్పించని విస్తృత శ్రేణిలో!
కాటన్ బట్టలలో పాప్లిన్స్, కేంబ్రిక్స్, సాటిన్స్, డ్రిల్స్, గేబర్డిన్స్...ఇంకా పోలియెస్టర్ మిశ్రిత సూటింగులు మరియు షర్టింగులు.
మధురా బట్టలు
తయారుచేయువారు :
మధురా కోట్స్
డీలర్లు :
మధురా సౌత్ ఇండియా కార్పొరేషన్. (ప్రై.) లిమిటెడ్, 156, వస్త్రలత, విజయవాడ 520 001. మధురా సౌత్ ఇండియా కార్పొరేషన్ (ప్రై.) లిమిటెడ్, 3-4-191, బళ్ళారి బిల్డింగ్, 1వ ఫ్లోర్, హోల్‌సేల్ క్లాత్ మార్కెట్, సికింద్రాబాద్ 500 003. శ్రీ లక్ష్మీ టెక్స్‌టైల్స్, బెసెంట్ రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ 520 002.

ఆకాశంలో వేగుచుక్క వెలిగింది. దూరంగా పక్షుల కిలకిలారావాలు వినిపిస్తున్నాయి. వినువీధిలో అక్కడక్కడ మబ్బుముక్కలు ప్రయాణిస్తున్నాయి. ఉండి ఉండి చల్లనిగాలి రివ్వున వీస్తూంది.

పిరికివాడు

జయధీర్ తిరుమలరావ్



గోపాల్ వాచీ చూసాడు. నాలుగుంపావు ఐంది. మద్రాసు రైలు ఉదయం ఐదు గంటలకుంది. ఆటోలో స్టేషన్ పోవడానికి ఎంతలేదన్నా అరగంట కావాలి !

అతని మనస్సంతా పద్మపైనే ఉంది. ఈపాటికి లేచి ఉండాల్సింది. కాని అటువంటి జాడలేమాత్రం కనుపించడంలేదు. తాను నిన్న పగలే వచ్చాడు హైదరాబాదు నుండి. ఈరోజే గుంటూరి హాస్పిటల్లో డాక్టరుగా జాయినవ్వాలి. తను వచ్చినప్పటి నుండి పద్మ రెండుసార్లే కనుపించింది. ''బాగున్నావా బావా!'' అంది తాను వచ్చినప్పుడు, మంచినీళ్ళు అందిస్తూ. అప్పుడే కనుపించింది ఆమె ముఖంలో ఏదో వెలితి.

రెండోసారి కనుపించినప్పుడు తనతో ఏదో మాట్లాడాలని ప్రయత్నించింది. కాని తల్లి అడ్డు రావడంతో విరమించుకుంది. తాను కూడ పద్మతో మాట్లాడాలనుకున్నాడు. ఈ మధ్య ఉద్యోగ ప్రయత్నాల్లో పడి, ఇంటిపట్టు నుండక, ఇంట్లో వీలు చిక్కక అసలే మాట్లాడలేదు. సైగలతో తప్ప తల్లి చండశాసనురాలు. పద్మతో తాను మితిమీరి ప్రవర్తిస్తున్నాని, లోకం కోసమైనా భయపడాలని బలవంతంగా దూరం ఉంచింది తల్లి సుందరమ్మ.

మావయ్య బతికున్న రోజుల్లో — తమకన్నా మంచి స్థితిలో ఉన్నప్పటి నుండి పద్మకి తనంటే ప్రేమ. వయసుతోపాటు ఆ వలపు కూడ క్రొత్త అందాలు సంతరించుకుంది.

పద్మ తండ్రి జబ్బుపడి చనిపోయిం తర్వాత తన చెల్లెలు, ఆస్తిని, కోడల్ని ఇంటికి తీసుకువచ్చి తనే చూస్తున్నాడు గోపాల్ తండ్రి రంగనాథం, తండ్రి పోయాడన్న బాధను ఇక్కడ మరిచింది పద్మ.

ఆస్తి లెక్కలు అడుగలేదు. లాభాల ప్రసక్తే తీసుకురాలేదు. పెట్టింది తిన్నది, ఉన్నది కట్టింది. ఎప్పటికైనా గోపాలానికి చెందాల్సిన ఆస్తే కదా అనుకుంది మనసులో పద్మ తల్లి.

తనకు దూరంగా ఉంచేందుకే పినతండ్రి ఇంటికి తల్లి బిడ్డల్ని పంపింది. కాని పద్మ మాత్రం వెంటనే వచ్చేసింది. అత్తయ్య అక్కడే వుండిపోయింది. లోకం అనుకునే మాటలు తాను విన్నాడు. తల్లి చేసే అన్యాయాలకు బాధ అనిపించినా ఏం చేయలేకపోయాడు. తమ పెళ్లి జరిగింతర్వాత హాయిగా ఉద్యోగంచేస్తూ అత్తయ్యతో సహా వేరేదగ్గర కాపురం చేయవచ్చుఅనుకున్నాడు.

ఇప్పుడు ఉద్యోగం దొరికింది. తన కలలు ఫలించబోతున్నాయి. తల్లికి భయపడే పద్మ లేవలేదేమో అనుకున్నాడు. ఇంత వరకూ పద్మకి చేయూవని, చేయికలపని ప్రయాణం జరుగలేదు.

పద్మకి ఎన్నో విషయాలు చెప్పాలి. ముఖ్యంగా ఉత్తరం వ్రాయమని అడ్రసివ్వాలి. ఎలా? అమ్మతో మాట్లాడే నెపం మీద లోనికి నడిచాడు. అటువైపు ముఖం పెట్టి మంచంపై భుజాలవరకూ కప్పుకుని పడుకున్న పద్మ కనిపించింది. ఆ గదిలో లైటు వెలగటం లేదు. ప్రక్క గదిలోని లైటే కాస్త వెలుగు నిస్తూంది. చిన్నగా శబ్దం చేశాడు. ఐనా లేవలేదు.


టిఫిన్ డబ్బా తీసుకొచ్చి, ''అంతా సర్దేసుకున్నావా ? ఇంకేమైనా వుందా ? పద'' అంటూ వచ్చింది. మళ్లీ తనగదిలోకి దారితీశాడు, ఇంకా ఐదారు నిముషాలు మాత్రమే ఉంది.

''పద్మా లేవలేదా?'' డైరీని సూట్‌కేసులో వేస్తూ తల్లివైపు చూడకుండా అన్నాడు.

భారత దేశం మీరనుకునే దానికంటె సుసంపన్నమైనది!

విలాస యాత్రా కేంద్రాలతో సంపన్నం. కొండమీది వినోద కేంద్రాలు, హిమాద్రాదిలో విలాస క్షేత్రాలు, మైదానాలలో నందన వనాలు, మెరిసే తటాకాలు, సూర్యరశ్మితో హాయిగొల్పే ఇసుకతో కూడిన బంగారు వన్నె బీచిలు. 20వ శతాబ్దపు భోగాలన్నింటితో ప్రకృతి కాంతతో సమాగమం.

ప్రకృతి శోభతో సంపన్నం. సూరీడు ముద్దుగొనే లోయలు, అతి పచ్చని అడవులు, సొదచేసే సెలయేళ్లు, అందం పరవళ్లు తొక్కే దృశ్యాలు. రాచ ఠీవితో మిడిసిపడే బెబ్బులి దండు, మత్తెక్కిన నడకలతో మత్తేభాలు, కొండలు తిరిగిన ఖడ్గమృగాలు, వింత వింత పక్షుల ఆటపట్లు. వృక్షజాలం, జంతు సంతతి నిండుకున్న భండాగారం మీ దేశం.



పురావస్తు సముదాయంతో సంపన్నం. గతానికి ద్వారం తెరిచే పురావస్తు సముదాయం. కాల చక్ర గమనంలో చెక్కు చెదరని శతాబ్దాలనాటి నాగరికతలకు దారిచూపే పురావస్తు సముదాయం. రాళ్లలో మలచిన సాటిలేని కళా వైదగ్ధ్యము, శిల్పాలు, గుహల్లో లిఖించిన చిత్రాలు, దేవాలయాలతో నిండిన అసంఖ్యాక నగరాలు. చరిత్రతో సంపన్నం. కూలుతున్న కోటలు, ఏకాంతపు రాజప్రాసాదాలు, నిర్మానుష్య శిధిలాలు.

—మౌనముద్రతో గళించిన శకాన్ని బహిర్గతం చేసే సాక్షులు; ప్రణయ గాధల గని ముద్రలు. వీర గంధపు సొంపుతో పు మీరిన గతానికి స్మృతి చిహ్నాలు. వాణిజ్యంతో సంపన్నం. పురాతన కట్టడాలతోబాటు ఇప్పుడు అధునాతన పరిశ్రమలు కూడా ఉన్నాయి. భారత దేశం, ఈనాడు, తనకోసం ఉత్పత్తి చేసుకోవటం మాత్రమే కాదు, విదేశాలకు కూడ ఎగుమతి చెయ్యగల మనఃస్థైర్యం, సామర్థ్యం కలిగి ఉంది. ఒకసారి తిరిగి చూడండి, ప్రతిచోట భాగ్యలక్ష్మి సాక్షాత్కార మవుతుంది.

ఆటవిడుపు కొద్దికాలమైనప్పటికీ, వాటన్నింటినీ విమాన యాత్రతో అనుభవించండి. ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఇందుకోసం మీకు సహాయపడుతుంది. త్వరగా వెళ్లే అధునాతన విమాన సముదాయం, దేశవ్యాప్తమైన వ్యవస్థ—వీటి ద్వారా, దేశంలో ఆసక్తికరమైన ఏ మూలకైనా మీరు విమానయాత్ర జరపవచ్చును. త్వరపడండి, అంతా చూచి తరించండి.

మీ ట్రావెల్ ఏజెంటు అన్ని ఏర్పాట్లతో మీకు సహాయ పడతారు.

Get set for

PATA 78

India
Sri Lanka

ఏలు ప్రదేశాలకు
IA ద్వారా
ప్రయాణం చేయండి
ఇండియన్ ఎయిర్‌లైన్స్





పిరికివాడు

"లేవాలనుంటే తెలివొస్తుంది—హాయిగా పడుకుంది. దానికేం మహారాణి!" కటువుగా అంది.

"బావా! నీ డైరీ అత్తయ్య చదివితే నన్ను నిలువునా చీరేస్తుంది. ఈ కొన్ని రోజులైనా హాయిగా ఉండనీ. జాగ్రత్తగా దాయి" ఎప్పుడో అన్న పద్మ మాటలు గుర్తొచ్చి నవ్వుకోబోయాడు. సుందరమ్మ బయటకు వెళ్లిపోయింది.

పద్మకి ఒళ్ళు బాగోలేక పడుకుంది కాబోలు. లేపి ఎలా మాట్లాడాలి ? వెంటనే వో ఐడియా స్ఫురించింది. చిన్న కాగితం మీద తన అడ్రస్ రాసి "వెంటనే ఉత్తరం రాయకపోతే నన్ను చంపుకుతిన్నట్టే" అని రాసి బయటకు వచ్చాడు. సుందరమ్మ వంటింట్లో వుంది. పద్మ మంచందగ్గరకు వచ్చి చేత్తో తట్టాడు. లేవలేదు. వంటింట్లోంచి సుందరమ్మ వస్తున్నట్లు అనిపించింది. నుదుటిమీద ముద్దించుకుని, గుండెల వద్ద చీటి పెట్టి గబుక్కున వెనుదిరిగాడు. తలుపు దాటుతూ పద్మ లేచిందేమోనని చూసాడు. అలాగే నిశ్చింతగా పడుకుంది. కలలు కంటూంది కావచ్చు ననుకున్నాడు.

సూట్‌కేస్ లాక్‌చేసి రెడీ అయ్యాడు. మనసులో మాత్రం పద్మలేచి వస్తుందేమో నని ఆశగా ఉంది. గుండెల్లో బాధ పొడుస్తుంది. "వెళ్లొస్తా"నని బయటకు నడిచాడు. "వెళ్ళగానే ఉత్తరం రాయి. బద్ధకంతో రాసిన ఉత్తరాన్ని పోస్టుచేయకుండా ఉండకు. ఆఁ!" అంది తల్లి.

"వాడికది అలవాటేగా ఎన్నిసార్లు చెప్పినా లాభంలేదు." నిష్ఠూరంగా అన్నాడు రంగనాధం.

"లేదు నాన్నా! డ్యూటీలో జాయినవ్వగానే ఏకంగా టెలిగ్రాం ఇచ్చేస్తాలే!" అన్నాడు.

గేటుదాటుతూ మరోసారి ఇంట్లోకి చూసాడు. పద్మ రాలేదు. అలవాటుగా చేయి లేచింది. గేటుదగ్గరి మామిడిచెట్టు ప్రక్కనుండి పద్మరూపం వచ్చి షేక్‌హేండ్ ఇచ్చినట్లు, చేయెత్తి ఊపినట్లు ఫీలయ్యాడు. పద్మ స్పర్శ అతనిలో నరాలను జివ్వుమనిపించింది. భారంగా అడుగులేస్తూ ముందుకు సాగిపోయాడు బాధగా.

ట్రైన్ దిగి ఆటోలో తనకు కేటాయించబడిన క్వార్టర్‌లోకి చేరాడు. స్నానించి, బట్టలేసుకుని తన ఫైల్ తీసుకుని సర్టిఫికేట్లు చూసుకున్నాడు. జాయినింగ్ ఆర్డర్‌కోసం సూట్‌కేస్ పాకెట్లు వెదికాడు. చిన్న కవర్ తగిలింది. తీసి చూసాడు, పద్మ రాసిన ఉత్తరం అది.

బావా,

నీతో ఎంతో మాట్లాడాలనుకున్నా. కాని అత్తయ్య నీడలా కాచుకుంది. నీవేమో ఉద్యోగపు గందరగోళంలో నావైపే చూడకుండా ఐనావు. బావా ! నువ్విప్పుడు డాక్టరివిగదూ ! ఎక్కువగా శారీరకంగా వచ్చే మార్పులే చూస్తావు. మనస్సులో చెలరేగే మార్పు చూడకుండా అయ్యావు. అత్తయ్య నీడన బక్కచిక్కలేదని తృప్తిపడి ఉంటావు. అత్తయ్య నాతో ఆడవద్దన్నది. ఆడలేదు. మాట్లాడవద్దన్నది. మాట్లాడలేదు. కాని మన మూగసైగలు అర్థం చేసుకునే హృదయంలేనిది కాబట్టి మనకే అటంకం లేకపోయింది. అప్పుడప్పుడు నాపేర ఉత్తరాలు రాసేవాడివి అత్తయ్య రాయొద్దని చెప్పకముందే ఆపేసావు. ఇదంతా నామీద ప్రేమ లేక చేసావని కాదు బావా! ప్రేమ ఉండే అత్తయ్య నన్నేమైనా అంటుందేమోనని భయపడ్డావు. తాను చెప్పినట్టే నువ్వు నడుచుకుంటున్నావని, అన్నిటికి తలూపుతున్నావన్న బలం వచ్చింది. నువ్వు తనకు భయపడుతున్నావని తెలిసినప్పటినుండి నన్ను ఇంకా నీచంగా చూడటం మొదలుపెట్టింది. అత్తయ్యను గౌరవించడం నా విధి. భయభక్తులతో నోరు మెదిపేదాన్నికాదు. నన్ను తిట్టింది. మాకొచ్చే నాలుగు డబ్బులు పారేసి వెళ్ళగొట్టమని మామయ్యతో చెప్పింది. మామయ్యే లేకుంటే నేనెప్పుడో చచ్చిపోయేదాన్ని. నేను చచ్చినా మామయ్య ఉన్నాడు. నీకు తెలిపేందుకు అన్న ధైర్యంతో చచ్చిపోయే బ్రతుకుతున్నాను.

నా కళ్ళముందే నీ పెళ్లి ఖాయపరిచింది. నీకింకా తెలియదు గదూ! ఆస్తి, అంతస్తు ఉన్నవాళ్లేగాక ఇచ్చేవాళ్ళు కూడ.

నేనుండగా మరో పిల్లనెందుకు చూస్తున్నారంటే ఏం చెప్పిందో తెలుసా బావా! నీ గుండె నెందుకు చిదికించడం. నేనిక్కడ

పిరికివాడు

పగిలిన గుండెతో ఎన్నాళ్ళో ఉండలేను. బ్రతికి వుండి నీ బాధ చూడలేను. గుంటూర్లో ఈ వుత్తరం చదువుతున్నావంటే నా చేయి కలవకున్నా, చేయి ఊపకున్నా నీ ప్రయాణం గడిచింది. రేపు నేనున్నా లేకున్నా నీ జీవితం గడపకమానదు. ఉత్తరం చూసి వెంటనే వచ్చేయకు. అత్తయ్య కల్పించిన కల్పితసత్యం నేనుంటే నీకు చెబుతుంది. కాబట్టి నేనుండను. ఆ అవసరంలేదని నీకు చెప్పకుండా ఉంటే నేను ధన్యజీవినే.

పద్మ.

గోపాల్ మనసులో గడ్డిపోచలాంటి ఆలోచనలు వృక్షాల్లా పెరగసాగాయి. గాలి దుమారంలోని ఎండిన గడ్డిపోచలా వణికి పోయాడు. అంతరార్థం ఏమిటో స్పష్టంగా చెప్పడంలేదు. హృదయం ఎన్నో సత్యాలను మధ్యపెడుతున్నది. 'అమ్మ చూసిన అమ్మాయిని ఎలా చేసుకుంటా ననుకున్నావు పద్మా! ఇంతేనా అర్థం చేసుకున్నది. నువ్వు నీ మామయ్య దగ్గరకు పోయినా ఫరవా లేదు — ఈ రోజు డ్యూటీలో జాయినయి ఈ సాయంకాలమే నిన్ను తీసుకువస్తాను. పిచ్చిది. ఎంత బాధ పడుతుందో' అనుకున్నాడు.

టైము అయింది. గబగబా హాస్పిటలు వైపు నడిచాడు.

ఫిజీషియన్ కన్సల్టింగ్ రూమ్‌లో కేసులు చూసి డెట్టాల్ వాటర్‌లో చేతులు కడుక్కొని, టవల్‌తో తుడుచుకున్నాడు. ఫోను రింగయింది. బాయ్ ఫోనెత్తి "సార్ మీకు ట్రంకాల్ వచ్చిం"దని అందిచ్చాడు. గోపాల్ ఆశ్చర్యపోతూనే అందుకున్నాడు.

"నాన్నగారా! ఆఁ! ఏమిటీ ?"

....

"పద్మ చచ్చిపోయిందా ? ఎప్పుడు ? ఎలా ?"


....

"నే నున్నప్పటికే చచ్చిపోయిందా! నో. నో. ఇట్సింపాసిబుల్ లేదు నాన్నా అలా జరగడానికి వీల్లేదు...తెలిపేందుకు ఎందుకింత ఆలస్యం చేసారు ? ట్రైన్కు సరిగా

ధర్మపథం.

సంగ్రహ భాగవతం

బులుసు
వేంకటరమణయ్య



వాసిన పురాణాల్లో చాలా ప్రసిద్ధమైనది భాగవతం భాగవతంలోని కథలు చాలా వరకూ అందరికీ తెలిసే ఉంటాయి అందులో శ్రీమన్నారాయణుని అవతారా లన్నింటిని గురించీ ఉన్నా, శ్రీకృష్ణుని మహాత్మ్యమే ఎక్కువగా వర్ణింపబడింది. తక్కిన స్కంధాలన్నీ ఒక యెత్తు దశమస్కంధం ఒక యెత్తు. ఆ గ్రంథంలో సగం భాగం దశమస్కంధమే ఆక్రమించినది. అది శ్రీకృష్ణుని సమగ్ర చరిత్రను తెలుపుతుంది.

భాగవతమంటే శ్రీకృష్ణుని గురించిన గ్రంథమే అని అందరూ భావిస్తారు. ఆ చరిత్రను స్మరిస్తే పాపాలు నశిస్తాయని, పుణ్యం లభిస్తుందని మన ప్రాచీనుల అభిప్రాయం. ఆ శ్రీకృష్ణ కథను సంగ్రహంగా చెప్పే శ్లోకం యిది.

"ఆదౌ దేవకి దేవి గర్భ జననం గోపీగృహే వర్ధనం
మాయాపూతన జీవితాపహరణం గోవర్ధనోద్ధారణం
కంసచ్ఛేదన కౌరవాది హననం కుంతీసుతాన్ పాలనం
ఏతద్భాగవతం పురాణకథితం శ్రీకృష్ణలీలామృతమ్."

"రాక్షసాంశగల రాజులు ప్రజలనుహింసిస్తూ భూమికి ఎంతో బరువుకాగా, ఆ భారాన్ని తగ్గించాలని భూదేవి విష్ణువును ప్రార్థించగా, ఆయన దేవకీదేవికి పుత్రుడై జన్మించాడు. క్రూరుడైన కంసుడు తన సోదరి దేవకీదేవి పుత్రులందరిని పుట్టిన వెంటనే చంపసాగాడు శ్రీకృష్ణుడు పుట్టిన వెంటనే తండ్రి వసుదేవుడు ఆ బాలుణ్ణి వ్రేపల్లెలోని యశోద ప్రక్కను పరుండబెట్టాడు శ్రీకృష్ణుడు గోకులంలోనే పెరిగాడు. తన్ను చంపడానికి వచ్చిన పూతన అనే రాక్షసిని పసిబిడ్డడుగా ఉన్నప్పుడే చంపాడు. గోపకులను బాధించడానికి ఇంద్రుడు రాళ్ళవాన కురిపించగా, గోవర్ధన పర్వతం ఎత్తి, దానిక్రింద గోప కుటుంబాలకు ఆశ్రయం కల్పించి కాపాడినాడు. తన్ను చంపదలచిన కంసుణ్ణి సంహరించాడు. భారత యుద్ధంలో పాండవుల పక్షంచేరి కౌరవుల నందరినీ నశింపజేసి, కుంతీ కుమారులను కాపాడి, వారికి రాజ్యప్రాప్తి కలిగించాడు శ్రీకృష్ణుని లీలలలో ఇవి ముఖ్యమైనవని, వీనులకు అమృతప్రాయమైనవి" అని దీని అభిప్రాయం.

ఈ సంగ్రహ భాగవత శ్లోకం మనలో చాలా మంది పెద్దలకు తెలుసును. ప్రతిదినం భగవత్ప్రార్థనా శ్లోకాలు చదువుకునేటప్పుడు దీన్నికూడా పఠిస్తూ ఉంటారు.

దీన్ని చదివితే భాగవతాన్ని పూర్తిగా చదివినంత ఫలం లభిస్తుంది.

లేవా.. నే నొస్తున్నా"

ఫోన్ పెట్టేసి కుర్చీలో ధబిల్లున కూలబడ్డాడు.

అప్పుడే లోనికి వస్తున్న చీఫ్‌తో "చీఫ్! సజీవమనుకుని చచ్చిపోయిన శవాన్ని ముద్దు పెట్టుకుని, స్పర్శించి కూడ ఒక డాక్టర్ తెలుసుకోలేడంటారా?" అని అడిగాడు.

"అలాంటివాడు పిచ్చివాడన్నా కావాలి! లేదా గొప్ప ప్రేమికుడైనా కావాలి!" నిర్లిప్తంగా అన్నాడు చీఫ్.

"కాని...నేను ... నేను మాత్రం పిరికి వాణ్ణి" తల గోక్కున్నాడు పిచ్చిగా.

మాయాజాలం మణికట్టు



మాజిక్ చేసేటప్పుడు సైకలాజికల్ అప్రోచ్‌లో చెయ్యడం చాలా అవసరం. సమయానుకూలంగా ప్రేక్షకుల మనస్తత్వాలను బట్టి ప్రదర్శన ప్రారంభించాలి.

ఒకసారి నేను హైదరాబాదు నుండి మావూరు కాకినాడకి రైల్లో ప్రయాణం చేస్తున్నాను. నాకు బెర్తు రిజర్వేషన్ దొరకక, కూర్చున్న సీటులోనే కునికిపాట్లు పడదామంటే ఎంతకీ నిద్రపట్టక, ఎదురు సీటులో వ్యక్తిని పరిచయం చేసుకుని కబుర్లలోకి దింపాను.

అట్లా మా కబుర్లు రైలు ప్రయాణాల దగ్గర్నుంచి, నిత్యావసర వస్తువుల ధరలు, రాజకీయాలవరకు సాగి, తర్వాత సంభాషణని "కనికట్టు" విద్యలోకి తీసుకు వచ్చాను.

ఇట్లా మాట్లాడుతూ జేబులోంచి సిగరెట్ పాకెట్ తీసి, ఎదుటి వ్యక్తికి ఒక సిగరెట్టు యిచ్చి నేనొక సిగరెట్టు నోట్లో వుంచి అగ్గిపుల్ల గీచి వెలిగించాను.

ఈలోగా అంతసేపు మా సంభాషణంతా వింటూ ప్రక్కసీట్లో కూర్చున్నాయన, తాను ఒక సిగరెట్టు నోట పెట్టుకుని చేయి చాచుకుంటూ ఒకసారి అగ్గిపెట్టె యిమ్మని అడిగాడు.

ఇచ్చాను.

వెంటనే అగ్గిపెట్టె మూతతీసి సిగరెట్టు వెలిగించబోయాడు.

ఆశ్చర్యం! అగ్గిపెట్టె ఖాళీ!!

ఖాళీ అగ్గిపెట్టె అంటూ నాకేసి అదోలా చూశాడాయన.

ఏమైందండీ? అంటూ అగ్గిపెట్టె అందుకుని, అగ్గిపెట్టె విప్పి నిండాపుల్లలు వుండడం ఎదుటి వ్యక్తులిద్దరూ గమనించేలా పట్టుకుని, సీరియస్‌గా అందులోంచి అగ్గిపుల్ల తీసి గీచి ఆయన సిగరెట్ వెలిగించాను! అంతే దెబ్బతో ఆయన జరిగిన దానికి ఆశ్చర్యపోతూ సిగరెట్ అర నిముషంలో ఊదిపారేశాడు. నా ఎదుటి వ్యక్తి సంగతి సరేసరి. ఒక్కసారి 'ఆవులించినట్లుగా తెరచిన నోరు కాసేపటి వరకూ మూయలేదు. ఇద్దరూ నా వైపు ఏమిటా అని ఆశ్చర్యంతో చూశారు.


నేను వెంటనే నా జేబులోంచి నా విజిటింగ్ కార్డు తీసి వాళ్లకిచ్చాను. వాళ్ళు ఆశ్చర్యంతో నాకేసి అట్లాగే కళ్లార్పకుండా చూసి నన్ను అభినందించారు. తర్వాత ఎదుటి వ్యక్తి "పాపం మీరు కాకినాడ వరకు వెళ్లాలి, నేనూ, మా చినబాబు ఒక బెర్తు మీద సర్దుకుని పడుకుంటాం. మీరు ఆ బెర్తు ఎక్కి పడుకోండి" అని మొహమాట పెట్టేశాడు. కాసేపు బ్రతిమాలించుకుని తర్వాత పెచ్చాడు చెయ్యకుండా బెర్తు ఎక్కి పడుకున్నాను. మళ్లీ కాకినాడ వచ్చేవరకూ నేను బెర్తు దిగితే ఒట్టు! అట్లాగ ఆ రోజు ప్రయాణం సుఖంగా సాగింది. అట్లా జరగడానికి కారణం? నా అగ్గిపెట్టె మహాత్యం.

విధానం. నేను చేసిన సాహసానికి కారణం, నా అగ్గిపెట్టె వల్లనే జరిగింది నా వద్దవున్న అగ్గిపెట్టె మీరనుకున్నట్లుగా మామూలు అగ్గిపెట్టె కాదు

దానిని 3 వ చిత్రంలో చూపిన విధంగా కవరు అడుగు భాగాన అగ్గిపుల్లలు అంటించుకున్నాను. విడిగా రెండు అగ్గిపుల్లలు వుంచుకున్నాను. మిగిలినదంతా మన చేతిలో వుంది. అగ్గిపెట్టెకి రెండు వైపులా ఒకే లేబిల్ అంటించడం ముఖ్యం.


యీ అయిటమ్ అవ్వగానే ప్రేక్షకుల దృష్టి మరల్చడానికి వేరే కబుర్లలో పెట్టడం చాలా అవసరం

— భావరాజు కామేష్



చౌక సబ్బు పౌడర్లు మీ బట్టలను నాశనం చేస్తాయి

ఎందుకంటే అవి సాధారణంగా తేలిక రకాలు





స్వస్తిక్

డిటెర్జెంట్ ఉతికే పౌడర్ మాత్రమే మీకు సురక్షితమైనది,
అతి తెల్లటి ఉతుకు నిచ్చేది ఉతికే శ్రమ కూడా తక్కువే!
ధర సరసం—పని అమోఘం!

స్వస్తిక్ నీలి రంగు డిటెర్జెంట్ ఉతికే పౌడర్

ధర తక్కువలో తక్కువ, ఉతుకుతుంది ఎంతో చక్కగ

Shilpi DM 2A/77 Tel

కొని నటించవచ్చునా? అన్న ధర్మ సందేహం లేవదీస్తున్నారు కొందరు.

ఎమ్. జి. ఆర్ కు తెర వెలుపల యీ పదవి తెరమీది 'హీరో' వేషంలాంటిది

'తారాజాలం'

(11వ పేజీ తరువాయి)

కాదని గ్రహించటానికి ఎంతో కాలం పట్ట లేదు — పల్లవన్ ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంట్(తమిళనాడు రాష్ట్ర రవాణా సంస్థ) వారు గట్టి 'స్ట్రైయిక్' చేశారు— దాన్ని మొత్తానికి తట్టుకుని మొదటి అగ్ని పరీక్షను దాటేశాడీ హీరో ... అంతేనా? 'నేలటిక్కెట్'లుగా యిప్పటికీ పిలువబడే సినిమా థియేటర్ చివరి తరగతి టిక్కెట్లమీద వినోదంపన్ను ఎత్తివేసిన మొట్టమొదటి ముఖ్యమంత్రికూడా ఐనాడు. ఇప్పుడు వెండితెరకు శాశ్వతంగా 'గుడ్‌బై' చెప్పాల్సిందేనా? అన్న సందిగ్ధావస్థలో వున్నాడు...

మీకు తెలుసా?

అస్సాం లోయ వన్యప్రాణి సంరక్షణ సంఘం వారి వద్ద రెండు మరుగుజ్జు పందులు ఉన్నాయి. ఈ జంతువులు 18 సెం. మీ. ల ఎత్తు 30 సెం. మీ. ల పొడవు మాత్రమే ఉంటాయి.

* * *

భారతదేశపు క్రికెట్ క్రీడాకారుడికి ఒక టెస్టులో ఆడినందుకు 1932లో రు 50 వస్తే, యిప్పుడు రు 7,000 వస్తున్నది. యితర దేశపు క్రికెట్ క్రీడాకారులకంటే ఈ ఆదాయం ఎక్కువ.

* * *

బ్రిటన్ తప్ప అభివృద్ధి కామన్వెల్తు దేశాలలో యింగ్లీషులో ఉత్తమ కావ్య రచన చేసినవారికి ఉద్దేశింపబడిన 1977వ సంవత్సరపు కామన్వెల్తు పద్య రచన అవార్డు శ్రీ అరుణ్ కుమార్ అనే భారతీయుడు రచించిన తొలి రచన జజూరికి లభించింది.

* * *

గాంధిజీ ప్రబోధించిన సత్యం, అహింస, స్వయం ఉపాధి చేపట్టి మహిళల్లో వాటిని ఆచరణకు తీసుకువచ్చేటట్లు చేసిన భారతదేశ కార్మిక నాయకురాలు శ్రీమతి ఎలారమేష్ భట్‌కు 1977 మాగ్‌సేసె అవార్డు లభించింది.

* * *

1974 అక్టోబరులో జరిగిన తమిళనాడు రాఫిల్ డ్రా టిక్కెట్ల ఆడిటింగ్‌లో ఒకే నెంబరు గల రెండు టిక్కెట్లకు రు. 500 బహుమతిని చెల్లించినట్లు వెల్లడయింది. పోలీసులకు ఫిర్యాదు చేశారు నాగపట్నం పోలీసులు ఒక స్త్రీని అరెస్టు చేశారు ఆమె తన దగ్గర ఉన్న టిక్కెట్ పైనున్న నెంబరుని దిద్దుబాటు చేసి సైకం తీసు కొన్నదట !

(సేకరణ : జాస్తి దినకర ప్రసాదరావు)

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna

ఇదిగో...సరసమైన ధరలో ఓ సాటిలేని షాంపూ

మిస్టీ

మీ జుట్టు ఏ రకానికి చెందినది? ఏ రకమైతేనేంలెండి. ఆ జుట్టుకు తగిన ఓ షాంపూని మిస్టీ అందజేస్తుంది.

మిస్టీ బ్యూటీ షాంపూ మామూలుగా ఉండే జుట్టు కోసం. అది జుట్టును ఆమూలాగ్రంగా శుభ్రపరుస్తుంది. ఆ జుట్టుకున్న తళతళలాడే అసలైన అందాన్ని తీర్చి దిద్దుతుంది.

మిస్టీ లెమన్ షాంపూ నూనె ఓడే జుట్టుకోసం. అది మీ జుట్టుకు సజీవాకృతిని తెస్తుంది. ఆ జుట్టు పరిమళం చిందిస్తూ నవనవలాడేలా చేస్తుంది.

మిస్టీ హెర్బల్ షాంపూ పొడిగా ఉండే జుట్టు కోసం మీ జుట్టుకు కావలసిన సహజమైన మూలపదార్థాలన్నీ గలది మీ జుట్టును మెత్తగా, మృదువుగా, దువ్వుకునేందుకు బలే వీలుగా రూపొందిస్తుంది.

ఇదంతా అదే సరసమైన ధరలో బాగా ఖరీదైన షాంపూ కూడా ఇంతకన్న మేలుగా ఏంపనిచెయ్యదు



1904వ సంవత్సరంనుండి నాణ్యమైన ఉత్పాదనలను తయారుచేస్తున్న బోస్కో యొక్క ఉత్పాదన.